


# నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 301 | మంగళవారం 28 -10 -2025 | పేజీలు : 12 | వెల-3


## విపత్తు సమయంలో అసత్య ప్రచారాలు మానుకోవాలి



### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 27 నంది పత్రిక** రేపు రాష్ట్ర తీరాన్ని మొంథా తుఫాన్ తీరం దాటనున్న తరుణంలో కొంతమంది వ్యక్తులు కాకినాడ పరిసర ప్రాంతాలలో ఇప్పటికే తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంది అన్నట్లుగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ప్రస్తుతం కాకినాడ ప్రాంతంలో వాతావరణం ప్రశాంతంగా ఉంది. తుఫాన్ పరిస్థితిపై వాస్తవ సమాచారం కోసం దయచేసి కాకినాడ కలెక్టర్, కాకినాడ పోలీస్ సోషల్ మీడియా ఖాతాల్లో వచ్చే సమాచారం, సూచనలు పాటించి అప్రమత్తతతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

2లో

## రేపు 'సినీ కార్మికుల' అభినందన సభ..

సాయంత్రం నాలుగు గంటలకు 'సినీ కార్మికుల' అభినందన సభ యూసుఫ్‌గూడ పోలీస్ మైదానంలో జరగనున్న సభ కార్యక్రమానికి హాజరు కానున్న సినీ పెద్దలు

2లో



### హాజరుకానున్న రేవంత్ రెడ్డి

## తుపానుపై సంచలన థంబ్ నెయిల్స్, హెడ్డింగ్‌లతో భయభ్రాంతులకు గురిచేయొద్దు: హోంమంత్రి అనిత



మొంథా తుపాను నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సన్నద్ధం

తుపాను వార్తలపై సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంయమనం పాటించాలన్న అనిత

తప్పుడు థంబ్‌నెయిల్స్‌తో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దని స్పష్టం

సంచలన హెడ్డింగులతో గందరగోళం సృష్టించడం చట్టవిరుద్ధమని వెల్లడి

విపత్కర సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని మీడియాకు హోంమంత్రి విజ్ఞప్తి

2లో



# టెండర్లలో మార్కుల మతలబు

ఆ కంపెనీలకు అనుగుణంగా నిబంధనల రూపకల్పన

ప్రజంటేషన్ మార్కులే కీలకం

'ఓకే' అన్న కంపెనీలకే కాంట్రాక్టులు

ఇతర కంపెనీలపై డిస్‌క్వాలిఫై ముద్ర

క్యూసీబీఎస్‌లోనే తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఫీడ్ అంబులెన్సులు

సీటీ స్కాన్ సేవల్లోనూ ఇదే విధానం

కొన్ని శాఖల్లో క్యూసీబీఎస్ విధానం

మార్కుల ద్వారా కంపెనీలకు వర్కులు..

ముందుగానే 'ఫిక్సింగ్'

2లో

కొన్ని ప్రభుత్వ శాఖల్లో ముఖ్యంగా ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ దక్కాలంటే అధికారుల దగ్గర మంచి 'మార్కులు' కొట్టేయాలి. ఎవరికి ఎక్కువ మార్కులు వస్తే వారికే కాంట్రాక్ట్ వస్తుంది. లేకుంటే అంతే సంగతులు. మరి కాంట్రాక్ట్ కోసం మార్కులు ఎలా సంపాదించాలి? ఇక్కడే అసలు మతలబు దాగుంది! అధికారుల చలువ ఉంటేనే మార్కులు వస్తాయి. ముందుగా 'ఫిక్సింగ్' చేసుకున్నవారికే కాంట్రాక్టులు. ప్రస్తుతం ఆరోగ్య శాఖలో చాలా వరకు ఈ మార్కుల విధానంలోనే కాంట్రాక్టులు కట్టబెడుతున్నారు. ప్రభుత్వ శాఖల్లో వర్కుల కోసం ఎల్1 విధానంలో టెండర్లు పిలవడం సాధారణం. టెండర్లలో తక్కువ మొత్తానికి కోట్ చేసిన కంపెనీకి కాంట్రాక్ట్ ఇచ్చేవారు. ఈ మధ్యకాలంలో కొన్ని శాఖల్లో కాంట్రాక్ట్ సంస్థలకు పరీక్షలు పెడుతున్నారు. ఇదే క్వాలిటీ కాస్ట్ బేస్డ్ సిస్టమ్ (క్యూసీబీఎస్). ఎప్పటి నుంచో ఈ విధానం ఉన్నా.. ఈ మధ్యకాలంలో ఆరోగ్య శాఖ సహా కొన్ని శాఖల్లో దీన్ని అమలు చేస్తున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అర్హత కలిగిన కంపెనీలకు టెండర్లు దక్కుతాయనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం క్యూసీబీఎస్ అందుబాటులోకి తీసుకువచ్చింది. అయితే అధికారులు దీన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ముందుగానే ఫిక్సింగ్ చేసుకున్న కంపెనీలకు టెండర్లు దక్కేలా చేస్తున్నారు. పాత ఎల్1 విధానమే బాగుందని, క్యూసీబీఎసలో అధికారులు ఇష్టారాజ్యంగా చేస్తున్నారని కాంట్రాక్టర్లు గగ్గోలు పెడుతున్నారు.



# రాష్ట్రంలో ఐకానిక్ రైల్వే స్టేషన్లు...

2లో

రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్‌గా మార్చడమే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు

నూతన పోర్టులకు తప్పనిసరిగా రైల్వే కనెక్టివిటీ ఉండాలని ఆదేశం

అమరావతి, గన్నవరంలో కొత్త రైల్వే కోచింగ్ టెర్మినల్లకు ఆమోదంవిజయవాడ, విశాఖ, తిరుపతిలను ఐకానిక్ స్టేషన్లుగా తీర్చిదిద్దాలని సూచన

హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు హైస్పీడ్ కారిడార్లపై చర్చ

రాష్ట్రంలోని రూ.33,630 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష



ఆంధ్రప్రదేశ్‌ను, ముఖ్యంగా విశాఖపట్నం నగరాన్నిఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యుగానికి అవసరమైన డిజిటల్ మౌలిక వసతుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. 2030 నాటికి 6,000 మెగావాట్ల డేటా సెంటర్ సామర్థ్యాన్ని సాధించడమే లక్ష్యంగా 'డేటా సెంటర్ అడ్వైజరీ కౌన్సిల్'ను ఏర్పాటు చేసింది.

## డేటా సెంటర్ సలహా మండలిని ఏర్పాటు చేసిన ఏపీ ప్రభుత్వం...

విశాఖను డేటా సెంటర్ల హబ్‌గా మార్చేందుకు సలహా మండలి ఏర్పాటు

2030 నాటికి 6000 మెగావాట్ల సామర్థ్యమే లక్ష్యంగా నిర్ణయం

మంత్రి నారా లోకేశ్ అధ్యక్షతన పనిచేయనున్న అడ్వైజరీ కౌన్సిల్

గూగుల్, సిఫీ వంటి సంస్థల పెట్టుబడులను వేగవంతం చేసేందుకు చర్యలు

2లో

మైక్రోసాఫ్ట్, ఎన్టీటీ, జియో వంటి దిగ్గజ కంపెనీలకు మండలిలో చోటు

ఏఐ యుగంలో విశాఖను దేశానికే డేటా హబ్‌గా మారుస్తామన్న లోకేశ్



తుఫాన్‌పై ఎన్ని రివ్యూలు చేశారనేది కాదు..


క్షేత్రస్థాయిలో ప్రభావం ఎంతనేదే ముఖ్యం

రియల్ టైంలో ప్రజలకు సమాచారం అందాలి

ప్రతి గంటకూ తుఫాన్‌పై బులెటిన్లు: సీఎం

# ఆందోళన వద్దు అప్రమత్తంగా ఉందాం

2లో



ఉమ్మడి జిల్లాలో

రేపు అలజడి

కాకినాడలో తీరం దాటే అవకాశం

యంత్రాంగాలు అప్రమత్తం

కాకినాడ తీరంలో రెడ్ అలర్ట్

ఉప్పాడ బీచ్‌కు రాకపోకల బంద్

స్కూళ్లు, కాలేజీలకు సెలవులు

ఉద్యోగులకు సెలవులు నిలుపుదల

ఇళ్లకు తరలిన హాస్టల్ విద్యార్థులు

ఏజెన్సీలోనూ అప్రమత్తం

పాపికొండల పర్యటన నిలుపుదల

ఎక్కడికక్కడ కంట్రోల్ రూమ్‌లు

2లో

# ముప్పు.. మొంథా!

మొంథా తుఫాన్ ముంచుకొస్తోంది.. కాకినాడకు 880 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ముప్పు తప్పదని..110 కిలో మీటర్ల వేగం తో దూసుకొస్తోందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. కొన్ని గంటల్లో వాయుగుండంగా బలపడి మంగళవారం సాయంత్రానికి తీవ్ర తుఫా న్‌గా మారే ప్రమాదం ఉంది. ప్రస్తుతం కాకినాడకు 880 కిలోమీటర్ల దూరంలో ఉన్న తుఫాన్ ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం రాత్రి తీరం దాటే అవ కాశం ఉందని

## మద్యం స్కాం కేసులో కసిరెడ్డి ప్రాసిక్యూషన్‌కు గ్రీన్‌సిగ్నల్



ఐటీ సలహాదారు హోదాలో ప్రభుత్వం నుంచి జీతభత్యాలు

2లో

దీంతో ప్రాసిక్యూట్ చేయడానికి సర్కారు అనుమతి తప్పనిసరి

ఈ దిశగానే కూటమి ప్రభుత్వం నిర్ణయం

## నేటి నుంచి రేషన్ పంపిణీ



2లో

# రాష్ట్రంలో ఐకానిక్ రైల్వే స్టేషన్లు...

ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే కీలకమైన లాజిస్టిక్స్ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రైల్వే ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కాకినాడ, విశాఖ పోర్టులతో పాటు రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న మూలపేట, రామాయపట్నం వంటి పోర్టులకు తప్పనిసరిగా రైల్వే అనుసంధానం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఉత్పత్తుల రవాణాను సులభతరం చేసేందుకు, లాజిస్టిక్స్ రంగాన్ని బలోపేతం చేసేందుకు రైలు రవాణా కారిడార్లే కీలకమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ఆయన కూలంకషంగా చర్చించారు.

**హైస్పీడ్ రైల్వే కారిడార్లపై ప్రత్యేక ద ృష్టి** రాష్ట్ర భవిష్యత్ అవసరాలను ద ృష్టిలో ఉంచుకొని హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్వే కారిడార్ల ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు, అమరావతి మీదుగా హైదరాబాద్-చెన్నై మార్గాల్లో ఈ ప్రాజెక్టులను చేపట్టాలని సూచించారు. అమరావతిలో నిర్మించనున్న అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానిస్తూ బుల్లెట్ రైలు ప్రాజెక్టు ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా, తిరుపతిని కలుపుతూ చెన్నై-బెంగళూరు హైస్పీడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఖరగ్‌పూర్ నుంచి చెన్నై వరకు నిర్మించ తలపెట్టిన డెడికేటెడ్ రైలు రవాణా కారిడార్ పనులపైనా ఆయన దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు ఉత్తర-దక్షిణ భారతాలను కలిపే మార్గాలపై ద ృష్టి సారించామని, ఇకపై తూర్పు-పశ్చిమ రాష్ట్రాలను అనుసంధానించే ప్రాజెక్టులకూ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

**అమరావతి, గన్నవరంలో కొత్త టెర్మినళ్లు.. ఐకానిక్ స్టేషన్ల నిర్మాణం** రాజధాని ప్రాంతంలో రైల్వే మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా అమరావతి, గన్నవరంలో నూతన రైల్వే కోచింగ్ టెర్మినళ్ల నిర్మాణానికి రైల్వే శాఖ చేసిన ప్రతిపాదనకు సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారు. వీటి నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. విజయవాడ, గుంటూరు నగరాల్లోనూ కోచింగ్ టెర్మినళ్లను విస్తరిస్తున్నట్లు అధికారులు వివరించారు. మరోవైపు, రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి రైల్వే స్టేషన్లను 'ఐకానిక్ స్టేషన్లు'గా అభివ ృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నూతన రాజధాని అమరావతిలో నిర్మించే రైల్వే స్టేషన్‌ను కూడా వినూత్న డిజైన్‌తో నిర్మించాలన్నారు. తిరుపతిలో ప్రయాణికుల సౌకర్యార్థం స్కైవాక్ నిర్మించాలని, విశాఖలో జ్ఞానాపురం వైపు స్టేషన్‌ను అభివ ృద్ధి చేయడం ద్వారా ట్రాఫిక్ సమస్యలను అధిగమించవచ్చని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 73 స్టేషన్లను అమ ృత్ భారత్ స్టేషన్ల పథకం కింద ఆధునీకరిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివ ృద్ధి పనులను పూర్తి చేయాలని, పుష్కరాల కోసం వివిధ ప్రాంతాల నుంచి 1,012 ప్రత్యేక రైళ్లు నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని వారు వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.క ృష?బాబు, దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ శ్రీవాస్తవ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆందోళన వద్దు.. అప్రమత్తంగా ఉందాం

మొంథా తుఫాన్‌పై ఆందోళన వద్దని, అప్రమత్తంగా ఉందామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సోమవారం రాత్రి 10గంటలకు రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్‌లో తుఫాన్ ప్రభావంపై వాతావరణ శాఖ అధికారులతో ఆయన సమీక్ష చేశారు. తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంపై మంగళవారం నుంచి అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ తెలపగా.. దీనిపై రియల్‌టైమ్‌లో ప్రజలకు సమాచారం అందించాలని సీఎం ఆదేశించారు. "ప్రభుత్వ సన్నాహాలు, సేవలపై ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని, ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటూ పని చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఇప్పటి వరకు తుఫాన్ సన్నద్ధతపై ఐవీఆర్ఎస్ విధానంలో సేకరించిన సమాచారంపైనా సీఎం సమీక్ష చేశారు. అంతకుముందు... ఇదే అంశంపై ఆయన అధికారులను అప్రమత్తం చేశారు. మంగళవారం ఉదయం నుంచి ప్రతి గంటకూ తుఫాన్ బులిటెన్లు విడుదల చేయాలని ఆదేశించారు. తుఫాన్ రక్షణ చర్యల విధుల్లో అలసత్వం వహించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. తుఫాన్ తీరం దాటే సమయంలో ఆస్తి, ప్రాణ నష్టం జరిగేందుకు అవకాశం ఉంటుందని, ఆ సమయంలో ప్రజలెవ్వరూ బయటకు రాకుండా అలర్ట్ చేయాలని చంద్రబాబు కోరారు. ఎప్పటికప్పుడు సంక్షిప్త సందేశాలు పంపి, అవగాహన పెంచాలని, తిత్లీ, హరికేన్, హుద్‌హుద్ తుఫాన్ల అనుభవాన్ని వినియోగించాలని సీఎం సూచించారు. 'రియల్ టైమ్‌లో నీటి ప్రవాహాలను పర్యవేక్షించాలి. వరద నీరు వెళ్లేందుకు వీలుగా డ్రెయిన్లలో బ్లాక్స్ లేకుండా పటిష‘ం చేయాలి. చెరువులు, కాలువ గట్లు తెగిపోకుండా చూసుకోవాలి. సమాచార వ్యవస్థకు అంతరాయం కలగకుండా, శాటిలైట్ ఫోన్లు వినియోగించాలి. ప్రత్యేకంగా మొబైల్ టవర్లు ఏర్పాటు చేయాలి. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉండే 2,707 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. 110 మండలాల్లోని సచివాలయాల్లో 3,211 జనరేటర్లను బ్యాకప్ కోసం వినియోగించాలి. తుఫాన్ వల్ల ఎవ్వరూ ప్రమాదాల బారిన పడకూడదు. ఒక్క మరణం కూడా సంభవించకూడదు. సముద్ర తీరంలోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి" అని అధికారులకు చంద్రబాబు స్పష్టం చేశారు. మంగళవారం క ృషా? జిల్లాలో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమగోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు పడొచ్చని తెలిపారు. ఎక్కువ వర్షపాతం కురిసే ప్రాంతాలను గుర్తించి, జిల్లా అధికారులు ముందస్తు రక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ దళాలతో పాటు అగ్నిమాపక సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. సమీక్షలో మంత్రి లోకేష్, సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**తుఫాన్ బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం**

**సీఎం ఆదేశాలు** 'మొంథా తుఫాన్ కార్యాచరణ భవిష్యత్‌లో వచ్చే తుఫాన్లను ఎదుర్కొనేందుకు ఒక మోడల్ కావాలి' అని సీఎం చంద్రబాబు నిర్దేశించారు. మొంథా తుఫాన్‌పై కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో సోమవారం రాష్ట్ర సచివాలయం నుంచి టెలీ కానారేన్స్ నిర్వహించారు. 'విజయవాడ, మంగళగిరి, విశాఖ వంటి ప్రాంతాల్లో కొండచరియలు జారి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పునరావాస కేంద్రాల్లో బాధితులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి. మెడికల్ క్యాంపులు నిర్వహించాలి. పునరావాస కేంద్రాలకు ప్రత్యేకంగా ఇన్‌చార్జి అధికారుల ను నియమించాలి. పునరావాస కేంద్రాల నుంచి తిరిగి వెళ్లేటప్పుడు ఒక్కో కుటుంబానికి 25కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి. వలంటరీగా వచ్చే వారిని సహాయ కార్యక్రమాలకు వినియోగించుకోవాలి' అని సీఎం ఆదేశించారు.

**చంద్రబాబుకు ప్రధాని మోదీ ఫోన్**

**మంత్రి లోకేశ్‌కు పీఎంవోతో సమన్వయ బాధ్యతలు** మొంథా ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ప్రధాని నరేంద్రమోదీ తనకు ఫోన్ చేసి, అడిగి తెలుసుకున్నారని సీఎం చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రధానికి వివరించగా, కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని మోదీ భరోసా ఇచ్చారని చంద్రబాబు తెలిపారు. ఈ సందరరేగా పీఎంవోతో సమన్వయం బాధ్యతను మంత్రి లోకేశ్‌కు సీఎం అప్పగించారు.

**సన్నద్ధతపై 83శాతం సంత ృప్తి : అధికారులు** అధికారులు ఎన్ని రివ్యూలు చేశారనేది కాదని, క్షేత్రస్థాయిలో ఎంత మేర ప్రభావం చూపిందనేది ముఖ్యమని, దీనికి ప్రజాభిప్రాయాన్ని ప్రాతిపాదకగా తీసుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. తుఫాన్‌పై ప్రభుత్వ సన్నద్ధత ఎలా ఉందనే అంశంపై సేకరించిన ప్రజాభిప్రాయంలో 83్న సంత ృప్తి వ్యక్తమైందని అధికారులు వివరించారు. తుఫాన్‌కు సంబంధించి జాగ్రత్తలపై మీమీ ప్రాంతాల్లో సమావేశాలు జరిగాయా అన్న ప్రశ్నకు 70శాతం మంది అవును.. అని సమాధానమిచ్చారని తెలిపారు. ముందు జాగ్రత్తలపై 74శాతం మంది సంత ృప్తిగా ఉన్నారని అధికారులు వివరించారు. ప్రజలను అప్రమత్తం చేసే క్రమంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టం ఏర్పాటు చేసినట్లు ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ తెలిపారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో తొలిసారిగా ఈ సిస్టంను ఏర్పాటు చేశామని, రాష్ట్ర స్థాయిలో ఉన్న సమాచారం ఆధారంగా ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి నేరుగా ఆయా ప్రాంతాలకు మైక్‌ల ద్వారా అప్రమత్తం చేసే అవకాశం ఉందని తెలిపారు.

# తుపానుపై సంచలన థంబ్ నెయిల్స్, హెడ్డింగ్‌లతో భయభ్రాంతులకు గురిచేయొద్దు: హోంమంత్రి అనిత

ఏపీకి మొంథా తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని, సహాయక చర్యలకు సర్వసన్నద్ధంగా ఉందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత మీడియాపై ఉందని, ముఖ్యంగా సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంస్థలు సంయమనం పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సంచలనాల కోసం తప్పుడు థంబ్‌నెయిల్స్, హెడ్డింగులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె హితవు పలికారు.

**ప్రభుత్వం పూర్తి సన్నద్ధం** తుపాను హెచ్చరికలు వెలువడిన నాటి నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైందని మంత్రి అనిత తెలిపారు. గత మూడు రోజులుగా సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేశ్ తో కలిసి తాను కూడా ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నామని, అన్ని విభాగాలను అప్రమత్తం చేశామని వివరించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో పాటు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసేలా పటిష్టమైన ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను పర్యవేక్షించేందుకు జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించామని, సహాయక చర్యలకు అవసరమైన నిధులను కూడా విడుదల చేశామని పేర్కొన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేందుకు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, మీడియా ద్వారా వాస్తవ పరిస్థితులను వివరిస్తున్నామని తెలిపారు.

**సోషల్ మీడియా బాధ్యతగా వ్యవహరించాలి** విపత్కర సమయాల్లో సమాచారాన్ని వేగంగా చేరవేసే సోషల్ మీడియా, డిజిటల్ మీడియా వేదికలు మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని మంత్రి అనిత నొక్కిచెప్పారు. అయితే, కొన్ని యూట్యూబ్ ఛానళ్లు, డిజిటల్ మీడియా సంస్థలు కేవలం వ్యూస్ కోసం ప్రజలను భయపెట్టేలా థంబ్‌నెయిల్స్, సంచలన హెడ్డింగులు పెడుతున్నట్లు తమ ద ృష్టికి వచ్చిందని అన్నారు. ఆర్టీజీఎస్ సెంటర్ ద్వారా ఈ విషయం తమ పరిశీలనలోకి వచ్చిందని, ఇలాంటి తప్పుడు ప్రచారాల వల్ల ప్రజల్లో తీవ్ర గందరగోళం, అలజడి నెలకొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. "సంచలనాల కోసం, వ్యూస్ కోసం ప్రజలను భయపెట్టేలా వ్యవహరించడం చట్టవిరుద్ధం.

అభూత కల్పనలు, అవాస్తవాలతో కూడిన సమాచారం తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలను, వారి కుటుంబ సభ్యులను మానసికంగా కుంగదీస్తుంది. దీన్ని నివారించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని అనిత స్పష్టం చేశారు. వార్తల కవరేజీలో వాస్తవాలకు అద్దం పట్టేలా వ్యవహరించాలని, ప్రభుత్వ అధికారిక సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకోవాలని ఆమె సూచించారు. సమాచార వ్యాప్తిలో కీలకపాత్ర పోషించే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా కూడా ఈ విపత్కర సమయంలో ప్రభుత్వానికి, ప్రజలకు అండగా నిలవాలని హోం మంత్రి కోరారు.

# ముప్పు..మొంథా!

-మొదటి పేజి తరువాయి

ముంచుకొస్తుందా : ఉప్పాడ కొత్తపల్లిలో ముందుకొస్తున్న సముద్రం వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యంత్రాంగం అప్రమత్తమైంది. రెవెన్యూ, పోలీసుల ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంటుందని, భారీ నష్టాలు సంభవించే ప్రమా దం ఉందన్న హెచ్చరికలతో అధికారులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపడుతున్నారు. సిబ్బందిని అలర్ట్ చేశారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం హోప్‌ఐలాండ్‌లో ఉన్న మత్స్యకార కుటుంబాలకు చెందిన 110 మందిని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాకినాడ రూరల్ మం డలం తూరంగిలో ఉన్న హోప్‌ఐలాండ్ కాలనీకి తరలించినట్లు కాకినాడ ఆర్డీవో మల్లిబాబు తెలిపారు.తీర గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాం తాలకు తరలిస్తున్నారు. బీచ్ రోడ్డుకి చేర్చి ఉన్న గ ృహాలను సైతం ఖాళీ చేయించారు. తుఫాన్ సహా యక చర్యల నిమిత్తం ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసింది. తూర్పుగోదావరి జిల్లాకు రూ.50 లక్షలు కేటాయించారు.

**బడులు బంద్** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. కాకినాడ జిల్లాకు సోమవారం నుంచి ఈ నెల 31వ తేదీ శుక్రవారం వరకు ఐదు రోజుల పాటు విద్యాశాఖాధికారులు సెలవులు ప్రకటించారు. కోనసీమ , తూర్పుగోదావరి జిల్లాలకు 27,28,29 తేదీల్లో సెలవులు ప్రకటించారు. ఎట్టిపరిస్థితుల్లోను తదుపరి సమాచారం ఇచ్చే వరకు పాఠశాలలను తెరవొద్దని ఆదేశించారు. ఉపవిద్యాశాఖ, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాఠశాల రికార్డులన్నీ సురక్షితంగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించడంతో ఆ పనుల్లో నిమగ్నమయ్యారు. కొన్ని పాఠశాలలను తుఫాన్ పునరావాస కేంద్రాలుగా సిద్ధం చేస్తున్నారు.హాస్టళ్లలోని విద్యార్థులను ఇళ్లకు పంపేశారు.అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఉద్యోగులకు సెలవుల్లేవు..** ఈ నెల 26 నుంచి 31వ తేదీ వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెడ్ అలర్ట్ ప్రకటించారు. అతి పెద్ద తుఫాన్‌గా వాతావరణశాఖ హెచ్చరించడంతో అన్నిశాఖల అధికారులు, సిబ్బంది అప్ర మత్తంగా ఉండాలని, తుఫాన్ సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని, నష్ట నివారణ లేకుండా సన్నద్ధం కావాలని అధికారులు ఆదేశి స్తున్నారు. రానున్న నాలుగు రోజులూ ఎటువంటి సెలవులు ఉన్నా.. వాటిని రద్దు చేసుకుని విధులకు తప్పకుండా హాజరుకావాలన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను రద్దు చేశారు.

**బీచ్ రోడ్డులో రాకపోకలు బంద్** తుఫాన్ హెచ్చరికలతో ఆదివారం సాయం త్రం నుంచి కాకినాడ- ఉప్పాడ బీచ్ రోడ్డులో రాకపోకలు నిలిపివేశారు. బీచ్ రోడ్డుకు ఇరువైపులా పోలీసు బందోబస్తు చేపట్టారు. వాహనాలు అటుగా వెళ్లకూడదంటూ హెచ్చరిక బో ర్డులు ఏర్పాటు చేశారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని సముద్రస్నానానికి వెళ్లే భక్తు లు బీచ్‌కు వెళ్లకూడదని రెవెన్యూ అధికారులు సూచిస్తున్నారు. మత్స్యకారులెవరూ వేటకు వెళ్లవద్దంటూ మత్స్యకార గ్రామాల్లో రెవెన్యూ యంత్రాంగం టాంటాం వేయించింది.

**విద్యుత్‌శాఖ సంసిద్ధం** ఏపీఈపీడీసీఎల్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఆ సంస్థ సీఎండీ ప ృథ్వీతేజ్ ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. డివిజన్ల వారీగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. విద్యుత్ పునరుద్ధరణ చర్యల పర్యవేక్షణకు కార్పొరేట్ కార్యాలయం నుంచి సీజీఎం, ఎస్ఈ, ఈఈ, డీఈఈలకు బాధ్యతలు అప్పగించారు. అత్య వసర సేవలకు నిరంతర విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నారు.పోల్స్,ఇతర సామగ్రిని తుఫా న్ ప్రభావ జిల్లాలకు తరలించే పనిలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు నిమగ్నమయ్యారు.

**ఏజెన్సీలో అప్రమత్తం పాపికొండల పర్యటన నిలుపుదల** మొంథా తుఫాన్ కారణంగా పాపికొండలు పర్యటన తాత్కాలికంగా నిలిపివేసినట్లు సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ ఆదివా రం తెలిపారు. పర్యాటకుల భద్రత ద ృష్ట్యా దేవీపట్నం మండలం పోశమ్మ గండి ఫెర్రీ పాయింట్ వద్ద పాపికొండల పర్యాటక బోటు సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పర్యా టకులు,బోటు యాజమాన్యం, బోటు సిబ్బంది ఆదేశాలు ఖచ్చితంగా పాటించాలన్నారు. రానున్న మూడురోజుల్లో మొంథా తుఫాన్ ప్రభా వంతో భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని ఏజెన్సీ ప్రాంత ప్రజలు అప్రమత్తం గా ఉండాలని సూచించారు. వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం ఉందన్నారు.

# టెండర్లలో మార్కుల మతలబు

-మొదటి పేజి తరువాయి

**సీటీ స్కాన్ టెండర్లలో...** ఆరోగ్య శాఖలోని మెడికల్ కార్పొరేషన్ ఈ నెలలో సీటీ స్కాన్ సేవల నిర్వహణ కోసం టెండర్లు ఆహ్వానించింది. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ కింద ఉన్న హిందూపురం, ఆత్మకూరు, తెనాలి, తణుకు, కడప, శ్రీకాకుళం, బాపట్ల, తిరుపతి ఆస్పత్రుల్లో రోగుల కోసం సీటీ స్కాన్ మిషన్లు ఏర్పాటు చేసి వాటి నిర్వహణ కోసం టెండర్లు పిలిచింది. ఈ టెండర్ ప్రక్రియలో కూడా క్యూసీబీఎస్ విధానాన్నే అధికారులు అమలు చేశారు. ఈ టెండర్‌కు వంద మార్కులు నిర?యించారు. అందులో టెక్నికల్ బిడ్‌లో అర్హత సాధించాలంటే 80 మార్కులు, ఫైనాన్సియల్ బిడ్‌లో 20 మార్కులు రావాలి. టెక్నికల్ బిడ్‌లో 80 మార్కుల కోసం అధికారులే కొన్ని నిబంధనలు నిర?యించారు. ఆయా నిబంధనలకు అనుగుణంగా కంపెనీలకు అర్హత ఉంటేనే మార్కులు ఇస్తారు. టెండర్లలో పాల్గొనే కంపెనీకి మూడేళ్ల అనుభవం ఉంటే మూడు మార్కులు, మూడేళ్లకు పైగా ఉంటే ఐదు మార్కులు ఇస్తారు. అలానే ఎన్ఏబీఎల్ లేదా ఎన్ఏబీహెచ్ అక్రిటిడేషన్ ఉంటే ఐదు మార్కుల ఇస్తారు. అక్రిటిడేషన్ లేకపోతే సున్నా మార్కులు. టర్నోవర్ రూ.10 కోట్ల లోపు ఉంటే ఐదు మార్కులు, రూ.10 కోట్లకు పైన ఉన్న కంపెనీలకు పది మార్కులు వేస్తారు. అలాగే టెండర్లలో పాల్గొనే కంపెనీ వద్ద ఐదుగురు రేడియాలజిస్టులు ఉంటే ఐదు మార్కులు, పది మంది ఉంటే పది మార్కులు, 10 మందికి పైగా ఉంటే 15 మార్కులు, 20 మంది పైగా ఉంటే 20 మార్కులు ఇచ్చేలా నిబంధన పెట్టారు. అత్యంత హాస్యాస్పదం ఏమిటంటే... టెక్నికల్ బిడ్ సమయంలో టెండర్‌లో పాల్గొనే కంపెనీ సీటీ స్కాన్లు ఏవిధంగా చేస్తారో సంపూర? ప్లానింగ్‌ను అధికారులకు వివరించాలి. ప్లానింగ్ ఆధారంగా వారికి 25 మార్కులు ఇస్తారు. అధికారులు ఏదో ఒక కంపెనీతో కుమ్మక్కైయ్యారని చెప్పడానికి ఈ నిబంధన చాలు. టెండర్ దక్కకుండా తప్పించడానికి ఒక్క మార్కు చాలు. కానీ అధికారులు ఏకంగా 25 మార్కులు పెట్టుకుని, ఫిక్సింగ్ చేసుకున్న కంపెనీకి టెండర్ ఇచ్చే లా స్కెచ్ వేశారని స ృష్టంగా అర్థం అవుతోంది. ఇలా క్యూసీబీఎస్ విధానంలో పిలిచే ప్రతి టెండర్‌లో ఇలానే చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఎల్1కు, క్యూసీబీఎస్‌కు ఇదీ తేడా..** సాధారణంగా టెండర్ ప్రక్రియలో టెక్నికల్ బిడ్, ఫైనాన్సియల్ బిడ్ ఉంటాయి. టెక్నికల్ బిడ్‌లో క్వాలిఫై అయిన సంస్థలకు సంబంధించిన ఫైనాన్సియల్ బిడ్లు తెరుస్తారు. ఏ కంపెనీ తక్కువ మొత్తానికి వర్క్ చేయడానికి ముందుకు వస్తుందో, ఆ కంపెనీని ఎల్1 సంస్థగా ఎంపిక చేస్తారు. సదరు వర్క్‌ను ఎల్1 కంపెనీలకు కేటాయిస్తారు. కానీ క్యూసీబీఎసలో దీనికి పూర్తిగా విరుద్ధంగా జరుగుతుంది. టెండర్లల్లో పాల్గొనే కంపెనీల టెక్నికల్ అర్హత, టర్నోవర్, ఎక్స్‌పీరియన్స్, కేంద్రం ఇచ్చిన సర్టిఫికెట్లు.. ఇలా ప్రతిదాన్ని క్షుణ్నం గా పరిశీలించిన తర్వాత దానికి అనుగుణంగా కంపెనీలకు అధికారులు మార్కులు వేస్తారు. ఏ కంపెనీకి ఎక్కువ మార్కులు వస్తే ఆ కంపెనీకి వర్కులు ఇస్తారు. క్యూసీబీఎసలో టెక్నికల్‌గా అర్హత సా? దించాలంటే 70 మార్కులు, ఫైనాన్సియల్‌గా అర్హతకు 30 మార్కులుగా నిర?యిస్తారు. టెక్నికల్ అర్హత చాలా కంపెనీలకు సాధ్యం కాని పనిగా మారుతుంది. దీన్నే కొంతమంది అధికారులు క్యాష్ చేసుకుంటున్నారు. కొన్ని కంపెనీలతో ముందుగానే ఫిక్సింగ్ చేసుకుంటున్నారు. టెక్నికల్ అర్హత నిబంధనలను ఆ కంపెనీలకు అనుగుణంగా నిర?యించేస్తున్నారు. దీంతో క్యూసీబీఎస్ విధానంలో ఎంత పెద్ద కంపెనీ టెండర్ వేసినా ఏదో ఒక నిబంధనల్లో మార్కు లు తగ్గించి ఆయా కంపెనీలను డిస్‌క్వాలిఫై చేస్తున్నారు. దీనివల్ల అధికారులు నిర?యించిన కంపెనీలకు టెండర్లు దక్కుతున్నాయి.

# డేటా సెంటర్ సలహా మండలిని ఏర్పాటు చేసిన ఏపీ ప్రభుత్వం...

-మొదటి పేజి తరువాయి

ఈ మేరకు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ఈ మండలికి చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో గూగుల్ (1 గిగావాట్), సిఫీ ఇనొనేటీ (550 మెగావాట్లు) వంటి దిగ్గజ సంస్థలు ప్రకటించిన భారీ పెట్టుబడులను క్షేత్రస్థాయిలో వేగవంతం చేయడమే ఈ కౌన్సిల్ ప్రధాన ఉద్దేశం. దీని ద్వారా విశాఖలో భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రపంచ పెట్టుబడిదారుల్లో మరింత విశ్వాసం పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సలహా మండలి... విద్యుత్, పునరుత్పాదక ఇంధన అనుసంధానం, హై-స్పీడ్ ఫైబర్ కనెక్టివిటీ, ప్రత్యేక డేటా సెంటర్ పార్కులు, అనుమతుల సరళీకరణ, రియల్ ఎస్టేట్ నిబంధనలు, నైపుణ్యాభివ ృద్ధి వంటి కీలక అంశాలపై ప్రభుత్వానికి మార్గనిర్దేశం చేయనుంది. 'ఆంధ్రప్రదేశ్ డేటా సెంటర్ పాలసీ 4.0'కు అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించి, ఒప్పందాలు కుదిరిన నాటి నుంచి నిర్మాణం, కార్యకలాపాలు ప్రారంభమయ్యే వరకు వేగంగా పనులు జరిగేలా ఈ కౌన్సిల్ పర్యవేక్షిస్తుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ మండలిలో జాతీయ, అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలకు స్థానం కల్పించారు. క్లౌడ్, ఏఐ రంగంలో మైక్రోసాఫ్ట్ అజూర్, గ్లోబల్ ఆపరేషన్స్‌లో ఎన్టీటీ, ఎస్టీ టెలిమీడియా, ల్యాండ్ అడ్వైజరీ కోసం కుష్‌మ్యాన్ అండ్ వేక్‌ఫీల్డ్, జేఎల్ఎల్, కనెక్టివిటీ కోసం జియో ప్లాట్‌ఫామ్స్, పవర్, కూలింగ్ కోసం ష్నైడర్ ఎలక్ట్రిక్ వంటి సంస్థల ప్రతినిధులు ఇందులో సభ్యులుగా ఉంటారు. రాష్ట్రం నుంచి పై డేటా సెంటర్స్ ప్రతినిధికి కూడా చోటు కల్పించారు. వీరితో పాటు నాస్కామ్, డీఎస్‌సీఐ, ఐఈఈఎంఏ వంటి పారిశ్రామిక సంఘాలు, ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఐఐఎం విశాఖపట్నం, ఐఐటీ తిరుపతి వంటి విద్యాసంస్థల ప్రతినిధులు కూడా ఈ కౌన్సిల్‌లో భాగస్వాములు కానున్నారు. ఈ సందరరేగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "ఏఐ యుగంలో డేటా అనేది కొత్త ఆయిల్ లాంటిది. డేటా సెంటర్లే కొత్త రిఫైనరీలు. ఇప్పటికే గూగుల్, సిఫీ వంటి సంస్థలు విశాఖలో భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. ఈ అడ్వైజరీ కౌన్సిల్ మార్గదర్శకాలతో విశాఖను దేశంలోనే డేటా సెంటర్ల రాజధానిగా తీర్చిదిద్దుతాం" అని ధీమా వ్యక్తం చేశారు. సరైన విధానాలు, అనుమతులతో ఏఐ ఆధారిత మౌలిక వసతుల కల్పనలో విశాఖను అత్యంత పోటీతత్వమున్న నగరంగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు.

# రేపు 'సినీ కార్మికుల' అభినందన సభ..

-మొదటి పేజి తరువాయి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు యూసుఫ్‌గూడలో సినీ కార్మికుల అభినందన సభలో పాల్గొననున్నారు. ఈ సభ రేపు సాయంత్రం నాలుగు గంటలకు యూసుఫ్‌గూడ పోలీస్ మైదానంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు హాజరు కానున్నారు. ఇదిలా ఉండగా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రచార షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 31 నుంచి నవంబర్ 9వ తేదీ వరకు ఆయన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించనున్నారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 31న సాయంత్రం 7 గంటలకు వెంగళరావునగర్, సాయంత్రం 8 గంటలకు సోమాజిగూడలో రేవంత్ రెడ్డి ప్రచారం నిర్వహిస్తారు.నవంబర్ 1న సాయంత్రం 7 గంటలకు బోరబండ, సాయంత్రం 8 గంటలకు ఎర్రగడ్డలో ప్రచారం ఉంటుంది. నవంబర్ 4న సాయంత్రం 7 గంటలకు షేక్‌పేట, సాయంత్రం 8 గంటలకు రహమత్ నగర్‌లో ప్రచార కార్యక్రమాలు జరుగుతాయి. నవంబర్ 5న సాయంత్రం 7 గంటలకు షేక్‌పేట, సాయంత్రం 8 గంటలకు యూసుఫ్‌గూడలో రేవంత్ రెడ్డి ప్రచారం చేయనున్నారు. నవంబర్ 8న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల మధ్య 6 డివిజన్‌లలో మోటార్ సైకిల్ ర్యాలీ, నవంబర్ 9న ఉదయం 10 గంటలకు షేక్‌పేటలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నారు.

# మద్యం స్కాం కేసులో కసిరెడ్డి ప్రాసిక్యూషన్‌కు గ్రీన్‌సిగ్నల్

మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డిపై సిట్ ఉచ్చు బిగిస్తోంది. జగన్ సీఎంగా ఉన్నప్పుడు రాజ్ ఐటీ సలహాదారుగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గత ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయి టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక మద్యం కుంభకోణంపై దర్యాప్తునకు ప్రత్యేక దర్యాప్తు బ ృందాన్ని (సిట్) నియమించింది. సిట్ రాజ్‌ను అరెస్టు చేసింది. ఆయన ప్రభుత్వ సలహాదారుగా ప్రభుత్వం నుంచి జీత భత్యాలు తీసుకున్నందున ఆయన్ను ప్రాసిక్యూట్ చేయడానికి ప్రభుత్వం అనుమతించాలి. లేదంటే న్యాయపరంగా చిక్కుముడు లు ఎదురయ్యే అవకాశముంది. దీంతో వీటిని అధిగమించేందుకు వీలు గా ఆయనపై ప్రాసిక్యూషన్ చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం సోమవా రం ఆమోదం తెలిపినట్లు తెలిసింది. సంబంధిత ఉత్తర్వు బహిర్గతం కాకపోయినా.. చట్టపరంగా రాజ్ కసిరెడ్డిని ప్రాసిక్యూట్ చేసేందుకు ప్రభుత్వం అనుమతిచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మద్యం స్కాం కేసు దర్యాప్తు మందకొడిగా సాగుతోందని.. వైసీపీ వర్గాల్లో చర్చ సాగుతున్న తరుణంలో.. ఈ నిర?యం తీసుకోవడం గమనార్హం.

# నేటి నుంచి రేషన్ పంపిణీ

మొంథా తుఫాన్ నేపథ్యంలో 12 జిల్లాల్లో.. మంగళవారం నుంచి రేషన్ డిపోల ద్వారా వచ్చే నెలకు సంబంధించి 7లక్షల లబ్ధిదారులకు బియ్యం, పంచదార పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఏలూరు జిల్లాలో వరద పరిస్థితులను సమీక్షించేందుకు సోమవారం వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. తుఫాన్ నుంచి ఎదురయ్యే విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రానున్న నాలుగు రోజులకు పెట్రోలు, డీజిల్‌కు ఇబ్బందులు తలెత్తకుండా 3 ఆయిల్ కార్పొరేషన్‌లకు చెందిన 626 బంకుల ద్వారా 35,443 లీటర్ల పెట్రో నిల్వలను సిద్ధం చేశామన్నారు.

# రాజుల నుంచి కూలీలుగా మారిన రైతులు...

## “రైతే దేశానికి వెన్నెముక” అన్న మాట నేడు అర్థరహితం నాగార్జున రెడ్డి వ్యాఖ్యలు

**పోరుమామిళ్ల, అక్టోబర్ 27 ( నంది పత్రిక):** “రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక” అనేది ఒకప్పటి మాట మాత్రమే అయ్యిందని, నేడు రైతులు కూలీలుగా మారిపోయారంటూ మాజీ పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక, పంటలు సరిగా పండక అప్పుల బారిన పడి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. ఈ సంవత్సరం పొగాకు, మిర్చి, ఉల్లి, టమోటా, పసుపు, మామిడి, చినిగడ్డ, వరి వంటి పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఒక ఎకరానికి సాగు ఖర్చు సుమారు ?40,000 వరకు అవుతుందని, యూరియా బ్లాక్ మార్కెట్‌లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. పంటలు పండినా గిట్టుబాటు ధరలు లేక, అధిక వర్షాల కారణంగా పంటను కోయలేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ఒక ఎకరానికి కేవలం ?10,000 మాత్రమే రావడం, వరి కోత యంత్రానికి గంటకు ?3,200 ఖర్చు అవ్వడం, ధాన్యం తోలే ఖర్చుతో కలిపి రైతులకు ఏమీ మిగలడం లేదని వాపోయారు. గత ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, ప్రతి రైతుకు



ఇన్సూరెన్స్ చెల్లించడం జరిగిందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ విధంగా వ్యవహరించడం లేదని విమర్శించారు. ఎన్నికల ముందు ప్రతి రైతుకు ?20,000 వేస్తానని చెప్పి, మొదటి సంవత్సరం ఏమీ ఇవ్వక, రెండవ సంవత్సరం కేవలం ?5,000 మాత్రమే జమ చేసినట్లు ఆరోపించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా అతివ ృష్టి%--%అనావ ృష్టి పరిస్థితుల్లో రైతులను ఆదుకున్నారని, ప్రస్తుత ప్రభుత్వం కూడా వాస్తవ పరిస్థితులను గుర్తించి రైతులకు సాయం చేయాలని ఆయన కోరారు. పంట నష్టపోయిన రైతులకు సర్వే నిర్వహించి, వెంటనే నష్టపరిహారం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

# కంట్రోల్ సెంటర్ నందు 24గంటలు సిబ్బంది అందుబాటులో ఉండాలి.

### కంట్రోల్ సెంటర్ ను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య.



**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 27 నంది పత్రిక** తుఫాన్ నేపథ్యంలో ప్రజల కొరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ సెంటర్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ సెంటర్ ను సోమవారం ఉదయం కమిషన్ పరిశీలించారు. ఎన్ని పిర్యాదులు వచ్చాయని, ఈ విధంగా ప్రజలకు సమాధానం ఇస్తున్నారని పరిశీలించారు. కంట్రోల్ సెంటర్ నందు 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండాలని, వచ్చిన ప్రతి ఫిర్యాదును నమోదు చేసుకోవాలని కమిషనర్ సిబ్బందిని ఆదేశించారు. ఆయా ఫిర్యాదులను వెంటనే ఆయా విభాగాలు పంపించి పరిష్కరించాలని, ఆ రిపోర్ట్ ను కూడా నమోదు చేయాలని తెలిపారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు ఆయా విభాగాల అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేయాలని తెలిపారు. నగరంలోని ప్రజలు సాయం కొరకు హెల్ప్ లైన్ నంబర్లు 0877-2256766, 9000822909 ను సంప్రదించాలని తెలిపారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మేనేజర్ హాసీమ్, తదితరులు ఉన్నారు.

# కొలను భారతీ దేవి ఆలయంలో కార్తీక మాస పూజలు



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలో ఆయా గ్రామాలలో కార్తీక మాస పూజలు ఆయా ఆలయాలలో మహిళలు, యువతులు భక్తి శ్రద్ధలతో చేసుకుంటున్నారు. కార్తీక మాసం సోమవారం కావడంతో శివపురం గ్రామ సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసి రాష్ట్రంలోనే ఏకైక సరస్వతి ఆలయంగా విరాజిల్లుతున్న కొలను భారతి క్షేత్రంలో భక్తులు ప్రత్యేక పూజలు సరస్వతీ దేవికి చేసుకున్నారు. ఆలయ పురోహితులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చన, పుష్పార్చన, చారుఘోషిణి నదీ జలాలతో అమ్మవారికి అభిషేకం, మంగళహారతి, తీర్థ ప్రసాదములు నిర్వహించారు. సరస్వతీ దేవికి అనంతరం ఆలయ పరిసరాల్లోని సప్త శివాలయాలలోని దేవతామూర్తులకు భక్తులు పూజా క్రతువులను నిర్వహించారు.

## మోన్ థా తూఫాన్ వల్ల రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలి

### - ఏ ఓ ఆమీరున్నిసా బేగం

**కొత్తపల్లి - నంది పత్రిక :** మోన్ థా తూఫాన్ భారీ వర్షపాతం గురించి హెచ్చరిక ఉన్నందున రైతులు తాగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆమిరున్నిసా బేగం తెలిపారు రైతులు తేమ తగలకుండా ఉండటానికి వెంటనే పత్తి బేళ్లను సేకరించి పొడి ప్రదేశం లో నిల్వ చేయండి.వరి పొలం లో నిలిచి ఉన్న నీటిని వెంటనే బయటకు పంపండి. చిన్న ప్లాట్లలో పంటను ఆదుకుని నిటారుగా పెంచవచ్చు. పెద్ద ప్లాట్లలో, వర్షపు నీరు బయటకు ప్రవహించడానికి సరైన



డ్రైనేజీని అందించండి. ధాన్యం రంగు మారకుండా మరియు శిలీంధ్ర వ్యాధులు (ధాన్యం రంగు మారడం) వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి ఎకరానికి 800 మి.లీ ప్రొపికోనజోల్ పిచికారీ చేయండి.మొక్క జొన్న పంట కోత దశలో ఉంది. రైతులు కోతలను వాయిదా వేయడం, అదనపు నీటిని వెంటనే తీసివేయండి . రైతులు తగిన జాగ్రత్తలు పాటించడం వల్ల పంటను కాపాడుకోవచ్చుకోవచ్చుమండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.

# ‘మొంథా’ తుఫాన్ పట్ల నిర్లక్ష్యం వద్దు... అందరూ అప్రమత్తంగా ఉండాలి...

### పునరావాస కేంద్రాల్లో వసతులు సక్రమంగా ఉండాలి. కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 27నంది పత్రిక** మొంథా’ తుఫాన్ పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజలు, అధికారులు, సిబ్బంది మరో మూడు రోజులు పాటు అప్రమత్తం గా ఉండాలని జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు. నగరంలో ఎటువంటి ఇబ్బంది కలిగినా తిరుపతి నగరపాలక సంస్థ హెల్ప్ లైన్ నెంబర్లు. 0877-2256766, 9000822909 ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. సోమవారం ఉదయం లోతట్టు ప్రాంతాలైన గొల్లవాణిగుంట, కోరమేనుగుంట, పూలవాణిగుంట, తదితర ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలతో మాట్లాడి, రాబోయే మూడు రోజులు వర్షాలు ఎక్కువగా వస్తాయని కమిషనర్ ప్రజలకు తెలిపారు. వర్షాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసామని తెలిపారు. శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లలోను, కూలిపోయే చెట్ల కింద ఉండొద్దని, విద్యుత్ స్థంబాల చెంతకు వెళ్లొద్దని సూచించారు. ప్రజలందరూ వీలైనంత వరకు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని తెలిపారు. నీరు నిలిచే ప్రాంతాలకు, అండర్ బ్రిడ్జిలు వద్దకు వెళ్ళవద్దని తెలిపారు. పడిపోయే చెట్లు, కూలిపోయే భవనాలు ఉంటే నగరపాలక సంస్థ హెల్ప్ లైన్ కు సమాచారం అందించాలని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో నీరు, ఆహారం, వసతి ఏర్పాట్లు చేశామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది అందించే సూచనలు, సలహాలు పాటించి సురక్షితంగా ఉండాలని తెలిపారు.

కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మధు, డి.ఈలు రమణ, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

# ప్రజలను అప్రమత్తం చేయండి

### - మట్టి మిద్దెలలో ఎవరు ఉండవద్దు

### - తహసీల్దార్ ఉమారాణి



**కొత్తపల్లి -నంది పత్రిక :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో భారీ వర్ష సూచన ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికతో మండల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని తహసిల్దార్ ఉమారాణి సూచించారు. స్థానిక కార్యాలయంలో అన్ని గ్రామాల విలేజ్ రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్పపీడన ధోని ప్రభావంతో రానున్న రెండు రోజులు(28,29) భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించిందన్నారు. ఈ వర్షాలు మోంతా తుఫాన్ గా మారనున్నట్లు చెప్పారు. దీంతో జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశాల మేరకు గ్రామాల ప్రజలను వీఆర్వోలు అప్రమత్తం చేయాలన్నారు. వర్షాలు పడే సమయంలో మట్టి నిద్రలో ఎవరు ఉండకూడదని, బయటికి కూడా రాకుండా అత్యవసర సమయంలో మాత్రమే బయటికి వచ్చే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు చెప్పారు. అత్యవసర సమయాలలో112,1070,1800 425 0101 నెంబర్లను సంప్రదించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ అరుణ, వీఆర్వోలు, పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి బాలుడు మ ృతి..

**మర్రిపాడు అక్టోబర్ 27 నంది పత్రిక :** నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం రామానాయుడు పల్లి గ్రామంలో సోమవారం విషాదం చోటుచేసుకుంది. గ్రామ సమీపాన ఉన్న బొగ్గేరు వాగులో కోనంకి రామ్ చరణ్ (13) అనే బాలుడు ఈతకు వెళ్లి మ ృతి. సమాచారం అందుకున్న ఆత్మకూరు సిఐ గంగాధర్ రావు, మర్రిపాడు ఎస్సై శ్రీనివాసులు రావు ఘటన స్థలానికి చేరుకొని మ ృతి గల కారణాలు తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు,





# ఎల్ఐసి లో పెట్టుకున్న ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే బిజెపి విధానాలను ప్రజలంతా వ్యతిరేకించాలి - సిపిఎం డిమాండ్




**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 28 . (నంది పత్రిక ):** ప్రభుత్వ రంగ ఎల్ఐసి సంస్థ లో ఉన్నటువంటి ముప్పై మూడు వేల కోట్ల రూపాయల పెట్టుబడులను అదాని కంపెనీకి తరలించడానికి వ్యతిరేకిస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎల్ఐసి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి డి లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పీ నరసింహ, కె ఎం డి. గౌస్,పార్టీ సీనియర్ నాయకులు టి. మద్దులు సిపిఎం జిల్లా నాయకులు నరసింహ నాయక్, ఎమ్మార్ నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ కంపెనీకి అప్పులు పెరిగి ప్రపంచవ్యాప్తంగా అప్పు పుట్ట నందువల్ల ఆ కంపెనీని ఆదుకోవడానికి మోడీ ప్రభుత్వం, నీతి ఆయోగ్,ఆర్థిక శాఖ సంస్థలన్నీ కలిపి ఎల్ఐసి వద్దనున్న 33000కోట్ల పెట్టుబడులను కంపెనీకి తరలించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు,ఉద్యోగస్తులు ఆపద సమయంలో నమ్మకంగా ఎల్ఐసి సంస్థ ఆదుకుంటుదని పెద్ద ఎత్తున ఎల్ఐసి లో డిపాజిట్లు చేస్తున్నారు. ప్రజల డిపాజిట్లను ప్రజలకు సంబంధం లేకుండా మోసపూరితమైన అదాని కంపెనీకి తరలించడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.గతంలోనే హిడెన్ బర్గ్ నివేదిక ప్రకారము డొల్ల కంపెనీల ద్వారా అధిక ధరలకు అమ్ముతూ కంపెనీ ఆస్తులు పెంచుకుంటున్నారని నివేదిక పేర్కొన్నది. 2004 సంవత్సరంలో కూడా సోలార్ కంపెనీలు పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు లంచాలు ఇచ్చి తమ యొక్క పెట్టుబడులను విస్తరించుకుంటున్నారని అమెరికా కోర్ట్ లలో కేసు నమోదు అయింది. ఇప్పుడు కూడా అదాని కంపెనీ అప్పులు ఎక్కువైనాయి. అంతర్జాతీయ సంస్థలు అప్పులు ఇచ్చే పరిస్థితులు లేని కారణంగా మోడీ ప్రభుత్వ యొక్క ఆదేశంతో ఎల్ఐసి పెట్టుబడులను 28 వేల కోట్ల బాండ్ల రూపంలో ఐదువేల కోట్లు షేర్ల రూపంలో ఈ రకంగా మళ్ళించడానికి ప్రజలందరూ తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో వడ్డీ తక్కువగా వస్తుందని అధాని ఎక్కువ ఇస్తున్నాడని ఆ సంస్థకు మళ్ళించడానికి దీనికి ఎవరు గ్యారెంటీ అని వారు ప్రశ్నించారు. ఎల్ఐసి సంస్థ 500 కోట్లతో ప్రారంభమై లక్షల కోట్ల రూపాయలు బిజినెస్ చేస్తూ, వేల కోట్ల రూపాయలు డివిడెంట్ రూపంలో ప్రభుత్వానికి చెల్లిస్తున్న నమ్మకమైన సంస్థను గొంతుకోయడానికి ఈరోజు మోడీ ప్రభుత్వం పూనుకోవడాన్ని సిపిఎం పార్టీగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, వెంటనే అదాని కంపెనీలో పెట్టిన పెట్టుబడులను వెనక్కు తీసుకోవాలని లేనట్లయితే తీవ్రమైనటువంటి ఆందోళన చేయవలసి వస్తుందని వారు తెలియజేశారు. ప్రజల ఆస్తిని మోడీ ప్రభుత్వం స్నేహితుడికి కట్టబెట్టడం దుర్మార్గమని ఇటువంటి విధానాలను బిజెపి ప్రభుత్వం మానుకోవాలని లేకుంటే ప్రజలే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 28 . (నంది పత్రిక ):** నంద్యాల జిల్లాలోని బాధితులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసులతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 4,26,627లక్షల చెక్కులను మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్



నాయకులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి బాధితులకు సోమవారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో పంపిణి చేశారు. నందికొట్కూరు పట్టణం మారుతీ నగర్ బి. రాజేష్ కు రూ. 20,227వేలు, కొత్తపల్లి మండలం శివపురం గ్రామానికి చెందిన బోయ జయంతికి రూ. 43,734 వేలు, మిడ్తూరు గ్రామానికి చెందిన టి. వేధవతమ్మకు రూ. 81,000 వేలు, ఓర్వకల్లు మండలం శకునాల గ్రామానికి చెందిన రాజశేఖరరెడ్డి కి రూ. 1,00,597 లక్షలు, కొత్తపల్లి మండలం ముసలిమడుగు గ్రామానికి చెందిన బోయ అరుణ కు రూ. 1,17,00 లక్షలు, ప్రకాష్ నగర్ కు చెందిన జే. లక్ష్మణ్ కు రూ. 63,368 వేలు, మొత్తం రూ. 4,26,627 లక్షల చెక్కులు బాధితులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తుందని, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే పరిగణలోకి తీసుకొని బాధితులకు అండగా నిధులు విడుదల చేయడం సంతోషకరం అన్నారు. బాధితులు కూడా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# మంత్రి ఆనం ఆదేశాలతో నియోజకవర్గంలో నిత్యావసర సరుకుల పంపిణీ

### మొంథా తుఫాన్ ప్రభావంతో మూడు రోజుల పాటు తక్కువ ధరల విక్రయం

**ఆత్మకూరు అక్టోబర్ 27 నంది పత్రిక:** మొంథా తుఫాన్ ప్రభావంతో సాధారణ జీవన విధానంలో అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో, రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల



మేరకు, ఆత్మకూరు మార్కెట్ కమిటీ (%ూవీజ%) ఆధ్వర్యంలో నియోజకవర్గం అంతటా నిత్యావసర సరుకులను తక్కువ ధరలతో ప్రజలకు పంపిణీ చేస్తున్నారు.తుఫాన్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల భారం తగ్గించేందుకు మూడురోజుల పాటు ప్రత్యేక డ్రైవ్‌గా సరుకులు పంపిణీ చేయబడుతున్నాయని %ూవీజ% చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో బియ్యం, కందిపప్పు, నూనె, ఉప్పు తదితర అవసర వస్తువులు తక్కువ ధరలతో అందజేస్తున్నారని తెలిపారు.సోమవారం నుండి ప్రత్యేక వాహనాల ద్వారా అన్ని గ్రామాలకు సరుకులను తరలించి,ఆ శాఖ సిబ్బంది పర్యవేక్షణలో గ్రామాల్లో విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఈ సందరరేగా డీసీపల్లిలో సరుకులను పంపిణీ చేస్తున్న వాహనం వద్దకు వెళ్లి, వినియోగదారులకు సరుకులను స్వయంగా అందజేసిన %ూవీజ% చైర్మన్ జనార్ధన్ నాయుడు ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ సహాయ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో %ూవీజ% సెక్రటరీ కృష? ప్రసాద్, సూపర్వైజర్ మహేష్ బాబు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు జిల్లావాసులు అప్రమత్తంగా ఉండాలి

### ఉల్లి, మొక్కజొన్న, టమోటా రైతులు పంట కోత వాయిదా వేసుకోవాలని సూచన

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల జిల్లా బ్యూరో, అక్టోబర్ 27, నంది పత్రిక:- "మొంథా" తుఫాను ప్రభావంతో వచ్చే మూడు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలందరినీ అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో తుఫాన్ ప్రభావ భద్రతా చర్యలపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. కార్తిక్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మొంథా తుఫాను కాకినాడ%--%విశాఖపట్నం మధ్య తీరం దాటుతుందని, దాని ప్రభావం రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు నంద్యాల జిల్లాపైనా ఉండే అవకాశముందని అన్నారు. తుఫాను ప్రభావం నేపథ్యంలో జిల్లాలోని రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ఉల్లి, మొక్కజొన్న, టమోటా రైతులు పంట కోతను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో సుమారు 30 శాతం మొక్కజొన్న కోత జరగగా, అధిక తేమ కారణంగా పంటలకు తక్కువ ధరలు పడే అవకాశం ఉందని, వ్యాపారులు ప్రభుత్వం నిర?యించిన ధరలకే పంటలను కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు పంట కోత వాయిదా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యాన అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగడం లేదని, ముఖ్యంగా ఆత్మకూరు పట్టణంలో నిర్లక్ష్యం కొనసాగుతోందన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆమె మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు స్వఛ్ఛమైన త్రాగునీరు మాత్రమే అందేలా చర్యలు చేపట్టాలని, అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలని ఆమె సూచించారు. అదే విధంగా ఆర్ఓ ప్లాంట్లలో క్లోరినేషన్ నిర్వహించడమే కాకుండా ఫిల్టర్ మెంబ్రేన్లను శుభ్రపరచాలని, నాణ్యత ప్రమాణాలు పాటించని ప్లాంట్లను సీజ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వర్షాల ప్రభావంతో ప్రమాదావస్థలో ఉన్న మట్టి మిద్దెల్లో నివసించే ప్రజలకు నోటీసులు జారీ చేసి, సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా కెనాల్స్, చెరువుల వద్ద గండి పడిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ఇసుక సంచులు వంటి అవసరమైన సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని, అధిక వర్షపాతం నమోదైతే వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఆధార్ అప్డేట్ స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు ఆధార్ వివరాలు సరిచేయని వారు తప్పనిసరిగా బయోమెట్రిక్, చిరునామా తదితర వివరాలను అప్డేట్ చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా ఈ-కెవైసీ పూర్తి చేసి ప్రభుత్వ లబ్ధి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా పూర్తి చేయాలని, వర్షాల వల్ల నష్టపోయే పంటలపై ఈ-క్రాప్ నమోదు ఆధారంగా నష్టపరిహారం అంచనా వేయగలమని కలెక్టర్ వివరించారు. అదేవిధంగా విద్యార్థులకు జారీ చేసే అపార్ ఐడీలు కూడా ఈ క్యాంపుల్లో పొందేలా అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు.




# కష్టం లేనిదే ఏదిరాదు.

### -భారతదేశ 11వ ఉపరాష్టపతి అబ్దుల్ కలాంజీ



మంత్రాలయం అక్టోబరు27 (నందిదినపత్రిక ప్రతినిధి) తలరాత బ్రహ్మది, తనువు తల్లిది, తపన తండ్రిది. భవిష్యత్తుకు బాటలు వేసుకొని దేశ ఉన్నత పదవి అయిన 11వ రాష్ట్రపతిగా పదవిని చేపట్టి నిర్వహించిన కలాంజీ క్షిపణి శాస్త్రవేత్త. యావదారేతావనికే కాదు ప్రపంచమే భారత్ వైపు చూసేలా పదవిని నిర్వహించారు.

## తమ్మినేని సీతారాంగారు ఏపీరాష్టానికి 4వశాసన సభాపతి.



మంత్రాలయం అక్టోబరు27 (నందిదినపత్రిక ప్రతినిధి) శ్రీకాకుళంజిల్లాలోనిఆముదాల వలసమండలంలో తోగారం గ్రామంలో జన్మించారు. శ్రీకాకుళం డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతూ చివరి సంవత్సరంలో ఆపేశారు. సీతారాంగారు చిన్న వయసు లోనే రాజకీయాల్లోకి ప్రవేశించి విద్యార్థి సంఘాల నాయకుడిగా పనిచేసి 1981లో ఆముదాలవలస సహకార చక్కెర పరిశ్రమ డైరెక్టర్ గా గెలుపొందటంతో మొదలైన రాజకీయ జీవితం, 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరి 2008 వరకు పార్టీలో వివిధ పదవులు నిర్వహించారు. 2008లో ప్రజారాజ్యం పార్టీలో చేరిన అక్కడ ఇమడలేక 2009 మధ్యలో తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరారు. 2013లో జగన్ గారి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీలో చేరారు. 1983, 1985, 1989, 1994, 1999, 2019లలో ఆముదాల వలస నియోజకవర్గం నుంచి 6 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1985%--%89 ప్రభుత్వ విప్ గా, 1994%--%2004 వరకు ఎన్టీఆర్, చంద్రబాబు మాంత్రివర్గాల్లో న్యాయ వ్యవహారాలు , పురపాలక మరియు పట్టణాభివృద్ధి , ప్రసారం మరియు సమాచార , పర్యాటక, యువజన సర్వీసులు, చిన్న తరహా పరిశ్రమలు, ఎక్సైజ్ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2019 లో నవ్యాంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ బాధ్యతలను ఆయన స్వీకరించారు. సీతారాంగారు స్వతహాగా క్రీడాకారులు, వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లా నుంచి లక్ష్మీ నరసింహ దొర, తంగి సత్యనారాయణ, ప్రతిభాభారతి గార్ల తరువాత స్పీకర్ గా ఎన్నికైన నాల్గవ వ్యక్తి సీతారాం గారే. ఆయన మంచికి మారుపేరన్న వాదన సర్వత్రా వ్యక్తం అవుతోంది. తమ్మినేని సీతారాం గారు మాజీ స్పీకర్.

# కార్తీక తొలి సోమవారం భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు







### శివనామస్మరణతో మార్మోగిన యాగంటి క్షేత్రం

### యాగంటిలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు

### ఎస్. కొత్తూరులో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు

బనగానపల్లె, అక్టోబర్ 27నందిపత్రిక కార్తిక తొలి సోమవారం సందరరేగా బనగానపల్లె మండలంలోని పలు శైవక్షేత్రాలు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తుల శివనామస్మరణలతో మార్మోగాయి. తెల్లవారుజామున పుణ్య స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో శివాలయాలను ,క్షేత్రాలను సందర్శించి శివయ్యకు ప్రత్యేక పూజలు చేసి కార్తీక దీపాలను వెలిగించారు. ప్రధానంగా ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి క్షేత్రానికి ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. పెద్ద పుష్కరిణిలో పుణ్యస్నానాలను ఆచరించిన భక్త జనం క్యూలైన్లలో వెళ్లి ఉమామహేశ్వరులను దర్శించుకున్నారు. దర్శనం అనంతరం గాలిగోపురం ఎదురుగా ఉన్న ధ్వజస్తంభం వద్ద కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ... ఆలయం ముఖ్య కార్యనిర్వహణాధికారి, అసిస్టెంట్ కమిషనర్ పాండురంగారెడ్డి, యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌళీశ్వర్ రెడ్డి ఆలయ సిబ్బంది భక్తుల రద్దీని అంచనా వేస్తూ అందుకు అనుగుణంగా క్యూలైన్ పర్యవేక్షణ జరిపి భక్తులకు గరాలేయంలో స్వామివారి అభిషేకాలకు, సర్వ దర్శనానికి అవకాశం కల్పిస్తూ ప్రతిఒక్కరికి త్వరితగతిన స్వామివారి దర్శనం కలిగేలా చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకై పెద్దకొనేరు నుండి మెట్ల మార్గంలో చలువ పందిళ్లు వేసి, దేవాలయ ప్రాంగణంలో తాగునీటి సౌకర్యం, ప్రత్యేకంగా పులిహోర ప్రసాదాలను అందజేశారు. యాగంటిలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలుకార్తీక తొలి సోమవారం సందరరేగా పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మలు స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆలయ కార్యనిర్వహణాధికారి పాండురంగారెడ్డి వారికి ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి దర్శనం అనంతరం శాలువతో సత్కరించి,తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఎస్ కొత్తూరులో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతుల పూజలుకార్తిక తొలి సోమవారం సందరరేగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు వేకువజామున పాణ్యం మండలం కొత్తూరు శ్రీ వల్లీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

వారికి ఆలయ ఈవో రామకృష? ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆలయ అర్చకులచే తీర్థప్రసాదాలు,వేద పండితుల ఆశీర్వచనాలు అందచేశారు.

## శ్రీశైలం ట్రస్ట్ సభ్యునిగా చిట్టిబొట్ల ప్రమాణ స్వీకారం




బండి ఆత్మకూరు నంది పత్రిక 26: శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా సభ్యులుగా చిట్టిబొట్ల భరద్వాజ్ శర్మ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బి కోడూరు గ్రామానికి చెందిన చిట్టిబొట్ల భరద్వాజ్ శర్మ తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి భరద్వాజ శర్మను ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమించడం జరిగింది. కొద్ది కాలం క్రితమే ట్రస్ట్ బోర్డులు సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగినప్పటికీ ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుడ్డాను పిలవకపోవడంతో భరద్వాజ్ శర్మ ప్రమాణ స్వీకారానికి హాజరు కాలేదు. తిరిగి సోమవారం శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందరరేగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని భరద్వాజ శర్మ సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ లింగారెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చలమయ్యతోపాటు ఏ కోడూరు చెందిన మధుసూదన్ రెడ్డి, మోహన్ రెడ్డి,శంకర్ రెడ్డి,బి కోడూరు గ్రామానికి చెందిన బాలుడు, సుధాకర్ రెడ్డి,శ్రీను, హుసేని,తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా తెలుగుదేశం పార్టీ క్లస్టర్ లింగారెడ్డి ఏ కోడూరు మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని సన్మానించారు.

## అమ్మవారికి సామూహిక కుంకుమార్చన



బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 26 : పరమేష్టికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీక మాసం సందరరేగా బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం స్వామివారికి ప్రాత కాలంలో రుద్రాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి భక్తులు పెద్ద సంఖ్యలో సామూహికంగా పాల్గొని కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అల్లె చెన్నారెడ్డి ధర్మకర్తల మండలి సభ్యులు ఐతా శేఖర్ ఆలయ అధికారి ఏ నాగ ప్రసాదు అర్చకులు చక్రపాణి శర్మ, మృగపాణి శర్మ ల ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని చేపట్టారు.

# తుఫాన్ సమయంలో ప్రజలు ఎవరూ కాజ్ వేలు, కల్వర్టులు దాటకుండా పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి: సిసోడియా



ఏలూరు, చీఫ్ బ్యూరో అక్టోబర్, 27 : నంది పత్రిక తూఫాన్ సమయంలో ప్రజలెవ్వరూ కాజ్ వే లు, కల్వర్టులు దాటకుంటా పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు తుఫాన్ పర్యవేక్షణ జోనల్ ప్రత్యేక అధికారి ఆర్. పి . సిసోడియా అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో సోమవారం జిల్లాలో తుఫాన్ ముందస్తు చర్యలపై ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి మరియు తుఫాన్ పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ లతో కలిసి ఆర్. పి . సిసోడియా అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా సిసోడియా మాట్లాడుతూ తుఫాన్ తీవ్రతపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి రాష్ట్రంలో ఎక్కడా ఎటువంటి నష్టం సంభవించకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. తుఫాన్ మంగళవారం తీరం దాటే అవకాశం ఉన్నందున ఆరోజు తీవ్రమైన గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, తుఫాన్ కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు సంభవించకుండా అధికారులు ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు తుఫాన్ ప్రమాదం తొలగిపోయే వరకు వారికి కేటాయించిన ప్రదేశాలనే నివాసం ఉండి, తుఫాన్ ముందస్తు జాగ్రత్త చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. జిలాల్లో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన ప్రాంతాలకు సంబందించిన ప్రజలకు 82 సహాయక కేంద్రాలు ఏర్పాటుచేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని, కలిదిండి లో ఒక తుఫాన్ సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో శిధిలావస్థలో ఉన్న భవనాలు, పూరిళ్లలో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రసవ సమయానికి దగ్గరలో ఉన్న గరిణీలను దగ్గరలోని పిహెచ్సి లకు తరలించాలన్నారు. తూఫాన్ సమయంలో నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న సమయంలో ప్రమాదకరమైనవిగా గుర్తించిన కాజ్ వే లు, కల్వర్టులు ప్రజలెవ్వరూ దాటకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయడంతోపాటు పోలీస్, రెవిన్యూ సిబ్బందితో పికెట్లు ఏర్పాటుచేయాలన్నారు. కల్వర్టులు, కాజ్ వే ల వద్ద నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మండల, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాలకు వెంటనే చేరుకొని తుఫాన్ సహాయక చర్యలు ప్రారంభించాలన్నారు. తుఫాన్ సహాయక సిబ్బంది వద్ద టార్చ్ లైట్లు, రైన్ కోట్, సెల్ ఫోన్ చార్జర్ లను తమ వెంట సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. తుఫాన్ కారణంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, జెసిబి లు, చెట్లు కట్ చేసే యంత్రాలు, సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లాలో బలహీనంగా ఉన్న చేతులు, హోర్డింగ్లు, స్తంభాలను గుర్తించి కూల్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో తుఫాన్, తీవ్రగాలులు పై ప్రజలకు అవగాహన కల్పించి రానున్న మూడు రోజులపాటు ప్రజలు బయటకు రాకుండా అప్రమత్తం చేయాలనీ, ప్రజలు మూడు రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులు, ఆహార ధాన్యాలు, త్రాగునీరు వంటివి ఉంచుకునేలా చూడాలన్నారు. ముఖ్యంగా జిల్లాలోని 11 లంక గ్రామాలు తుఫాన్ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించామని, ఆయా గ్రామాలలో ఆహారం, వైద్య, త్రాగునీరుకి సమస్య లేకుండా చూడాలన్నారు. తుఫాన్ సహాయక కేంద్రాల లో భోజన, వసతి, వైద్య సదుపాయాలు ఉండేలా చూడాలని, సహాయక కేంద్రానికి వచ్చే మార్గం సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. తుఫాన్ అనంతరం త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని, అంటువ్యాధులు ప్రబలకుండా పూర్తి పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఐటిడిఏ పి ఓ రాములు నాయక్, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వర రావు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## "మొంథా తుపాను" సందరరేగా ఎటువంటి సమస్యలు తలెత్తిన ప్రజలు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 08816 299219 సంప్రదించాలి.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



బీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 27 నంది పత్రిక "మొంథా తుపాను" నేపథ్యంలో కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సోమవారం పరిశీలించి కంట్రోల్ రూమ్ కు ప్రజల నుండి వచ్చిన కాల్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురియనున్న దృష్ట్యా కంట్రోల్ రూమ్ సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మండల కార్యాలయాలలో కూడా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డివిజనల్, మండల స్థాయి కంట్రోల్ రూమ్ ల నుండి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పల్లపు ప్రాంతాలు ముంపునకు గురి కావడం, చెట్లు పడిపోవడం, నిత్యవసర వస్తువుల కొరత, విద్యుత్ అంతరాయాలు, పునరావాస కేంద్రాల వద్ద త్రాగునీరు, శానిటేషన్, వైద్య సహాయం తదితర సమస్యలపై ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పందించి సంబంధిత సమాచారాన్ని ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. తుఫాను తీరందాటి పరిస్థితులు చక్కబడే వరకు 24 గంటలు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ సందరరేలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, డిఆర్ఓ బి.శివనారాయణ రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, తదితరులు ఉన్నారు.



# ప్రజాభిప్రాయ సేకరణలో మెరుగైన శాతాన్ని సాధించాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల, బ్యూరో,అక్టోబర్ 27, నంది పత్రిక:- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రజల నుండి సేకరించే అభిప్రాయాల ప్రక్రియలో నంద్యాల జిల్లా రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం, ప్రజాభిప్రాయ సేకరణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలైన రెవెన్యూ, సర్వే, గ ృహనిర్మాణం, పారిశు ధ్యం, విద్యుత్ సరఫరా, పింఛన్ పంపిణీ, కాలుష్య నియంత్రణ, ఆరోగ్య సేవలు, తదితర విభాగాల్లో ప్రజాభిప్రాయ సేకరణలో అసంత ృప్తికర స్పందనలు రాష్ట్ర స్థాయిలో నమోదైన నేపథ్యంలో సంబంధిత అధికారులు సమన్వయంతో సరిదిద్దే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాభిప్రాయ సేకరణ అంటే ప్రజలు ప్రభుత్వ సేవలను ఎలా అనుభవిస్తున్నారన్నదానికి ప్రతిబింబమని ప్రతి అధికారి తమ పరిధిలోని సచివాలయాల పనితీరును సమీక్షించి, తగు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని 13 సచివాలయాలు ప్రజాభిప్రాయ సేకరణలో దిగువ స్థానంలో ఉన్నాయని, ఇది సిబ్బంది పనితీరు అసంత ృప్తికరంగా ఉన్నట్లు స్పష్టం అవుతోందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పరిస్థితి కొనసాగితే, ఆయా సచివాలయ సిబ్బందిపై, సంబంధిత తహసీల్దారులు, ఆర్డీవోలపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదన్నారు. పనితీరు మెరుగుపరుచుకుని ప్రజాభిప్రాయ సేకరణలో మెరుగైన శాతాన్ని సాధించేలా క ృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే డోన్, బేతంచర్ల, ఆత్మకూరు మున్సిపాలిటీలలో పారిశుధ్య కార్యక్రమాలు అసంత ృప్తికరంగా ఉన్నట్లు ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైనట్లు తెలిపారు. పారిశుధ్య కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తూ, ప్రతీ మున్సిపాలిటీ మరియు గ్రామ సచివాలయ పరిధిలో రోజువారీ శుభ్రత పనులను పర్యవేక్షించాలన్నారు. ప్రజల అభిప్రాయాల ద్వారా ప్రభుత్వ పథకాల పనితీరు అంచనా వేయబడుతుందని, అందుకే ప్రతి శాఖ ప్రజల సంత ృప్తిని లక్ష్యంగా పెట్టుకోవాలని ఆమె అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపడానికి అధికారులందరూ క ృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ కార్తీక్ డిఆర్ఓ రాము నాయక్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బోధనేతర పనులు ఎవరూ చేయకండి

### యూటీఎఫ్ నాయకులు అబ్దుల్ లతీఫ్



ప్యాపిలి, అక్టోబర్ 27. యూటీఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో హుస్సేనాపురం క్లస్టర్ పరిధిలో నూతన ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యూటీఎఫ్ సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందరరేగా యూటీఎఫ్ సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ, "ఫ్యాప్టో ఆధ్వర్యంలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు కలిసి బోధనేతర పనులు చేయకూడదని నిర?యించాయని,ఈ నిర?యాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి కూడా రాతపూర్వకంగా తెలియజేశామని " పేర్కొన్నారు. ప్యాపిలి మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ నిర?యానికి సహకరించాలని ఆయన కోరారు. కొంతమంది అధికారులు మెప్పు కోసం సంఘాలు వద్దని చెప్పినా బోధనేతర పనులు చేస్తున్నారని విమర్శించారు. "ఇలా చేయడం ఉద్యమాన్ని నీరుగార్చడమే అవుతుందని, సంఘ నిర?యాలను అందరూ పాటించాలని, సంఘటితంగా ఉంటే ఎవరి వల్లా ఇబ్బంది రాదని,ఒకవేళ ఎక్కడైనా ఇబ్బంది ఎదురైతే యూటీఎఫ్ అండగా ఉంటుందని " అబ్దుల్ లతీఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు శివకేశవులు, మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వాడవాడలా నకిలీ నీటి శుద్ధి ప్లాంట్లు



ప్రస్తుత కాలంలో స్వచ్ఛమైన తాగునీరు మనిషి మౌలిక హక్కు మాత్రమే కాదు, జీవనాధారమైన అవసరం కూడా. అయితే నగరాలు, పట్టణాలు, వాటి పరిసర ప్రాంతాల్లో అనుమతులు లేకుండా నడుస్తున్న నకిలీ తాగునీటి ప్లాంట్లు ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారాయి. పరిశుభ్రతా ప్రమాణాలను, ప్రభుత్వ నియమాలను పట్టించుకోకుండా ఈ సంస్థలు నడుస్తూ ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నాయి. ఇది కేవలం చట్ట ఉల్లంఘన కాదు ు మన ఆరోగ్య వ్యవస్థను లోపల నుంచే కుదిపేస్తున్న మౌన విపత్తు.చాలా చోట్ల ఈ ప్లాంట్లలో "శుద్ధి" అనేది పేరు మాత్రమే. రీవర్స్ ఆస్మాసిస్ వంటి శాస్త్రీయ పద్ధతులు వాడకుండానే సాధారణ బోరు నీటిని రసాయనాలు, క్లోరిన్ కలిపి సీసాల్లో నింపి "మినరల్ వాటర్" పేరుతో విక్రయిస్తున్నారు. ఫలితంగా ఆ నీటిలో హానికర బ్యాక్టీరియా, వైరస్‌లు, రసాయన కాలుష్యాలు, భారీ లోహాలు ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ కలుషిత నీటిని తాగడం వలన టైఫాయిడ్, కలరా, పచ్చకామెర్లు వంటి వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ముఖ్యంగా పిల్లలు, వ ృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు వీటి బారిన ఎక్కువగా పడుతున్నారు. ఇలాంటి నీటిని నిరంతరం ఉపయోగించడం వలన దీరకాలిక ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. ఈ నకిలీ వ్యాపారం వెనుక ఉన్న అసలు కారణం అధిక లాభాల పిచ్చి. తక్కువ పెట్టుబడితో నీటిని నింపి అమ్మడం ద్వారా కోట్లు సంపాదించాలనే దురాశే దీనికి ప్రేరణ. ప్రభుత్వ పర్యవేక్షణలో లోపాలు, తనిఖీలు జరగకపోవడం, చట్టపరమైన సడలింపులు ఉండటంతో ఈ అనైతిక వ్యాపారాలకు బలమైన వెన్నుదన్నుగా మారాయి. ప్రజల్లో నాణ్యమైన నీటిని గుర్తించే అవగాహన లేకపోవడం కూడా పెద్ద సమస్య. తక్కువ ధర అనే ఆకర్షణతో సాధారణ ప్రజలు తెలియకుండానే ఈ నకిలీ నీటిని కొనుగోలు చేస్తున్నారు. ఇలాంటి ముప్పును అరికట్టడానికి ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలి. ఆహార భద్రతా సంస్థలు, స్థానిక మున్సిపల్ సంస్థలు సంయుక్తంగా తరచూ తనిఖీలు నిర్వహించి అనుమతి లేని ప్లాంట్లను వెంటనే మూసివేయాలి. ప్రజల ఆరోగ్యాన్ని హానిచేసిన వారిపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు విధించాలి. ప్రతి నీటి ఉత్పత్తి కేంద్రం భారత ప్రమాణాల సంస్థ నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలి. నీటి నాణ్యతా పరీక్షా ఫలితాలను ప్రతి ప్లాంటు బహిరంగంగా ప్రదర్శించడం తప్పనిసరి చేయాలి. ప్రజలు నకిలీ నీటిని గుర్తించడానికి మరియు ఫిర్యాదు చేయడానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ లేదా ఆన్‌లైన్ వేదిక ఏర్పాటు చేయడం అవసరం. మీడియా, సామాజిక సంస్థల సహకారంతో విస్త ృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి అసలు మినరల్ వాటర్ మరియు నకిలీ ఉత్పత్తుల మధ్య తేడాను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి. విద్యాసంస్థల్లో, కాలనీల్లో నీటి నాణ్యత పరీక్షా శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో జాగ ృతి కలిగించవచ్చు.నకిలీ మినరల్ వాటర్ ప్లాంట్ల వ్యాపారం మన సమాజం ఎదుర్కొంటున్న ఒక తీవ్రమైన ఆరోగ్య సంక్షోభం.



ఇది కేవలం చట్టపరమైన సమస్య కాదు, ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్న బాంబు లాంటిది. ప్రజారోగ్యం కాపాడడం ప్రభుత్వం, సంస్థలు, సామాజిక కార్యకర్తలు మరియు ప్రతి పౌరుడి బాధ్యత. స్వఛమైన నీటిని అందించడం ఒక సేవ మాత్రమే కాదు ు ప్రజల జీవన హక్కుపై ఉన్న పవిత్రమైన కర్తవ్యము. (డా:సి. హెచ్. ప్రతాప్)



# పగడ్బందీగా పర్యవేక్షణ ఏర్పాట్లు

### మొంథా తుఫాన్‌పై అధికారులు అలెర్ట్!



మద్రిపాడు అక్టోబర్ 27 నంది పత్రిక: మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో మద్రిపాడు మండల తహసీల్దార్ కార్యాలయంలో విపత్తు నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందరరేగా తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ వర్షాల ప్రభావాన్ని ఎదుర్కోవడానికి అధికారులు అన్నివేళలా సిద్ధమని వెల్లడిస్తూ గ్రామాల్లో నష్టనివారణ చర్యలపై ప్రత్యేక ద ృష్టి సారించాలని సూచనలు తెలిపారు. అదేవిధంగా అత్యవసర సిబ్బంది, యంత్రాంగం, వాహనాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేస్తూ మొంథా తుఫాన్ కారణంగా ఎప్పుడు పరిస్థితి మారుతుందో చెప్పలేమని అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# ప్రజా దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించండి

### రీ ఓపెన్ అయిన దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయండి

### పిజిఆర్ఎస్‌కు 282 దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ శ రాజకుమారి గణియా

నంద్యాల, బ్యూరో,అక్టోబర్ 27, నంది పత్రిక:- ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నాణ్యతతో ప్రజలు సంత ృప్తి చెందే రీతిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొని అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించిన ప్రతి అర్జీని క్షుణ?ంగా చదివి, నాణ్యతతో నిరీ?త కాల పరిమితిలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గత రెండు వారాల్లో రీ ఓపెన్ అయిన దరఖాస్తులు 481 ఉన్నాయని... ప్రధానంగా రెవెన్యూ, సర్వే విభాగాల్లో అధికంగా ఉన్నాయని వెంటనే స్పందించి క్లియర్ చేయాలని తాసిల్దార్లు, ఆర్డిఓలను కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ఫీడ్బ్యాక్ స్వీకరణ 39 శాతం మాత్రమే ఉందని 50 శాతానికి పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే గడువులోపు పరిష్కరించాల్సిన సమస్యలపై కూడా ప్రత్యేక ద ృష్టి సారించి క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పెండింగ్లో ఉన్న ఆడిట్ పై ద ృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు: ప్యాపిలి మండలం గుడిపాడు గ్రామానికి చెందిన పి. సుగణ వారి తండ్రి పేరున సర్వే నంబర్ 594లో రెండు ఎకరాల విస్తీర?ంలో పొలం ఉందని, ఆ భూమిని కొంతమంది ఆన్లైన్‌లో తమ పేరుతో మార్చుకున్నారని, సదరు భూమిని పరిశీలించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. పగిడ్యాల మండలం వీరాపురం గ్రామానికి చెందిన ఎస్. నరసరావుకు చెందిన భూమిని నీలం సంజీవ రెడ్డి శ్రీశైలం ప్రాజెక్టు కోసం స్వాధీనం చేసుకున్నారని, అందుకు నష్టపరిహారం కింద ఉద్యోగావకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. ఆళ్లగడ్డ మండలం ఆర్. పాపంపల్లికి చెందిన బి. మోహన్ రెడ్డికి పి. చింతకుంటలో ఒక ఎకరా భూమి ఉందని, అయితే ఆన్లైన్‌లో 90 సెంట్ల భూమి మాత్రమే నమోదైందని, మిగతా భూమిని పరిశీలించి ఆన్లైన్‌లో చేర్చాలంటూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 282 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. అన్ని అర్జీలను నిరీ?త గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ డిఆర్ఓ జారీ చేసారు.




# టిడ్కో లబ్ధిదారులు పూర్తి డిడి నగదు చెల్లించాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్





కర్నూలు నంది పత్రిక... జగన్నాథ గట్టుపై ఉన్న ఎన్టీఆర్ కాలనీ టిడ్కో గ ృహాలకు సంబంధించి 206 మంది లబ్ధిదారులు తమ మిగిలిన డిడిని వారంలోపు చెల్లించి, ఇళ్ళను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సూచించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అడ్మిన్‌తో సమావేశం నిర్వహించారు. లబ్దిదారుల వద్దకు వెళ్ళి డిడి చెల్లించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకునేలా అడ్మిన్లు చొరవ చూపాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష్ణ మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఓ జునైద్, టిడ్కో అధికారి పెంచలయ్య, మధు, పాల్గొన్నారు.

# తితిదే ఆధ్వర్యంలో మంగళ కైశిక ద్వాదశి వేడుకలు

### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 28 . (నంది పత్రిక ):కార్తిక శుద్ద ద్వాదశిని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం, పొన్నాపురం, ఎస్సీకాలనీలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం, ఆళ్ళగడ్డలోని ఆదర్శ అభ్యుదయ నగర్ కాలనీలోని శ్రీరామాలయం, కోడుమూరు మండలం, వర్కూరు గ్రామం, ఎస్సి కాలనీలోని శ్రీరామాలయం, గూడూరు మండలం, పెంచికలపాడు గ్రామం, ఎస్సీకాలనీలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం మొత్తం నాలుగు ఎస్సీ కాలనీలలోని దేవాలయాలలో కార్తిక శుద్ధ ద్వాదశిని పురస్కరించుకుని మంగళ కైశిక ద్వాదశి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. నంద్యాల పట్టణం, పొన్నాపురం, ఎస్సీ కాలనీనందు ఆ సామాజిక వర్గానికి చెందిన వారితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతు సత్యవంతుడు అనే మాల దాసరి తన సత్యనిష' ద్వారా శ్రీమహావిషు?వుని ఏ విధంగా సేవించి విషు? పదం పొందాడో తెలుపుట కొరకు, హరిదాసులను ప్రోత్సహించుటకై తిరుమల తిరుపతి దేవస్థానములు ఉమ్మడి రాష్ట్రం అంతటా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, అందులో భాగంగానే ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తితిదే హిందూ ధర్మ ప్రచారం మండల సభ్యులు టి.వి. వీరాంజనేయరావు, అర్చకులు శేషపాములేటి, రామనరసింహులు, ఆ సామాజిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# పెద్దహరివాణం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి

### మండలంగా ప్రకటించేంతవరకు పోరాటాలు ఉధ ృతం చేస్తాం

### ఆంధ్రప్రదేశ్ కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప

ఆదోని ప్రతినిధి, అక్టోబర్ 27,నంది న్యూస్ : ఆదోని మండల పరిధిలోని పెద్ద హరివాణం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని, లేని సమక్షంలో మండలం కోసం ప్రజలతో కలిసి ఉద్యమాలు ఉధ ృతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన నంది పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ మంగళవారం అధికారుల సమక్షంలో మండలాల అభిప్రాయాలు తెలపాలని అధికారులు ఆహ్వానించారని, ఆదోనిని మూడు మండలాల ప్రకటిస్తే ప్రస్తుతం ఉన్న ఆదోని మండలం, పెద్ద తుమ్ములం, పెద్ద హరివాణం గ్రామాలను మండలాలగా ప్రకటించాలని ఆయన తెలిపారు. మండలంలోని అతిపెద్ద జనాభా కలిగిన పెద్ద హరివణం గ్రామాన్ని మండలంగా ప్రకటిస్తే తమకు అన్ని విధాలుగా విద్య,వైద్యం ప్రభుత్వ సేవలు అన్ని కూడా ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇప్పటికే ఆదోని మండలానికి తమ గ్రామం 20 కిలోమీటర్ల దూరంలో ఉందని, కర్నూలు కైతే దాదాపుగా 130 కిలోమీటర్ల అవుతుందని, కావున పెద్ద హరివాణం మండలం చేస్తే చుట్టుపక్కల ఉన్న గ్రామాలను అన్ని కలుపుకొని ఒక పెద్ద మండలం గా ఏర్పాటు చేసుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించాలని ఆయన కోరారు. తమ గ్రామం మండలం గా ఏర్పాటు అయితే అన్ని విధాలుగా అభివ ృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే గ్రామంలో ఉన్న ప్రజలంతా పార్టీలకు అతీతంగా తమ గ్రామాన్ని మండలం గా ప్రకటించాలని రాష్ట్రంలో ఉన్న వివిధ శాఖ మంత్రులను కూడా కలవడం జరిగిందన్న విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా నేడు జరిగే అధికారుల సమావేశంలో కూడా పెద్ద హరివాణం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ గళం విప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకు ఆదోని నియోజకవర్గం లో ఉన్న వివిధ పార్టీ నాయకులు అందరూ కూడా తమకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజప్ప, సిద్ధ, వెంకటేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**ఎప్పటికప్పుడు పరిష్కార స్థితిని అర్జీదారుడికి తెలియజేయండి**
**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 34 అర్జీలు**
**ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి**

**ఎప్పటికప్పుడు పరిష్కార స్థితిని అర్జీదారుడికి తెలియజేయండి**
**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 34 అర్జీలు**

**కర్నూలు నంది పత్రిక....** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు అర్జీదారుడికి తెలియజేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 34 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి క ృష?, మేనేజర్ చిన్నరాముడు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓలు జునైద్, స్వర?లత, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..** 1. ఎఫ్సిఐ కాలనీ 1 నందు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని స్థానిక శివరంగ ప్రసాద్ విన్నవించారు. 2. జొహరపురం స్మశాన వాటికలకు వెళ్ళే రహదారికి సిసి రహదారి మంజూరు చేయాలని మాజీ కార్పొరేటర్ తిమోజి విన్నవించారు. 3. కల్లూరు స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు తొలగించాలని, వీధి దీపాలు మరమ్మత్తులు చేయాలని సిపిఐ పార్టీ ప్రతినిధులు శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి తదితరులు కోరారు. 4. పెద్దపాడు రోడ్డులోని పవన్‌సాయి నగర్ -2 నందు సిసి రహదారి, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికులు నవీన్ కుమార్ కోరారు. 5. రాధా %ు% రేణుక నగర్ నందు సిసి రోడ్డు నిర్మించాలని స్థానికులు శ్రావన్ కుమార్, శంకర్, తదితరులు విన్నవించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు అర్జీదారుడికి తెలియజేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 34 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి క ృష?, మేనేజర్ చిన్నరాముడు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓలు జునైద్, స్వర?లత, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 140 ఫిర్యాదులు...

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం**

**జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్ .**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 27, నంది పత్రిక:-** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 27-10-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్ ఫిర్యాదిదారుల నుంచి 140 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందరరేగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు గారు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వైద్యాన్ని దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం



**ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి**
**ఆరోగ్యశ్రీ వైద్య సేవలు యధావిధిగా కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలి - ఏఐవైఎఫ్**

**కర్నూలు నంది పత్రిక...** కూటమి పాలకుల నిర్లక్ష్యం వల్ల పేద ప్రజలకు మెరుగైన వైద్యం దూరమైందని ఏఐవైఎఫ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు అధ్యక్షత వహించగా ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న లు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి పాలకుల అసమర్థత నిర్లక్ష్యం వల్ల పేద మధ్యతరగతి ప్రజలకి ఆరోగ్య శ్రీ వైద్య సేవలు దూరమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు . రాష్ట్రవ్యాప్తంగా 2700 కోట్లు ఆరోగ్యశ్రీ నిధులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు అక్టోబర్ నెల 10వ తేదీ నుండి ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిపివేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పేదల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఎంత ఉందో అర్థం అయితుందని వారు విమర్శించారు పేద సామాన్య మధ్యతరగతి ప్రజలకి వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడతా ఉంటే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి , ముఖ్యమంత్రి పట్టించుకోకపోవడం శోచనీ యం అన్నారు రాష్ట్ర ప్రభుత్వానికి పేదల ఆరోగ్యం పట్ల ఏమా త్రం చిత్తశుద్ధి ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేసి ఆరోగ్యశ్రీ వైద్య సేవలు యధావిధిగా కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించి ఆరోగ్యశ్రీ వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించి అత్యవసర పరిస్థితుల్లో ఏ ఒక్క ప్రాణం పోయినా అది రాష్ట్ర ప్రభుత్వ హత్యగానే భావించవలసి ఉంటుందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐవై ఎఫ్ నగర నాయకులు చంటి, క ృష్ణ రవి, శివ, అఖిల్, రాజ్ కుమార్, హుస్సేన్, రసూల్, ప్రభాకర్, సూర్య మధు, శీను, బాలక ృష?, నరేష్, శివుడు, రంగన్న, సుంకన్న, గౌస్ తదితరులు పాల్గొన్నారు.




# పేదల సంక్షేమమే.. చంద్రన్న లక్ష్యం

## ఆరోగ్యమే.. మహాభాగ్యం

**మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు**



**ఆదోని ప్రతినిధి, అక్టోబర్ 27, నంది న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న పేద ప్రజల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క ృషి చేస్తున్నారని ఆదోని టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అన్నారు. సోమవారం ఉదయం నియోజకవర్గం లో సీఎం రిలీఫ్ ఫండ్ కింద 16 మంది లబ్ధిదారులకు 7లక్షల 77 వేల రూపాయల చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, పేద ప్రజల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ఎంతో గాను ఉపయోగపడుతుందని, పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే దాదాపు నియోజకవర్గం లో 200 మంది లబ్ధిదారులకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఇంకా వందమంది దాకా పెండింగ్లో ఉన్నాయని అవి కూడా త్వరలోనే లబ్ధిదారులకు అందిస్తామని, కావున నియోజకవర్గంలో ఉన్న ప్రజలు ఆసుపత్రిలో చూపించుకున్న బిల్లులన్నీ కూడా తీసుకువస్తే అలాంటి వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. పేద ప్రజల కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, బసాపురం రామస్వామి, మండల టిడిపి అధ్యక్షులు శివప్ప, నెట్టేకల్ టిడిపి నాయకులు మహేష్ యాదవ్, తెలుగు యువత నాయకులు దొడ్డనకేరి వీరేంద్ర, గనేకల్ విరుపాక్షి, గొల్ల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులకు ఘన నివాళి

**బనగానపల్లె పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం**

**రక్త దానం చేసిన కోవెలకుంట్ల పోలీసులు**

**బనగానపల్లె అక్టోబరు 27 నందిపత్రిక** పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ బనగానపల్లె, కోవెలకుంట్ల పోలీసుస్టేషన్ల అధికారులు పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు లు అర్పించారు. అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం బనగానపల్లె పోలీస్ స్టేషన్ లో పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు,వాటి పనితీరు, పరికరాలు, సాంకేతిక సాధనలను గురించి సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ దుగ్గిరెడ్డి, ఎస్ఐ కల్పన లు విద్యార్థులకు వివరించారు. అనంతరంవిద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కోవెలకుంట్లలో సీఐ హనుమంత నాయక్ ఆధ్వరములో అమరవీరులకు ఘనంగా నివాళులార్పించే కార్యక్రమం చేపట్టారు. ఎసై మల్లికార్జునరెడ్డి, పోలీసు కాన్స్టేబుల్స్ ఆళ్లగడ్డకు వెళ్లి రక్తదానం చేశారు. స్థానిక యువకులచే రక్తదానం చేయించారు.బనగానపల్లె లో సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పోలీసు అమరులను స్మరించుకోవడంతో పాటు సమాజంలో పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పోలీసుల విధులు,వారు వాడే ఆయుధాలు, పరికరాలు, బాధ్యతలు, శాంతిభద్ర నిర్వహణ తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని, క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు అందరూ పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. ప్రదర్శనలో ఉంచిన ఆయుధాలు ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాలో పోలీసులు 9 ఎం ఎం పిస్టల్, 303 రైఫిల్, ఫైబర్ లాఠీ, హెల్మెట్ స్టోన్ గార్డ్, బాడీ ప్రొటెక్టోర్, పోలీసు వయర్ లెస్ కమ్యూనికేషన్, మొదలగు పరికరాలు అవి పనిచేయు విధానం గురించి పోలీసులు విద్యార్థులకు, వివరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు రూపొందించిన శక్తి యాప్ వాటి ప్రయోజనాల గురించి మరియు సమాజంలో జరుగుతున్న వివిధ రకాల నేరాలు ముఖ్యంగా మహిళలు చిన్నపిల్లలపై జరిగే నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలని మహిళా ఎస్ఐఐ కల్పన వారి సిబ్బంది వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది మరియు బనగానపల్లె పట్టణంలోని అన్ని జూనియర్ కళాశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు..





# తుఫాను హెచ్చరికలకు రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- హార్టికల్చర్ ఆఫీసర్ కె చందన**



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని ఎదురుపాడు గ్రామం నందు ఆయిల్ పామ్ ,ఉల్లి పంటలను హార్టికల్చర్ ఆఫీసర్ కె చందన పరిశీలించారు. రైతులందరూ మోంథా తుఫాన్ హెచ్చరికను గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మురుగు నీటిని బయటకు పంపాలి.ఉల్లిలో ఆకుమచ్చ తెగులు నివారణకు మాన్కోజెబ్ 2.5 గ్రా. లేదా క్లోరోథలోనిల్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.తుఫాన్ హెచ్చరిక ఆధారంగా తుఫాన్ రాక ముందే వీలైనంత తొందరగా గడ్డలను కోసుకోవాలి. వర్షం ఆగిన వెంటనే గడ్డలను కోయరాదు/పీకరాదు.గడ్డలను పీకిన తరువాత 1 గ్రా. థయోఫానేట్ మిథైల్ లేదా 1 గ్రా. కార్బండిజమ్ లేదా 1 మీ.లీ ప్రోపికోనజోల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసి నిల్వలో గడ్డ కుళ ్ళను నివారించవచ్చు. ఇతర పంటలలో కూడా అధికారుల సలహాలను ఉపయోగించుకొని తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈ ఓ కిషోర్, వి ఏహ ఏ విజయ్, పతాంజలి కంపెనీ సిబ్బంది మధు, ప్రసాద్ మరియు రైతులు పాల్గొన్నారు.

# పసుపు పంటలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



**పాములపాడు అక్టోబర్ 27 (నంది పత్రిక)** -:పాములపాడు మండలం బానకచర్ల గ్రామం నందు పసుపు పంటను హార్టికల్చర్ ఆఫీసర్ కె చందన పరిశీలించారు. రైతులందరూ మోంథా తుఫాన్ హెచ్చరికను గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మురుగు నీటిని బయటకు పంపాలి. పసుపులో ఆకుమచ్చ తెగులు నివారణకు కార్బెండజిమ్ 1 గ్రా లేదా మాన్కోజెబ్ 2.5 గ్రా. లేదా క్లోరోథలోనిల్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. దుంపలలో కుళ్ళు రోగం రాకుండా రిడోమిల్ గోల్డ్ 1 ఎమ్మెల్ ఒక లీటర్ నీటికి చొప్పున మొక్కల మొదళ్ళలో పోయాలి. ఇతర పంటలలో కూడా అధికారుల సలహాలను ఉపయోగించుకొని తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ కిషోర్, పతాంజలి కంపెనీ సిబ్బంది మధు, ప్రసాద్ మరియు రైతులు పాల్గొన్నారు.

# మద్దిలేటి స్వామి ఆలయంలో బహిరంగ వేలాలు.

**-ఉప కమిషనర్ ఆలయ ఈఓ రామాంజనేయులు.**





**బేతంచెర్ల అక్టోబర్ 27 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిదిలో వెలసిన శ్రీ మద్దిలేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో, వివిధ రకాల షాపులకు మరియు లీజులకు 28/10/2025 మంగళ వారం ఉదయం 10 గంటలకుబహిరంగ వేలము పాట నిర్వహించడం జరుగునని ఉపకమిషనర్ %ు% శ్రీ మద్దలేటి స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు సోమవారం ప్రకటన ద్వారా తెలియజేశారు. పూర్తి వివరములకు ఆలయ పని వేళల్లో దేవాలయం కార్యాలయం ను సంప్రదించ గలరని తెలిపారు.

## వాహనాలకు స్టార్ రేటింగ్...

దేశంలో వాయు కాలుష్యాన్ని, దానివల్ల కలిగే ఆరోగ్య సమస్యలను తగ్గించేందుకు వాహనాలకు స్టార్ రేటింగ్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశం పూర్తిగా ప్రభుత్వ పరిధిలోనిదని, ఇది విధానపరమైన నిర?యం కాబట్టి తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...

**కర్నూలు జిల్లా ఎస్పీ**
**విక్రాంత్ పాటిల్ ఐపియస్**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 135 ఫిర్యాదులు.**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.**



కర్నూలు నంది పత్రిక.... కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 135 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...** 1) కర్నూలులో విఆర్ ఓ ఉద్యోగం ఇప్పిస్తామని గోనెగండ్లకు చెందిన విశ్వనాథ్ రూ. 4 లక్షలు తీసుకొని మోసం చేశాడని ఉద్యోగం ఇప్పించలేదు, డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని కర్నూలు, స్టాంటన్ పురం కు చెందిన రాచపూడి మనోజ్ ఫిర్యాదు చేశారు. 2) నంద్యాలలో అగ్రి కల్చర్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఆకుల సురేంద్ర రూ. 3 లక్షల 10 వేలు తీసుకోని మోసం చేశాడని నందవరం మండలం, ముగతి గ్రామానికి చెందిన ఈడిగ భారతి ఫిర్యాదు చేశారు. 3) డబ్బులు ఇవ్వలేదు, కానీ డబ్బులు ఇచ్చిన్నట్లు రూ. 30 లక్షల కు ఇంటిని మార్ట్ గేజ్ డీడ్ డాక్యుమెంట్లు తయారు చేసి మోసాలకు పాల్పడుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, శరీన్ నగర్ కు చెందిన మరియమ్మ ఫిర్యాదు చేశారు. 4) పొలంలోనికి రానివ్వకుండా దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మిగనూరు మండలం , గార్లదిన్నె గ్రామానికి చెందిన ఆనంద్ ఫిర్యాదు చేశారు. 5) కెవి సుబ్బారెడ్డి కళాశాల %--% అశోక ఇంజనీరింగ్ కళాశాల కు ఎదురుగా రైల్వే ట్రాక్ అవతల కొందరు ఆకతాయిలు మా పొలంలో చెట్ల కింద మద్యం సేవించి తర్వాత మద్యం సేవించిన ఖాళీ సీసాలను పొలంలో అక్కడే పడేస్తూ, పొలం పనులకు వచ్చిన కూలీలను బెదిరిస్తున్నారని కల్లూరు మండలం, పెద్దటేకూరు గ్రామానికి చెందిన ఎర్రమల ఫిర్యాదు చేశారు. 7) నా చిన్న కుమారుడు, కోడలు ఆస్తి గురించి గొడవలు పడి వ ృద్ధాప్యంలో నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూల్ సంజీవగాంధీ నగర్ కు చెందిన రాములమ్మ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్ర మంలో అడిషనల్ ఎస్పీఅడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐ లు పాల్గొన్నారు.

## అధిక వర్షాలతో మొక్క జొన్న ప్రత్తి పంటలలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు.

### మండల వ్యవసాయ అధికారి విజయ కుమార్ రెడ్డి.



బేతంచెర్ల అక్టోబర్ 27 ( నందిపత్రిక ). మొక్క జొన్న పంట పూత, పిందె ఏర్పడే దశలో ఉన్నప్పుడు తీసుకొన వలసిన జాగ్రత్తలు గురించి బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి విజయ కుమార్ రెడ్డి పలు సూచనలు తెలియజేశారు.మొక్క జొన్న పొలంలో రెండు రోజులకు మించి నీరు నిలిస్తే పంట నష్టం తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. ఎట్టి పరిస్థితితులలో నిలిచిపోయిన నీటిని తీసివేయాలన్నారు. నిలిచిన నీటిని తీసివేసిన తర్వాత పంటపై రెండు శాతం యరియా లేదా ఒక శాతం పొటాషియం నైట్రేట్ ను పిచికారి చేయడం వల్ల పంట త్వరగా కోలుకుంటుందని తెలిపారు. నీటి ముంపు వాతావరణంలో అధిక తేమ కారణంగా మొక్క కాండం కుళ్ళు లేదా వేరుకుళ్ళు తెగులు, గింజ బూజు తెగులు రావడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈ తెగుళ్ల నివారణకు కార్బండిజం 2 లేక 3 గ్రాములు ఒక లీటర్ నీటి చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. అవకాశాన్ని బట్టి డ్రోన్ల సహాయంతో ఎక్కువ విస్తీర?ంలో పిచికారి చేయ వచ్చని తెలిపారు. అలాగే ప్రస్తుత ప్రత్తిపంట వేర్వేరు ప్రాంతాలలో మొదటి, రెండవ తీత దశల్లో ఉన్నందువల్ల, పత్తి పైరులో నిలిచిన నీటిని తొలగించి, ఎకరానికి 25- 30 కిలోల యూరియా మరియు 10-15 కిలోల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ అదనంగా వేయాలి. పూత, పిందె, కాయ రాలుట నివారణకు నాప్తలిన్ ఆసిటిక్ యాసిడ్ ఒక మిల్లి లీటర్ ను 4 లీటర్ల నీటితో కలుపుకొని ఒకటి లేదా రెండు సార్లు 10-15 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి. అధిక వర్షాల వల్ల పత్తిపైరులో మెగ్నీషియం లోపం వల్ల ఆకులు ఎర్ర బారి ఎండిపోయి రాలిపోతాయి. వీటి నివారణకు మెగ్నీషియం సలేఫేట్ లీటర్ నీటికి 10 గ్రాముల చొప్పున కలిపి 7 నుంచి 10 రోజుల వ్యవధిలో పైరుపై పిచికారి చేయాలి. పత్తిలో కాయ కుళ్ళు తెగులు మరియు ఆకుపచ్చ తెగులు నివారించ దానికి 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోట్రైడ్ ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. రైతులు సామూహికంగా ఎకరానికి 10 నుండి 15 లింగాకర్షణ బుట్టలను పెట్టి గులాబి రంగు తల్లి రెక్కల పురుగులను మాస్ ట్రాపింగ్ చేసి పురుగు నివారణా చర్యలు చేపట్టాలి.గులాబీరంగు ఉధ ృతినిబట్టి క్లోరి పైరి ఫాస్ 2.5 మిల్లీ లీటర్లు లేదా క్వినాల్ ఫాస్ 2.0 మిల్లీ లీటర్లు లేదా ప్రొఫనో ఫాస్ 2.0 మిల్లి లీటర్లు ఒక లీటరు నీటితో కలిపి పిచికారి చేయాలి.పంట విత్తి నూరు రోజులు దాటి నట్లయితే ల్యాండా సైహాలో త్రిన్ 1 మిల్లి లీటర్ ఒక లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలని సోమవారం ప్రకటన ద్వారా తెలియ జేశారు.

# పోరాట ఫలితంగానే వి ఓ ఏ ల కాల పరిమితి చట్టం రద్దు...





**వి ఓ ఏ ల అక్రమ తొలగింపులు ఆపాలి..**
**పొదుపు మహిళల ఉత్పత్తులకు మార్కెట్ చూపించాలి..**
**వి ఓ ఏ ల ఉపాధిని దెబ్బతీస్తే ఉద్యమాలు తప్పవ్..**
**వి ఓ ఏ ల సంఘం 5 వ మహాసభల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ధనలక్ష్మి..**

నంద్యాల, బ్యూరో అక్టోబర్ 27, నంది పత్రిక:- వి ఓ ఏ ల పోరాట ఫలితంగానే 3 సంవత్సరం ల కాల పరిమితిని కూటమి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. వి ఓ లపై రాజకీయజోక్యం పెరిగిపోతుందని ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ వి ఓ ఏ లను తొలగిస్తుందని ఏపీ వి ఓ ఏ ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి అన్నారు.వి ఓ ఏ ల జీవన ప్రమాణాలు మెరుగు పడాలంటే కనీస వేతనాలు 26 వేలకు పెంచాలని, హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలనీ ఆమె డిమాండ్ చేశారు. ఏపీ వి ఓ ఏ ఉద్యోగుల సంఘం 5 వ రాష్ట్ర మహాసభలు సోమవారం నంద్యాల జిల్లా కేంద్రం లోని జేకే ఫంక్షన్ హాల్ లో ఉత్సాహం భరితంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవానికి ముందు వి ఓ ఏ ల సీనియర్ నాయకురాలు ఏ నిర్మలమ్మ జెండాను ఆవిష్కరించారు.మహాసభలకు అధ్యక్ష వర్గంగా సి హెచ్ రూపదేవి, పి. మహేష్, క ృష?మ్మ, శ్రీదేవి లు వ్యవహారించారు. అనంతరం జరిగిన ప్రారంభోత్సవ సభలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఏ. నాగరాజు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వం రంగ సంస్థలను వేగవంతంగా ప్రయివేటీకరణ వైపు తీసుకెళ్తున్నారన్నారు. కూటమి నాయకులు స్కీమ్ వర్కర్ల పై కత్తి కట్టారని, తొలగింపులే ప్రధాన అజెండగా పెట్టుకొని గ్రామాల్లో వి ఓ ఏ లను తొలగిస్తున్నారన్నారు.కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చుతూ కార్మిక, ఉద్యోగ వర్గాలను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని ఆయన ఘాటు వాఖ్యలు చేశారు. 2023 లో కార్మిక చట్టాల సవరణ పేరు మీద పార్లమెంటులో బిల్లు పెడితే రాష్టంలోని టీడీపీ వైసీపీ పార్టీలు పోటీ పడి మోడీకి అనుకూలంగా ఓటు వేశారన్నారు.అనంతరం వి ఓ ఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ధనలక్ష్మి మాట్లాడుతూ వి ఓ ఏ లపైన రాజకీయ వేధింపులు పెరిగి పోతున్నాయని, ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీకి చెందిన రాజకీయ నాయకులు వి ఓ ఏ ను అన్యాయంగా తొలగిస్తున్నారన్నారు.వి ఓ ఏ లను తొలగించాలంటే గ్రామ ఐక్య సంఘాల తీర్మానం లేకుండా, పొదుపు గ్రూపులను తమ గుప్పెట్లో పెట్టుకొని గ్రామ స్థాయి నాయకులు ఇస్తాను సారంగా తొలగింపులకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. 25 ఏళ్లుగా పని చేస్తున్న వి ఓ ఏ లకు నేటికీ కనీస వేతనాలను పెంచకపోవడం శోచనీయమని, చట్టభద్ద మైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వాలను వేతనాలు పెంచాలని అడిగితే ప్రభుత్వం ఉద్యోగులు కాదని దాటావేస్తున్నారని, ప్రభుత్వ సభలకు మాత్రం జనాన్ని కదిలించడం కోసం వి ఓ ఏ లు అవసరం వస్తుందా అని ఆమె ప్రశ్నించారు.రెగ్యులర్ గా వి ఓ ఏ లకు 4 నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే ఎలా వారి కుటుంబాలు గడుస్తాయని ప్రశ్నించారు. మహిళా సాధికారత పేరుతో లక్షల రూపాయలు లోన్లు ఇస్తున్నట్లు పేపర్ ప్రకటనలు తప్ప ఆచరణలో నామ మాత్రపు రుణాలు ఇస్తున్నారని,పొదుపు మహిళలకు లబ్ధి చేకూరడం లేదన్నారు. పొదుపు మహిళల ఆర్థికభివ ృద్ధి సాధించడంలో ప్రభుత్వం ద ృష్టి పెట్టడం లేదని ల్యాండ్ పులింగ్ పేరుతో పేదల భూములు లాక్కుంటున్నారన్నారు. మహిళా సరికారత పేపర్ ప్రకటనలకే పరిమితం అయింది తప్ప ఆచరణలో లేదన్నారు. మహిళలు ఉత్పత్తి చేసిన వస్తువులకు అమ్ముకోవడానికి మార్కెట్ చూపించాలని అప్పుడే మహిళా సాధికారత సాధ్యమౌతుందన్నారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయడంలో పాలకులు నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు.

ఒక కుటుంబం ఆరోగ్యాంగా ఉండాలంటే కనీస వేతనం 26 వేలు ఉండాలని నివేదికలు చెపుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. నూటికి 80 శాతం ప్రజలు పేదరికంలో బ్రతుకుతున్నారని, అనేక మంది ఆకలితో చనిపోతున్నరన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలంటే ఆ కుటుంబాలకు కనీస వేతనాలను పెంచాలన్నారు. వి ఓ లను తొలగించడానికి అధికార పార్టీ నాయకులు పోటీ పడి తొలగిస్తున్నారని,వైజాగ్, అనకాపల్లి జిల్లాలు మినహా అన్ని జిల్లాల్లో తొలగిస్తున్నారన్నారని ఆమె తెలిపారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అపార్టీల నాయకులు స్కీమ్ వర్కర్ల పోస్టులను వేలం వేస్తున్నారని, అక్రమ తొలగింపులపై తిరగబడాలని అప్పుడే మన ఉద్యోగాన్ని కాపాడుకోగలమని ఆమె మహాసభ లో పిలుపునిచ్చారు.వి ఓ ఏలు తమ ఉపాధిని కాపాడికోవాలని,ఐక్యంగా ఉంటేనే ఉపాధిఅవకాశాలు కాపాడుకోగలరని ఆమె అన్నారు.మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి దయ రమాదేవి, సీఐటీయూ నంద్యాల జిల్లా అధ్యక్షులు వి ఏసు రత్నం, వి ఓ ఏ ల సంఘం జిల్లా కార్యదర్శి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మనోబంధు ఫౌండేషన్ పత్రికను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ మరియు జాయింట్ కలెక్టర్





నంద్యాల, బ్యూరో/క్రైం అక్టోబర్ 27, నంది పత్రిక:- సమాజ సేవా కార్యక్రమాలు ఎంతో గొప్పవైనవని ఇలాంటి మంచి కార్యక్రమాలకు ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ లు అన్నారు. సోమవారం జిల్లా ఎస్పి, జాయింట్ కలెక్టర్ కార్యాలయాల్లో మనోబంధు ఫౌండేషన్ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ "సమాజ సేవా కార్యక్రమాలు ఎంతో గొప్పవైనవి. ఇలాంటి మంచి కార్యక్రమాలకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ మనోబంధు ఫౌండేషన్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా, అలాగే తెలంగాణ ప్రాంతంలో కూడా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీతో కలిసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. దేశవ్యాప్తంగా రోడ్ల వెంట, పట్టణాల్లో నిరాధారంగా తిరుగుతున్న మానసిక రోగులను గుర్తించి వారికి సరైన వైద్యసహాయం, పౌష్టికాహారం, యోగా శిక్షణ, పునరావాస సేవలు అందించడం మనోబంధు ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ విధంగా వారు కోలుకున్న తర్వాత, వారిని వారి కుటుంబ సభ్యుల వద్దకు లేదా గుర్తింపు పొందిన వసతిగ ృహాలలో చేర్చడం ఫౌండేషన్ ధ్యేయమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి నాగేశ్వరరావు, మేనేజింగ్ కమిటీ సభ్యుడు ఉస్మాన్ భాష, మనోబంధు ఫౌండేషన్ రాయలసీమ రీజనల్ డైరెక్టర్ సమ్మిరెడ్డి క ృషా?రెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## పంట కాలువ ఆక్రమణలపై వామ పక్షాల ఆందోళన తో దిగొచ్చిన రెవెన్యూ.



పోరుమామిళ్ల, అక్టోబర్ 27 (నంది పత్రిక ): పోరుమామిళ్ల రంగసముద్రంపంచా యతీలోపంట కాలువల అక్రమణల పై వామపక్షణాలు చేసిన ఆందోళన తో రెవెన్యూ అధికారులు దిగొచ్చి జేసిబిలతో పంటకాలువలు ఎట్టకేల కు తీశారనిసిపిఐ ఏరియా కార్యద ర్శి పిడుగు మస్తాన్, మండల కార్య దర్శి రవికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరిపోగు రవి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కేశవ లు పేర్కొన్నారు. వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోరు మామిళ్ల ,రంగసముద్రం పంచాయ తీ లలో ఇటీవల పంటకాలువలు ఆక్రమణకు గురికావడంతో ఎక్కడి కక్కడ కార్యాలయాలు,ఆర్టీసీబస్టాం డ్, రోడ్లు జలదిగ్బంధం కుగురయ్యా యన్నారు.రంగసముద్రం పంచాయ తీ లో993 సర్వేనెంబర్ లో పంటకా లువ ఆక్రమణ కు గురైందని గతం లో అనేకసార్లు ఆందోళనచేయడం జరిగిందన్నారు. దీంతో ఎట్టకేలకు , రెవెన్యూ అధికారులు స్పందించి పంట కాలువ 993 సర్వే నెంబర్ లోని కాలువ జెసిబి లతో తీయడం జరిగిందన్నారు.కానీరెవెన్యూఅధికా రులు ఆర్టీసీ బస్టాండ్ లోని ప్రధాన కాలువ సర్వేనెంబర్1129,వెంకటే శ్వర స్వామి గుడి ఎదురుగా సర్వే నెంబర్ 1132 పంట కాలువఆక్రమ ణలు తొలగి స్తే కొంతవరకైనా పట్ట ణ ప్రజలకు వర్షాలు వల్ల వచ్చే నీరు నిలబడకుండా వెళ్లడం జరుగుతుం దన్నారు.పంటకాలువలఆక్రమణలు పై రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, అందరూ సమిష్టిగా క ృషి తో అన్ని పంట కాలువల ఆక్రమణ లు తొలగించాలని కోరారు. సకాలంలో స్పందించిన అధికారుల కువామపక్ష పార్టీలతరుపునప్రత్యేక ధన్యవాదాలుతెలిపారుకార్యక్రమంలో పిరయ్య,స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# పోలీసు (ఓపెన్ హౌస్) ఆయుధాల ప్రదర్శనను పరిశీలించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్దులు అవగాహన కల్గి ఉండటం మంచిది... జిల్లా ఎస్పీ.**
**పోలీసులు నిత్యం వినియోగించే ఆయుధాల పై విద్యార్థులకు అవగాహన.**

కర్నూలు నంది పత్రిక..... పోలీసు విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కల్గి ఉండటం మంచిదని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ప్రతీ ఏటా అమరవీరుల పోలీసులను స్మరించుకుంటూ నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ ఒపెన్ హౌస్ కార్యక్రమాన్ని పరిశీలించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ...ఈ కార్యక్రమం ముఖ్యంగా ప్రజల్లో పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంపొందించడం, పోలీసుల కష్టసాధ్యమైన విధులను వివరించడమే లక్ష్యంగా నిర్వహించామన్నారు. పోలీసులు తమ నిత్య జీవితంలో ఎదుర్కొనే సవాళ్లను మరియు వారు ఉపయోగించే ఆయుధాలను నేరుగా చూడగలిగే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కల్పించామన్నారు.ప్రతీ విభాగం తీరుపై అవగాహన కలిగించడం ద్వారా విద్యార్థుల్లో సమాజ సేవ పట్ల ఆసక్తి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశామన్నారు.విద్యార్థులకు ఎఆర్ సిబ్బంది ఆయుధాల వివరాలను తెలియజేస్తున్నారన్నారు.ఆయుధాల వినియోగ విధానాలు, ఎలాంటి సందరరేలో ఎలాంటి ఆయుధం వాడవలసి ఉంటుందో, ఆ ఆయుధం ఎలా పనిచేస్తుందో సిబ్బంది తెలియజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్ , ఆర్ ఐలు పోతలరాజు, జావేద్ , నారాయణ, ఆర్ ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది , కర్నూలు నగరంలోని మాంటిస్సోరి స్కూల్ , శ్రీలక్ష్మీ స్కూల్, శ్రీ చైతన్య స్కూల్ విద్యాసంస్థలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు.





## రాష్ట్ర కార్యదర్శిని కలిసిన భారత కమ్యూనిస్టు పార్టీ



బేతంచెర్ల. బేతంచెర్ల అక్టోబర్ 27 ( నందిపత్రిక). భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య నంద్యాల జిల్లాకు మొదటిసారిగా విచ్చేసిన సందరరేగా అభినందన సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్యని కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపిన బేతంచెర్ల సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి భార్గవ్ యన్నా, మండల సహాయ కార్యదర్శి తాలూకా తిరుమలేష్ తదితర సిపిఐ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్.



**పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాలు, సాధనాలు, సాంకేతిక ఉపకరణాలతో పాటు సైబర్ క్రైమ్,శక్తి యాప్ ల గురించి విద్యార్థులకు వివరించిన పోలీసు అధికారులు...**

**పోలీస్ జాగిలం హాని విన్యాసాలు అద్భుతం ...**

**నంద్యాల క్రైం, అక్టోబర్ 27, నంది పత్రిక:-** పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, బాధ్యతలు తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుందని జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ అన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ పోలీసు ఆయుధాల ప్రదర్శన (ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్) ను ప్రారంభించారు. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ రాగానే పోలీసు జాగిలం హాని హ్యాండ్లర్ నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, వాటి పనితీరు, పరికరాలు, సాంకేతిక సాధనలను గురించి ఎస్పీ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరులను స్మరించుకోవడంతో పాటు సమాజంలో పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, పరికరాలు, బాధ్యతలు, శాంతిభద్ర నిర్వహణ తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని, క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు అందరూ పోలీస్ శాఖకు సహకరించాలన్నారు.

**ప్రదర్శనలో ఉంచిన ఆయుధాలు....** ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాలో పోలీసులు వాడే 410 డీపీ మస్కట్,7.62 మి మి బోల్ట్ యాక్షన్ రైఫెల్,7.62 మి మి ఎస్ ఎల్ ఆర్, 7.62 మిమి ఏకే 47 రైఫెల్ 9 మిమి కార్బన్ ,9 మి మి పిస్టల్ వి.ఎల్ పిస్టల్ 16 మిమి పి పి టీ ,ఫెడరల్ గ్యాస్ గన్, టియర్ స్మోక్ గ్రనేడ్స్ ,టియర్ స్మోక్ షెల్ , 303 రఫీల్, 380 రివాల్వర్,ఫైబర్ లాఠీ ,హెల్మెట్ స్టోన్ గార్డ్,బాడీ ప్రొటెక్టోర్,పోలీసు వయర్ లెస్ కమ్యూనికేషన్,హాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టోర్ ,డీప్ సర్చ్ మెటల్ డిటెక్టోర్ డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టోర్ మొదలగు పరికరాలు అవి పనిచేయు విధానం గురించి పోలీసులు విద్యార్థులకు, వివరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన శక్తి యాప్ వాటి ప్రయోజనాల గురించి మరియు సమాజంలో జరుగుతున్న వివిధ రకాల నేరాలు



ముఖ్యంగా మహిళలు చిన్నపిల్లలపై జరిగే నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలని మహిళా ఇన్స్పెక్టర్లు గౌతమి గారు జయరాం వారి సిబ్బంది వివరించారు. సైబర్ క్రైమ్ నేరగాళ్ల చేతిలో పడకుండా ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో విద్యార్థులకు తెలియజేస్తూ మీరు విన్న వాటిని మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని సైబర్ క్రైమ్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

**అబ్బురపరిచిన పోలీస్ జాగిలం హానీ విన్యాసాలు** విన్యాసాలులో భాగంగా ముందుగా జిల్లా ఎస్పీ గారికి పోలీసు జాగిలం హాని మరియు హ్యాండ్లర్ గౌరవ వందనం చేశారు అనంతరం జాగిలం పేలుడు పదార్థాలు ఉంచిన బాక్సులను గుర్తించాయి.

అంతేకాక పోలీసు జాగిలాలు పేలుడు పదార్థాలు హత్యలు, దొంగతనాలు జరిగిన సందరాలేలో నిందితులను గుర్తించడం కోసం జాగిలాలు విధులు నిర్వహిస్తాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ యుగంధర్ బాబు ఆర్ ఐ లు బాబు , మంజునాథ్ ,సురేశ్ బాబు, ఆర్ఎస్ ఐ లు పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నవోదయం 2.0 ద్వారా కర్నూలు జిల్లాను సారా రహిత జిల్లాగా కర్నూలు

**నాటు సారా తయారీ మానిన కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనోపాధుల కల్పన - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**





**కర్నూలు నంది పత్రిక....**నవోదయం 2.0 ద్వారా కర్నూలు జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయం 2.0 లో భాగంగా కర్నూలు నగరం బంగారు పేట కు చెందిన నాటు సారా తయారీని మానుకున్న కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనోపాధుల కల్పన లో భాగంగా ఆటోలను, రూ.20 లక్షల రుణాల కు సంబంధించిన మెగా చెక్ ను జిల్లా కలెక్టర్ అందచేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...కర్నూలు జిల్లాలో మొత్తం 110 నాటు సారా కేంద్రాలను ఎక్సైజ్ శాఖ గుర్తించిందని, వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నాటు సారా వ ృత్తిని మానుకున్న కుటుంబాలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించి స్థిరమైన జీవనోపాధి కల్పించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు.. కర్నూలు నగరంలోని బంగారు పేట ప్రాంతంలో నాటు సారా వ ృత్తిపై ఆధారపడి ఉన్న కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు. ఇందులో భాగంగా 10 మంది లబ్ధిదారులకు రూ.20 లక్షల విలువ గల ఆటో లు, చెక్ లను అందచేశామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని, గౌరవప్రదమైన జీవనోపాధి దిశగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎక్సైజ్ శ్రీదేవి, అసిస్టెంట్ కమిషనర్ హనుమంత రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామక ృషా? రెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్, మెప్మా పిడి జి. శ్రీనివాసులు, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ శ ృతి, ఎల్డిఎం రామచంద్రరావు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలలోని ప్రజలను తరలించేందుకు 82 తుఫాన్ సహాయ కేంద్రాలు గుర్తించాము

**ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి కాంతిలాల్ దండే**

**ఏలూరు, అక్టోబర్, 27 :** 'మొంథా' పెను తుఫాన్ ఈనెల 28వ తేదీ రాత్రిలోగా మచిలీపట్టణం- కళింగపట్నం మధ్య తీరం దాటవచ్చని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని, ఆ సమయంలో తీవ్రమైన వేగంతో గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి మరియు తుఫాన్ పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లో జిల్లా యంత్రాంగం తీసుకున్న తుఫాన్ ముందస్తు జాగ్రత్త చర్యలను పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ లతో కలిసి తెలియజేసారు. ఈ సందరరేగా కాంతిలాల్ దండే మాట్లాడుతూ తుఫాన్ కారణంగా జిల్లాలో ఎటువంటి నష్టం కలగకుండా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకున్నదన్నారు. ముంపు ప్రాంతాలలోని ప్రజలను తరలించేందుకు 82 తుఫాన్ సహాయక కేంద్రాలను గుర్తించడం జరిగిందని, వాటిలో కలిదిండి లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి 42 కుటుంబాలను తరలించడం జరిగిందన్నారు. జిల్లాలో 301 మైనర్ ఇరిగేషన్ చెరువులు సమస్యాత్మకమైనవిగా గుర్తించడం జరిగిందని, వాటిలో 129 మైనర్ ఇరిగేషన్ చెరువులు ప్రమాదకరమైనవిగా గుర్తించడం జరిగిందన్నారు. వీటి వద్ద సిబ్బందిని ఏర్పాటుచేసి, ప్రమాదానికి మించి నీటి ప్రవాహం వస్తే గండి కోట్లే చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. తుఫాన్ సమయంలో పెనుగాలులు వీచే అవకాశం ఉన్న ద ృష్ట్యా జిలాల్లో 763 హోర్డింగ్లు తొలగించడం జరిగిందన్నారు. తుఫాన్ ముంపు గ్రామాలలో 100 మంది గజఈతగాళ్లను సిద్ధం చేశామని, 123 మంది గర్భిణీలను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. 11 లంక గ్రామంలో ప్రజలకు నిత్యావసర సరుకులు, ఆహార ధాన్యాలు అందించాలని అధికారులను ఆదేశించామన్నారు. కల్వర్టులు, కాజ్ వే ల వద్ద రెవిన్యూ, పోలీస్ సిబ్బందిని పహారా ఉంచామన్నారు. తుఫాన్ సమయంలో చెట్లు కూలిపోయిన కారణంగా రవాణా వ్యవస్థకు ఎటువంటి ఇబ్బందిలేకుండా ఉండేలా చెట్లు తొలగించేందుకు చెట్లు కట్ చేసే యంత్రాలు, జెసిబి లు సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిలాల్లో శిధిలావస్థలో ఉన్న భవనాలు, పూరిళ్లు 7279 గా గుర్తించడం జరిగిందని, వాటిలో ప్రజలను తుఫాన్ ప్రమాదం తగ్గే వరకు వారి బంధువుల ఇళ్లకు గాని, లేదా ప్రభుత్వం ఏర్పాటుచేసిన సహాయక కేంద్రాలకు రావలసిందిగా కోరడం జరిగిందన్నారు. ఉప్పుటేరు బ్యాక్ వాటర్ కారణంగా ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నదన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ 'మొంథా' పెను తుఫాన్ ప్రభావంతో



మంగళవారం జిల్లాలోని 13 మండలంలో పెనుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. జిల్లాలోని 14 మండలాల్లో హై అలెర్ట్ ప్రకటించడం జరిగిందన్నారు. తుఫాన్ సమయంలో గాలితీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉండడంతో జిల్లాలోని 763 హోర్డింగ్స్ ను తొలగించడం జరిగిందన్నారు. తుఫాన్ సమయంలో ప్రజలెవ్వరూ నదులు, చెరువులు ఈతకు వెళ్లవద్దని, బయటకు రావద్దని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. తుఫాన్ సమయంలో దెబ్బతిన్న విద్యుత్ పనుల పునరుద్ధరణకు గాను 2 వేల విద్యుత్ స్థంబాలు, 500 ట్రాన్స్ఫార్మర్లు, 1200 మంది విద్యుత్ సిబ్బందిని అత్యవసర సేవల నిమిత్తం సిద్ధం చేయడం జరిగిందన్నారు. తుఫాన్ సహాయక చర్యలకు గాను 59 జేసీబీలు, 37 చెట్లు కట్ చేసే యంత్రాలతోపాటు ఎస్డీఆర్ఎఫ్ బ ృందం ను సిద్ధం చేయడం జరిగిందన్నారు. తుఫాన్ గాలి తీవ్రత, భారీ వర్షాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున తుఫాన్ సమయంలో అత్యవసరం అయితే తప్ప ప్రజలెవ్వరూ బయటకు రావద్దని, జిల్లా యంత్రాంగంతో సహకరించాలని కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు.

# వరద ప్రభావిత జిల్లాలకు అవసరమైన మ్యాన్ పవర్, మెటీరియల్ పంపేందుకు సిద్ధంగా ఉండాలి

**మొంథా తుఫాన్ వస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు, నంది పత్రిక.....**వరద ప్రభావిత జిల్లాలకు అవసరమైన మ్యాన్ పవర్, మెటీరియల్ పంపేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లా తో పాటు నెల్లూరు, తిరుపతి జిల్లాలకు అవసరమైనపుడు వివిధ శాఖలకు సంబంధించి మెన్ మరియు మెటీరియల్ ను పంపించేందుకు తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు..ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో ఈరోజు ఒక మోస్తరుగా , రేపు, ఎల్లుండి భారీగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయన్నారు...ఈ నేపథ్యంలో జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వరద ప్రభావిత జిల్లాలైన నెల్లూరు, తిరుపతి జిల్లాలకు అవసరమైన సమయంలో మెన్ మరియు మెటీరియల్ పంపేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ ఎస్ఈ లను ఆదేశించారు... విద్యుత్ శాఖ కు సంబంధించి పోల్స్, మ్యాన్ పవర్, ఎలక్ట్రిక్ మెటీరియల్ పంపేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ విద్యుత్ శాఖ ఎస్ఈ ని ఆదేశించారు.. ప్రతి మండలంలో ఏఈ ను ప్లేస్ చేయడంతో పాటు అవసరమైన కాంట్రాక్టర్ ను మ్యాపింగ్ చేసి పెట్టాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు.. 2, 3 మండలాలకు పవర్ సాస్, కాంట్రాక్టర్ లను కూడా మ్యాప్ చేసి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు..బ్రిడ్జి ల వద్ద కూడా సిబ్బంది తో పాటు వెంటనే మరమ్మతులు చేసేందుకు కాంట్రాక్టర్ లను కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.. ట్రాక్టర్ లతో పాటు డీజిల్ ఎక్కువ మోతాదులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు.. వరద ప్రభావిత జిల్లాలైన నెల్లూరు, తిరుపతి జిల్లాలకు నిత్యావసర సరుకులు, బిస్కెట్, బ్రెడ్, కూరగాయలు, పాలు, గుడ్లు, పశువులకు పశుగ్రాసం, దాణా ను వరద ప్రభావిత జిల్లాలకు ట్రాన్స్పోర్ట్ చేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని, అదే విధంగా ట్రాన్స్పోర్ట్ చేసేందుకు వాహనాల కోసం డిటిసి తో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ డి ఎస్ వో, హార్టికల్చర్, పశు సంవర్ధక శాఖల అధికారులను ఆదేశించారు..అలాగే నెల్లూరు, తిరుపతి జిల్లాల అధికారులతో కూడా మాట్లాడాలన్నారు...అత్యవసర మందులను మెడిసిన్ ట్రాన్స్పోర్ట్ చేసేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ డి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు..అవసరమైన సమయంలో త్రాగునీటి ని సరఫరా చేసేందుకు నీటి ప్యాకెట్ లు సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు.. జిల్లాలో వసతి గ ృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల భవనాలు శిధిలావస్థకు చేరినట్లైతే వెంటనే ఖాళీ చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి ఆస్తి,ప్రాణ నష్టం జరుగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని, నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో డిఆర్వో సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి , హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండురంగయ్య , ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డిపిఓ భాస్కర్ పాల్గొన్నారు.

# తుఫాన్ పట్ల అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..



**తుఫాన్ పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి ప్రసన్న వెంకటేష్ అన్నారు**

**నరసాపురం చీఫ్ బ్యూరో అక్టోబర్ 27నంది పత్రిక** సోమవారం నరసాపురం నియోజకవర్గం తీర ప్రాంత గ్రామాలు అయినా పెద్దమైన వానిలంక, వేముల దీవి, బియ్యపుతిప్ప, చిన్నమైనవానిలంక, పాతపాడు, కేపి పాలెం గ్రామాలలో జిల్లా ప్రత్యేక అధికారి ప్రసన్న వెంకటేష్ క్షేత్రస్థాయిలో విస్త ృతంగా పర్యటించి తుఫాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను స్వయంగా పరిశీలించి సంత ృప్తిని వ్యక్తపరిచారు. ఈ సందరరేలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందరరేగా సముద్ర అలల ఉధ ృతిని పరిశీలించారు. స్థానికులతో మాట్లాడారు. పునరావాస కేంద్రాలకు తరలిరావాలని సూచించారు. పునరావాస కేంద్రాల లో ఏర్పాట్లను పరిశీలించారు. అవసరమైతే పరిస్థితిని బట్టి లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాలలో బాధితులకు భోజన వసతితో పాటు త్రాగునీరు, టాయిలెట్స్, పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖలు సిబ్బంది ఎటువంటి విపత్తు సంభవించిన ఎదుర్కొనుటకు సంసిద్ధంగా ఉండాలన్నారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చిన కంట్రోల్ రూమ్ కు సమాచారమును అందించాలని అన్నారు. అలాగే మత్స్యకారులు సముద్రంలోకి, ఉప్పుటేరులోకి వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. తీరంలో అగ్నిమాపక, ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బందిని సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. తీరందాటే సమయంలో భారీ వర్షాలతో పాటు వేగముగా గాలులు వీచే



అవకాశం ఉన్నందున ప్రజలు ఎవరు బయటకు రాకుండా అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో సురక్షితముగా ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో దాసిరాజు నరసాపురం మండలం వేములదీవి పడమర చినమైన వానిలంక గ్రామంలో శిధిలావస్థలో ఉన్న నల్లి క్రీక్ వంతెనను పరిశీలించారు. ఈ సందరరేలో జిల్లా ప్రత్యేక అధికారి ప్రసన్న వెంకటేష్ వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో దాసిరాజు, తహసిల్దారులు ఐతం సత్యనారాయణ, రాజ్ కిషోర్, కనకరాజు, ఎంఎస్ పాజిల్, సిబ్బంది, ఉన్నారు.

# "లీగల్ ఎయిడ్ ప్యానల్ లాయర్స్ విధులు పై రివ్యూ మీటింగ్



**కర్నూలు నంది పత్రిక....** జి.కబర్ధి, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారి సూచనల మేరకు కమిటీ మెంబర్స్ అయినా మొదటి అదనపు జిల్లా జడ్జి పి. కమలాదేవి, బి. లీలా వెంకట శేషాద్రి, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు, మురళీ మనోహర్ వారు కర్నూలు కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ నందు " ప్యానల్ లాయర్స్ విధులు పై రివ్యూ మీటింగ్" నిర్వహించడం జరిగినది. ఈ సందరరేగా ప్యానల్ లాయర్స్ విధులు, చట్టపరమైన సలహాలు, కేసుల వివరాలు మరియు పరిష్కారము మొదలగు అంశాలను వివరించారు.అలాగే కేసుల యొక్క స్థితిగతులను తెలుసుకొని వాటిని ఏ విధంగా త్వరిత గతిన పరిష్కరించాలో అనే దానిపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సులోచన పాల్గొన్నారు.



# అర్జీ దారులను పదే పదే తిప్పించుకోవద్దు



**గడువు లోపు నాణ్యతతో అర్జీలను పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**కర్నూలు, నంది పత్రిక.....**అర్జీ దారులను పదే పదే తిప్పించుకోవద్దని, గడువు లోపు నాణ్యతతో అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు లాగిన్ ఓపెన్ చేసి, అర్జీకి సంబంధించిన అర్జీ దారుతో ఓపిగ్గా మాట్లాడి, వివరాలు తెలుసుకొని పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు.. అర్జీకి సంబంధించి సరైన విధంగా, అర్థమయ్యేలా పూర్తి వివరాలతో ఎండార్స్మెంట్ తయారుచేసి అర్జీదారునికి వాట్సప్ లో పంపించి, ఫోన్ చేసి చెప్పాలని సూచించారు.. రీఓపెన్, గడువు దాటిన తర్వాత పరిష్కారం ఉండకూడదన్నారు.. పరిష్కరించలేని సమస్యలయితే అర్జీదారునికి వివరించి చెప్పాలన్నారు. ఆడిట్ ప్రక్రియ వంద శాతం చేయాలని, సీఎం వో అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు అనూరాధ, కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహా ఆవిష్కరణ

**- చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సువర్ణ అక్షరాలతో ఖింంచబడ్డ రోజు**

**-భారత పౌరుల తలరాతను మార్చిన రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు బాబు జగజీవన్ రామ్**

**-ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వ్యాఖ్య**





మడకశిర నంది పత్రిక న్యూస్ అక్టోబర్ 27: నియోజకవర్గ పరిధిలోని రోళ్ళమండలం రత్నగిరి గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం, మరియు మడకశిర పట్టణం బేగార్లపల్లి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని 14 మంది ప్రజా ప్రతినిధులు మడకశిర ఎమ్మెల్యే టీటీడీ పాలక మండలి సభ్యులు ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులుమాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమల ప్రసాద్ రావు, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి, నందిగామ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, రైల్వే కోడూరు విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,పామూరు ఎమ్మెల్యే అసెంబ్లీ ఎస్సీ వెలేఫేర్ కమిటీ చైర్మన్ కుమార్ రాజా, శ్రీకాకుళం ఎమ్మెల్సీ గ్రీష్మ, పార్వతిపురం ఎమ్మెల్యే భువనేలా విజయ్ చంద్ర పూతలపట్టు ఎమ్మెల్యే కొండ్రు మురళి మోహన్, చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, నంది కొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నలవల్ల విజయశ్రీ పాల్గొన్నారు. బడుగు బలహీనవర్గాల అణగారిన వర్గాల అభివృద్ధి కోసం బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే హరిత విప్లవం సుదీర్ఘంగా పార్లమెంట్ సభ్యులుగా హోం మంత్రిగా పనిచేసి పాకిస్తాన్ పై యుద్ధంలో భారత్ విజయం సాధించడానికి కీలక పాత్ర పోషించిన బాబు జగజీవన్ రామ్ అడుగుజాడల్లో వారి ఆశయాలను కొనసాగించే విధంగా తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాలకు అవకాశాలు కల్పిస్తే వారి అడుగుజాడల్లోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవకాశాలు కల్పించినందుకు ఇంతమంది ప్రజాప్రతినిధులుగా సభ వేదికపై కూర్చోవడం జరిగింది. చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి గూగుల్ సంస్థను తెస్తే గూగుల్ సంస్థ వల్ల రాష్ట్రానికి మేలు జరుగుతుందని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని సంతోషపడకుండా జగన్మోహన్ రెడ్డి విమర్శిస్తున్నారు గూగుల్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడం గోలీలాట ఆడడం అనుకున్నావా జగన్ అంటూ ఎద్దే వచ్చేశారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బాబు జగజీవన్ రామ్ గార్ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఇంత అదుతేంగా రాష్ట్రంలో ఉన్నటువంటి సహచర శాసనసభ్యులు గౌరవ ఎంపీలు ఈ వేదికకు రావడం హర్షం వ్యక్తం చేస్తూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనే వ్యక్తి భారతదేశంలో పుట్టి ఉండి ఉండకపోయుంటే ఈ దేశం లో పవిత్రమైన గ్రంథం భారత రాజ్యాంగం కులాలు మతాలు ప్రాంతాలకతీతంగా సమాన హక్కుల్ని ఇచ్చినటువంటి వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, అన్ని గ్రంథాలకు కలిసి మొక్కాల్సిన ఏకైక గ్రంథం భారత రాజ్యాంగం అందరి తలరాతలు మార్చింది భారత రాజ్యాంగం అటువంటి మహనీయుని విగ్రహం ఈరోజు ఆవిష్కరించడం అదేవిధంగా వివక్షను అనిచివేసే విధంగా నవ సమాజం కోసం చిన్నప్పటి నుంచి పోరాటం చేసి దేశ స్వతంత్రం కోసం పోరాటం చేసి ఇప్పటికి ప్రపంచంలో ఆయన రికార్డును బద్దలు కొట్టే బ్రతికున్నంత కాలం కేంద్రమంత్రి పార్లమెంట్ సభ్యులు బాబు జగజీవన్ రామ్ రికార్డును ప్రపంచంలో ఎవరు అధిగమించలేరు. ఎంపీగా మొదటి సంవత్సరంలోనే కేంద్రమంత్రిగా భారత ఉప ప్రధానిగా పనిచేసే ఆరోజు ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ కుట్రకు ప్రధానమంత్రి కాకుండా చేసినటువంటి పరిస్థితి, అంబేద్కర్ గారు బాబు జగజీవన్ రామ్ గారి దళిత సమాజం అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయాలి వారి యొక్క చరిత్రను భావితరాలకు చెప్పాలంటే విగ్రహాలు ఆవిష్కరించాలి.

ఒక్కొక్క మహనీయుడు వారి జీవితాలను త్యాగం చేసి జీవితకాలం పోరాటం చేసి కష్టాలు కన్నీళ్లు అనుభవించి వారి కుటుంబం కోసం కాకుండా ఈ దేశం కోసం ఈ దేశ ప్రజల కోసం వివక్ష అనిచివేత అనుభవించే వారి కోసం వారి జీవితాలను త్యాగం చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు. అలాంటి మహనీయుల విగ్రహం ఒక ప్రాంతంలో ప్రతిష్టిస్తున్నాము అంటే ఇక్కడ చైతన్యవంతులు ఉన్నారని అర్థం, ప్రశ్నించే తత్వం ఉందని అర్థం గ్రామాలలో కులాలు మతాలకు అతీతంగా పండుగ వాతావరణం లో ఏర్పాటు చేశారు ఈ గ్రామ ప్రజలు, మహిళల కోసం బీసీల కోసం అనగారిన వర్గాల కోసం పరితపించిన వ్యక్తి మనందరి హక్కులను భారత రాజ్యాంగంలో పొందపరచిన వ్యక్తి ఇంతమంది శాసన సభ్యులయం ఎంపీలయం శాసనమండలి సభ్యులయ్యామంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి భిక్ష ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులు తప్ప ప్రజలు ఆశీస్సులు ఇచ్చి మాకు అర్హత కలిగించిన దేవుడు అంబేద్కర్ అయితే మాకు అవకాశం కల్పించిన దేవుడు చంద్రబాబు నాయుడు నందమూరి తారక రామారావు గారు పార్టీని ఏర్పాటు చేస్తే మీకు సూర్తీ ఎవరని అడిగితే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన సూర్తీతో తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు. పార్టీ పెట్టిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అనేక రుగ్మతలు తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థ కాలుముక్త బాంచదు వంటి నీచ సంస్కృతినీ చెప్పులు చేత్తో పట్టుకొని దొరల ముందు పోయే నీచ సంస్కృతిని కూకటివేళ్లతో సహా పెక్కిలించింది అన్న నందమూరి తారక రామారావు అని తెలియజేశారు.

డాక్టర్ సుధాకర్ అడిగిన పాపానికి రోడ్డుమీద కొట్టి చంపింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎమ్మెల్సీ అనంత బాబు దళిత డ్రైవర్ను చంపి డోర్ డెలివరీ చేస్తే పార్టీ నుండి ఎటువంటి చర్య తీసుకోకుండా ఇప్పటికే ఎమ్మెల్సీగా కొని సాగిస్తున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ దళిత సంక్షేమం బీసీల సంక్షేమం అంబేద్కర్ ఆశయాలు కానీ బాబు జగజీవన్ రామ్ ఆశయాలు గాని లేదా జ్యోతిరావు పూలే ఆశయాలతో పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడ ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కలిక కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మున్సిపల్ చైర్మన్, మండల కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షులు అన్ని అనుబంధ కమిటీ నాయకులు డైరెక్టర్లు, జనసేన బిజెపి టిడిపి టిడిపి నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి



కర్నూలు, నంది పత్రిక.....జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకొని వారికి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ. సిరి పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం నైపుణ్యం అభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఉద్యోగ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ఆవిష్కరించారు. ఈ సందర్భరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాలో భాగంగా వివిధ రకాలైన 14 ప్రైవేటు కంపెనీలలో ఉన్న 750 ఖాళీలను భర్తీ నిమిత్తం శ్రీ సాయి కృష? డిగ్రీ కళాశాల, రామచంద్రనగర్, %చీజజ% క్యాంటెన్ దగ్గర కర్నూలు లో14 వివిధ రకాల ప్రైవేటు కంపెనీలలో ఉన్న 750 ఖాళీలను భర్తీ కొరకు అక్టోబర్ 30వ తేదిన జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది, ఉ.9:30 గం.ల నుండి సా.4గం.ల వరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. సదరు జాబ్ మేళా లో పాల్గొనాలనుకునే యువతీ, యువకులు 18 సం.ల నుండి 35 సం.ల లోపు ఉండడంతో పాటు పదవ తరగతి నుండి డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా,బిటెక్, పిజి చదివిన వారు జాబ్ మేళాలో పాల్గొని ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు. అందుకు గాను ముందుగా లింక్ లో సదరు వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.జిల్లా ఉపాధి అధికారిణి దీప్తి మాట్లాడుతూ జాబ్ మేళాను యువత పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. జాబ్ మేళాలకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న 9676141731, 7993477317,8886319997 నంబర్లకు సంప్రదించగలరని తెలిపారు.కార్యక్రమంలో %ణ=ా% వెంకట నారాయణమ్మ, జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి, నైపుణ్య అభివృద్ధి శిక్షణా అధికారి తదితరులు పాల్గొన్నారు.

## తెగుళ్ల బారినుండి పంటలకు సస్యరక్షణ చేపట్టాలి . ఏవో

### రైతులకు పలు సూచనలు చేసిన వ్యవసాధికారి



బనగానపల్లె అక్టోబరు 27 నందిపత్రిక రైతులు అధిక వర్షాల నుండి పంటలను కాపాడుకోవడానికి సస్యరక్షణ తీసుకోవాలని వ్యవసాయ అధికారి కలిమున్నిసా పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె రైతులకు పలు సూచనలు సలహాలు చేసారు.మొక్కజొన్న పంట కోతలను వాయిదా వేసుకోవాలని వరి పొలాల్లో నిల్వ ఉన్న అధిక నీటిని చిన్న కాల్వల ద్వారా బయటికి పంపాలని, కిందపడిన వరి పంటను కట్టలు కట్టుకోవాలని, గింజలు గట్టిపడిన వరి పంట పైన మొలకలు రాకుండా 2 శాతం ఉప్పు ద్రావణం స్ప్రే చేసుకోవాలన్నారు. ఇతర దశల్లో ఉన్న వరి పొలాలకు ఇప్పుడు ఉన్న వాతావరణ కారణంగా మచ్చ తెగుళ్లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నది కాబట్టి రైతులందరూ ఒక ఎకరాకు జీవ శిలీంద్ర నాశనలైనా ఒక కేజీ సుడోమోనాస్, 500 గ్రాముల ట్రైకోడెర్మా విరిడి కలిపి పిచికారి చేస్తే మచ్చ తెగుళ్లు తగ్గే అవకాశం ఉందన్నారు.అలాగే వర్షాలు తగ్గేవరకు అన్ని రకాల పంట కోతలను వాయిదా వేసుకోవాలని తెలియజేశారు.

## పోలీస్ శాఖ సేవలపై విద్యార్థులకు అవగాహన.



నందికొట్కూరు అక్టోబర్ 27 ( నంది పత్రిక ) పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల కొరకు చేపట్టే కార్యక్రమాలపై సోమవారం పగిడ్యాల మండల పరిధిలోని ప్రాతకోట గ్రామంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ముచ్చుమర్రి స్టేషన్ ఎస్సై నరేంద్ర పోలీస్ శాఖ నిర్వహించే విధులపై బాధ్యతలపై ప్రజలకు అందించే సేవలపై ఆయన వివరించారు. ముఖ్యంగా బాల్య వివాహాలు, డైల్ 100, సైబర్ క్రైమ్స్, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల దుష్పరిమాణాలు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య ఉత్పన్నమైనప్పుడు 100 నెంబర్ కు డయల్ చేస్తే పోలీస్ వారి సహకారం వెంటనే లభిస్తుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అదేవిధంగా బాల్యవివాహాలను అరికట్టాల్సిన బాధ్యత మనందరి పైనే ఉంది అంటూ, బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని వాటిని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ప్రస్తుతం మొబైల్ వినియోగించే వారు తగు జాగ్రత్తలు పాటించాలని సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడరాదని ఇలాంటి వాటిపై ఆహ్వానం పెంచుకొని తమ తల్లిదండ్రులకు తెలియపరచాలని కోరారు. రోడ్డు ప్రమాదాలకు అతివేగం, హెల్మెట్ ధరించకపోవడం కారణమని, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరిలో అవగాహనతో కూడిన చైతన్యంతో రోడ్ సేఫ్టీ నియమాలను పాటిస్తూ ప్రయాణాలు కొనసాగించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అది చిన్నతనం నుంచే అలవాటు చేసుకోవాలని ఎస్సై విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో నేత్రపర్వంగా జలహారతి కార్యక్రమం





మహానంది,అక్టోబర్ 27 (నంది పత్రిక):- కార్తీకమాసం మొదటి సోమవారం పురస్కరించుకొని మహానంది క్షేత్రంలో నేత్రపర్వంగా జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు ముందుగా గంగాదేవికి షోడశోపచార పూజ చేసి సారె సమర్పించారు.అనంతరం దశవిధ ప్రత్యేక హారతులను వైభవంగా నిర్వహించారు.జలహారతి అనంతరం గంగాదేవికి సౌభాగ్య ద్రవ్యాలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జల హారతులను వీక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు,దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు..!

### ఆలయ ఈవో యం. రామక్రిష్ణ





ఎస్.కొత్తూరు. అక్టోబర్ 27. ప్రముఖ శైవక్షేత్రం నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, సతీమణి కాటసాని జయమ్మ దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భరేగా ఆలయ ఈవో యం.రామక్రిష?, ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, నారాయణ స్వామి ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపం నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులకు స్వామివారి కంకణ ధారణ, పూలమాలలు, శాలువలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి, ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి... ప్రిన్సిపాల్



బనగానపల్లె అక్టోబరు 27 నందిపత్రిక విద్యార్థి దశలో ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని లక్ష్యం సాధించే వరకు కష్టపడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లలిత అన్నారు. సోమవారం కళాశాలలో నూతన విద్యార్థులకు ప్రేరణ తరగతులను నిర్వహించారు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ లలిత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య జీవన మార్గాన్ని వెలిగించే దీపమని . క్రమశిక్షణ మరియు కృషి విజయానికి మూలాలు అని ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. కళాశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, విద్యా అవకాశాలు ఊయెగించుకొని విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ధారించుకుని లక్ష్యాలను సాధించేందుకు కష్టపడాలన్నారు, అలాగే విద్యా మరియు పాఠ్యేతర కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచన మరియు సమాజ సేవా భావం ప్రతి విద్యార్థిలో పెంపొందాలని ఆమె ప్రోత్సహించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ మనసు పెట్టి చదివితే ఎవరికైనా విజయం సాధ్యమే అని ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నమ్మి కష్టపడి ,జీవితములో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వసుందరమ్మ, డాక్టర్ బాడే సాహెబ్ , డాక్టర్ నీతమ్మ , డా .సుధాకర్ రెడ్డి,ఉమామహేశ్వర రెడ్డి , రామకృష? , కౌశల్యాదేవి , వరలక్ష్మి, రవికుమార్ , అంజనేయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓవర్ హెడ్ ట్యాంక్ కు నూతన పైపులు ఏర్పాటు : ఇఓ అశ్వని కుమార్.





శిరివెళ్ల :-(నంది పత్రిక) మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ సమీపంలో ఉన్నటువంటి ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ కు నూతన పైపులు అమర్చినట్లు శిరివెళ్ల మేజర్ పంచాయితీ ఈఓ అశ్విని కుమార్ తెలియజేశారు. ఓవర్ హెడ్ ట్యాంకు నీటిని నిలువ చేసే సమయంలో మరియు పబ్లిక్ ట్యాప్ లకు సరఫరా చేసే సమయంలో నీటి వృధా అధికమై ఓవర్ హెడ్ ట్యాంకు కు నీటిని నింపేందుకు ఆటంకంగా మారడం వల్ల తక్షణమే స్పందించి మరమ్మతు పనులు చేపట్టినట్లు ఆయన తెలియజేశారు.గతంలో అమర్చిన పైపులు శిథిలావస్థకు చేరి వాటర్ లీక్ కావడంతో వాటి స్థానంలో నూతన పైపులు అమర్చి నీటి సరఫరా పునరుద్ధరించినట్లు ఈఓ అశ్విని కుమార్ తెలియజేశారు. అంతరాయం లేకుండా నీటిని అందించేందుకు కృషి చేసిన గ్రామపంచాయతీ అధికారులకు పాలకులకు కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బస్సు ప్రమాద మృతులకు మానవతా అశ్రునివాళి



కర్నూలు నంది పత్రిక కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాల పట్ల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ ప్రమాదం జరిగిన ప్రదేశంలో బస్సు వద్ద కొవ్వొత్తులు వెలిగించి ఘన నివాళి సమర్పించడం జరిగింది. మానవత ఆపత్కర పరిస్థితిలో సహాయం అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని బస్సు దురెటనలో కూడా ఫ్రీజర్ బాక్స్ లు, శాంతిరదాలను ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్ పిలుపు మేరకు సిద్ధంగా ఉంచడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ మనోహర్ రెడ్డి,యాని ప్రతాప్, స్పందన సురేష్, ప్రతాప్, అపర?,మంజుల, లక్ష్మిసాంబ,ఫౌండర్ విజయుడు పోలీసు లక్ష్మి, మాధవి లత భవాని సరోజ సులోచనమ్మ సరస్వతి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర ఇంటి నుంచి తక్షణమే ఖాళీ చేయండి: ఎమ్మార్వో ధోని ఆల్బెడ్ ఆదేశం





రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 27 (నంది పత్రిక): రుద్రవరం మండల కేంద్రంలోని చంద్రునిపేటలో నివాసముంటున్న పోలా నారాయణ ఇంటిని మండల రెవెన్యూ అధికారి ధోని ఆల్రెడ్ సోమవారం సాయంత్రం సందర్శించి, తనిఖీ చేశారు. పోల నారాయణ నివసిస్తున్న మట్టి పైకప్పు గృహం తీవ్ర ప్రమాదకర స్థితిలో ఉందని ఎమ్మార్వో గుర్తించారు. దీంతో, ఆ ఇంటిని తక్షణమే ఖాళీ చేయాలని నివాసి అయిన పోల నారాయణకు ఎమ్మార్వో ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదం జరగకముందే నివాసిని సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు చర్యలు చేపట్టాలని, ఇంటిని వెంటనే ఖాళీ చేయించడంతో పాటు, నారాయణను అక్కడి నుంచి తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వీఆర్వో మరియు వీఆర్ఏలకు ఆదేశాలు జారీ చేశారు.

## మద్యంతాగి వాహనం నడిపిన డ్రైవర్ కు జైలుశిక్ష



ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 27, నంది పత్రిక రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, ప్రజల భద్రతను పెంపొందించేందుకు పట్టణ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో పట్టణ ఎస్సైలు, సిబ్బంది గత కొద్ది రోజులుగా ఆళ్లగడ్డ పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, అతి వేగంగా వాహనాలు నడిపే వాహనదారులపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ గుర్రం భాస్కర్ తండ్రి నడిపి తిరుపాలు( 50) రుద్రవరం మండలం, నరసాపురం గ్రామ నివాసిని సోమవారం ఆళ్లగడ్డ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు నందు హాజరు పరచగా, మెజిస్ట్రేట్ అతనికి 10 రోజులు జైలుశిక్ష విధించారు.

## అగస్త్యేశ్వర స్వామి (శివాలయం) నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి





ప్రొద్దుటూరు అక్టోబర్ 27 నంది పత్రిక ప్రొద్దుటూరు పట్టణంలోని అగస్త్యేశ్వర స్వామి (శివాలయం) నూతన కమిటీ చైర్మన్ గా వంగల నారాయణ రెడ్డి మరియు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అగస్త్యేశ్వర స్వామి దేవాలయం నూతన చైర్మన్ గా ఎన్నికైన వంగల నారాయణ రెడ్డి కి మరియు ధర్మకర్తల మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు ,రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ ,రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ డైరెక్టర్ శ్రీనివాసాచారి ,బీజేపీ జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి ,మార్కెట్ యార్డ్ చైర్మన్ భర్త మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు ,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్ కుమార్ ,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్ రావు ,ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవి ,ఈఓ వెంకట సుబ్బయ్య ,నాయకులు తోట మహేశ్వర రెడ్డి ,ఇవి సుధాకర్ రెడ్డి ,వి ఏ స్ ముక్తియార్ ,బద్వేలు శ్రీనివాసుల రెడ్డి ,ఆసం రఘురామి రెడ్డి ,చల్లా రాజగోపాల్ యాదవ్ ,టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి ,సీతంపల్లె చంద్రా ,అర్కటవేముల క ృషా?రెడ్డి ,నంద్యాల హరినాథ్ రెడ్డి.ఘంటసాల వెంకటేశ్వర్లు ,జనసేన నాయకులు సుంకర మురళి ,జిలాన్ గారు,అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు భోగా శివకళ్యాణి ,కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి ,మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,కూటమి నాయకులు,కార్యకర్తలు,అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# న్యాయం చేయండి సార్..!

### ఆదుకోవలసిన ప్రభుత్వమే ఇలాంటి వారితో ఆడుకుంటుంది..

### న్యాయం లేని ఈ వ్యవస్థలో నలిగిపోతున్న సన్న బోయిన ధనలక్ష్మి



బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 27 నంది పత్రిక బ్రహ్మంగారిమఠం మండలంలోని నరసన్న పల్లె గ్రామానికి చెందిన సన్న బోయిన ధనలక్ష్మి వయస్సు 14 సంవత్సరాలు పుట్టుకతోనే రెండు కాళ్లు రెండు చేతులు ఏమాత్రం కూడా పని చేయనటువంటి పాప ఇటువంటి వారిని ప్రభుత్వం నెలకు 15000 పింఛన్ ఇస్తూ ఆర్థికంగా కొంచెం వారికి చేదోడును ఇస్తూ ఉంటే కూటమి ప్రభుత్వంలో 100% దివ్యాంగులని సర్టిఫికెట్ వచ్చినప్పటికీ కేవలం 6000 పింఛన్ తోనే సరి పెట్టడం చాలా బాధాకరమైన విషయం... అసలైన లబ్ధిదారులకు అసలైన దివ్యాంగులకు ఇలాగేనా ప్రభుత్వాలు న్యాయం చేయవలసింది.. అన్ని బాగున్నా బోగస్ సర్టిఫికెట్లతో పింఛన్లు తెచ్చుకున్న వారి పని మూడు పూలు ఆరు కాయల గా ఉన్న నిజమైన దివ్యాంగుల పరిస్థితి మాత్రం దయనీయంగా ఉంది. ఇటువంటి వారిని గుర్తించి అధికారులు ప్రజా ప్రతినిధులు న్యాయం చేయడంలో పూర్తిస్థాయిలో విఫలమవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిశీలన చేసి దివ్యాంగుల పాపకు న్యాయం చేయాలి..

# కార్తీకసోమవారం భక్తులతో కళకళలాడిన మహానంది క్షేత్రం

### కేదారేశ్వర నోములు,సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించుకున్న భక్తులు

### భక్తులకు పాలు పంపిణీ చేసిన ఆలయ అధికారులు





మహానంది, అక్టోబర్ 27 (నంది పత్రిక):- కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా మహానంది పుణ్యక్షేత్రం భక్తులతో కళకళలాడింది.తెల్లవారుజాము నుండే శ్రీ కామేశ్వరీ సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు.భక్తులు మహానందీశ్వర స్వామివారికి అభిషేకం,కామేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.వినాయక నంది ఆలయం ఎదురుగా ఈవో శ్రీనివాస రెడ్డి,ఏఈఓ మధులు భక్తులకు పాలను అందజేశారు.అనంతరం ఉచిత ప్రసాద కేంద్రాన్ని తనిఖీ చేసి ప్రసాదాన్ని భక్తులకు భక్తితో అందించాలని సూచించారు.ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.నంది స్తూపం,నాగుల కట్ట,ధ్వజస్తంభం,ఆలయ ప్రాంగణాల్లో భక్తి శ్రద్ధలతో భక్తులు కార్తీకదీపాలు వెలిగించారు.అధిక సంఖ్యలో భక్తులు సామూహిక రుద్రాభిషేకం,కేదారేశ్వర నోములు నోచుకున్నారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,సుబ్బారెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, నాగభూషణం,తదితరులు పాల్గొన్నారు.





## మొంథా తుఫానుతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.




మహానంది అక్టోబర్ 27 (నంది పత్రిక):- మొంథా తుఫాను ప్రభావంతో కురిసే భారీ వర్షాల కారణంగా రైతులు, విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. మహానంది మండలంలో మొంథా తుఫాను ప్రభావంతో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని,విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.రైతులు పంట పొలాల వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు.పశువులను మేపేటప్పుడు జాగ్రత్తగా ఉండి,విద్యుత్ స్తంభాలకు కట్టరాదని, ఇంట్లో బట్టలను అరేసుకోవడానికి విద్యుత్తు తీగలను వాడరాదని తెలిపారు.ఉరుములు, పిడుగులు సంభవించినప్పుడు విద్యుత్ లైన్స్ క్రింద ఉండరాదని,మీ కనుచూపు మేర ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడిన వెంటనే మీ ఏరియా కరెంటు ఆఫీసుకి కాని,మీ యొక్క లైన్ మెన్ కు సమాచారం అందించాలన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

### -ఆళ్లగడ్డ డిఎస్పి కె ప్రమోద్





ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 27,నంది పత్రిక రక్తదానం ప్రాణదానంతో సమానమని, పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రక్తదానం చేసి ప్రమాద దా తలు కావాలని ఆళ్లగడ్డ డీఎస్పీ కె. ప్రమోద్ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం ఆళ్ళగడ్డ పట్టణం లోని మహాలక్ష్మి పంక్షన్ హాల్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ముందుగా డీఎస్పీ ప్రమోద్ రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. అనంతరం పట్టణ సి ఐ యుగంధర్, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు సురేష్, రమణయ్య,మహమ్మద్ రఫీ, భూపాలుడు, మల్లికార్జున రెడ్డి, పేరయ్యతో పాటు పోలీస్ సిబ్బంది కలిసి 27 మంది, యువత, ప్రజలు 79 మంది మొత్తం 106 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలోవున్న వారికోసం ప్రతి ఒక్కరు రక్తదానం చేసి కొందరి ప్రాణాలు నిలిపేందుకు అయినా సహకారం అందించాలన్నారు. అలాగే పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాలమేరకు నిర్వహించిన మెగా రక్షదాన శిబిరంను ప్రజలందరి సహకారంతో విజయవంతం చేయడం జరిగిందన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన స్టేట్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందికి, ప్రజలకు, ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ సిబ్బందికి, అందరికీ క ృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని ఆయన తెలిపారు.

# మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దు..

**భీమవరంలోని పలు ప్రాంతాలను సందర్శించి అధికారులకు ఆదేశాలు జారీ..**

**తుఫాన్ కారణంగా ఎటువంటి విపత్తుకు తావులేని విధంగా అధికారులను సన్నద్ధం చేసాం**

**ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నాం.**

**ప్రసవ సమయానికి దగ్గరగా ఉన్న గర్భిణీలను ఆసుపత్రికి తరలిస్తున్నాం.**

**తుఫాను ప్రభావితమయ్యే అవకాశం ఉన్న గ్రామాలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాం.**

**పునరావాస కేంద్రాలు గుర్తించి, ఆహార పదార్థాలను, మందులను సిద్ధంగా ఉంచాం.**

**సచివాలయాల్లో సిబ్బందిని సిద్ధంగా ఉంచి గ్రామస్థాయిలో సైతం యంత్రాంగాన్ని అప్రమత్తంగా ఉంచాం. - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**





భీమవరం:చీఫ్ బ్యూరో అక్టోబర్ 27,నంది పత్రిక. సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరంలోని పలు ప్రాంతాలను సందర్శించి జల వనరులు, మున్సిపల్, తదితర శాఖల అధికారులకు పలు ఆదేశాలను జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం కూడా పాల్గొన్నారు. తొలుత మెంటే వారి తోటలోని మినామికోడు మురుగు కాలువ వద్ద షట్టర్లను, నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. అనంతరం బివి రాజు సెంటర్ నందు యనమదుర్రు డ్రెయిన్ బ్రిడ్జి పై నుండి ప్రవాహ వేగాన్ని గమనిస్తూ ఇరిగేషన్ అధికారులకు పలు సూచనలు చేశారు. గట్లు బలహీనంగా ఉన్నచోట్ల ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. తదుపరి నీటిపారుదల శాఖ రెస్ట్ హౌస్ ప్రాంగణంలో డంపు చేసిన సరుగుడు బాదులు, తడికలు, ఇసుక బస్తాలు తదితర సామాగ్రిని పరిశీలించి అన్ని విధాల సిద్ధంగా ఉండాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. అనంతరం బ్యాంక్ కాలనీ బిఎంకే రైస్ మిల్ ప్రాంతంలో యనమదుర్రు కట్ట ప్రాంతాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరం అర్బన్ ప్రాంతంలోని దుర్గాపురంలో వర్షపు నీరు ఎక్కువగా వస్తే పునరావాస కేంద్రానికి తరలించేందుకు భీమవరంలో కూడా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆర్డీవోను ఆదేశించినట్లు తెలిపారు. భీమవరం డివిజన్ సంబంధించి భీమవరం రూరల్ లో మూడు, కాళ్లలో ఒకటి, ఆకివీడులో ఒకటి, భీమవరం టౌన్ లో ఒకటి మొత్తం ఆరు పునరావస్తు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు నేటి నుండి మూడు రోజుల వరకు అత్యవసర మైతే తప్ప బయటకి రావద్దు అని, నదీ తీరం సముద్ర తీరం ప్రాంతాలకు వెళ్ళవద్దని విజ్ఞప్తి చేశారు. విద్యుత్, రెవిన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి, ఎన్ హెచ్, వైద్యం, తదితర శాఖలను పూర్తిస్థాయిలో విధులకు కేటాయించడం జరిగిందని, 36 మందితో కూడిన ఒక ఎన్ డి ఆర్ ఎఫ్ బ ృందం కూడా జిల్లాకు రావడం జరిగిందని, అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని, తుఫాను కారణంగా పశువులకు వ్యాధులు సంక్రమించకుండా హెచ్ఎస్ వ్యాక్సిన్ వేయడం జరుగుతున్నదని తెలిపారు. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ అవసరమైన చోట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి ప్రజలకు సూచనలు చేయడం జరుగుతుంది అని తెలిపారు. కార్తీక మాసం స్నానాలకు ఎవరు సముద్రం, నదీ ప్రాంతాలకు వెళ్లవద్దని సూచించారు. ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వెంటన సంబంధిత పోలీస్ అధికారులకి సమాచారాన్ని అందించాలన్నారు. ఈ సందర్భంలో భీమవరం ఆర్డీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా ఎడ్యుకేషన్ శాఖ అధికారి సత్యనారాయణ, ఎ.ఇ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, సహాయ మున్సిపల్ కమిషనర్ బి. రాంబాబు, తదితరులు ఉన్నారు.





## మొంథా తుపాను.. అప్రమత్తమైన తెలంగాణ ప్రభుత్వం

మొంథా తుపాను నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ఈ తుపాను కారణంగా రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మొంథా తుపాను ప్రభావంతో రాగల నాలుగు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ తుపాను ప్రభావం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మీద పడకుండా చూడాలని, రైతాంగం ఎట్టి పరిస్థితుల్లో నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించి ఇప్పటికే కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యం తడవకుండా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు తరలించాలని, అందుకు అవసరమైన రవాణా వసతి ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో అధికార యంత్రాంగం సమష్టిగా పని చేయాలని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 8,342 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు నిర?యం తీసుకోగా, ఇప్పటి వరకు 4,428 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. మిగిలిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు.

## రూ. 28 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ



బనగానపల్లె అక్టోబర్ 27 నందిపత్రిక బనగానపల్లె మండల పరిధిలోని సంకలాపురం గ్రామంలో రూ. 28 లక్షలతో నిర్మించునున్న తాగునీటి వాటర్ ట్యాంక్ నిర్మాణానికి టిడిపి నాయకులు , త్రాగునీటి శాఖ ఇంజనీర్ల సమక్షంలో సోమవారం భూమి పూజ చేశారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి ప్రత్యేక చొరవతో సంకలాపురం గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి గ్రామీణ త్రాగు నీటి శాఖ నిధులు రూ.28 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు 40 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా త్వరితగతిన వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని పూర్తిచేసి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కి తెలుగుదేశం నాయకులు గ్రామస్తులు క ృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో త్రాగునీటి శాఖ అసిస్టెంట్ ఇంజనీరు సాయి క ృష?, నాయకులు ఆర్.సుదర్శన్ రెడ్డి, .రామసుబ్బారెడ్డి, నాగేశ్వరరెడ్డి, మనోహర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తుఫాను పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి

### ముందస్తు చర్యలుపై ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమీక్ష....

### ఆస్తి,ప్రాణ నష్టాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచన....

### రెవెన్యూ,పి ఆర్,పోలీస్,ఎలక్ట్రికల్ అధికారులతో కానారేన్స్ కాల్ లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...



కొత్తపేట చీఫ్ బ్యూరో అక్టోబర్ 27 నంది పత్రిక మొంథా తుఫాన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తీరం దాటనున్న నేపథ్యంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం నియోజకవర్గంలోని నాలుగు మండలాల రెవెన్యూ,పి ఆర్,పోలీస్,ఎలక్ట్రికల్ మరియు ఉన్నతాధికారులతో కానారేన్స్ కాల్ లో మాట్లాడారు. తుఫాను తీరం దాటే సమయంలో,దాటిన తర్వాత అత్యంత వేగంగా గాలులు వీయనున్నాయని,వర్షపాతం అత్యధికంగా నమోదు కానున్నందున ప్రజలందరినీ అప్రమత్తం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. నియోజకవర్గ ప్రజలందరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండేలా చూడాలని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరూ బయటకు రాకుండా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు, గుడిసెలు, పాత శిధిల భవనాల్లో ఉన్న ప్రజలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలని మరియు పునరావాస కేంద్రాలలో మెరుగైన వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రతి రెండు గంటలకు ఒకసారి తుఫాన్ పరిస్థితి తెలుసుకుని ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు.ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురుకాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎటువంటి ప్రాణ,ఆస్తి నష్టాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. రానున్న రెండు రోజులు అత్యంత కీలకమైనవని సమిష్టి క ృషితో తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొని విపత్తు నుంచి ప్రజలను రక్షిద్దామని ఆయన పిలుపునిచ్చారు.

## రత్నమ్మ భౌతిక దేహానికి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ కె.ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు అక్టోబర్ 27 నంది పత్రిక నందవరం మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో హరిజన గవ్వల రత్నమ్మ దురద ృష్టవశాత్తూ మరణించారు.ఈ విషాద వార్త తెలుసుకున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,హాలహర్వి గ్రామ మాజీ సర్పంచ్ కె.ఆర్.రామకోటేశ్వర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.రత్నమ్మ భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కఠిన సమయంలో కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, భవిష్యత్తులో పూర్తిస్థాయిలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాముడు, వైసీపీ నాయకులు తలారి జయరాజు ఇశ్రాయేలు,అనూక్, హెప్రియా,దస్తగిరి, ఏలియా,నక్కల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ డిప్యూటీ ఎంపీడీఓగా అశ్విని కుమార్.



శిరివెళ్ల : (నంది పత్రిక) సిరివెళ్లమండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ ఈఓ అశ్విని కుమార్ ఆళ్లగడ్డ మండల డిప్యూటీ ఎంపీడీఓ గా బాధ్యతలు అప్పగిస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఉన్నత విద్యావంతులు విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా నిజాయితీకి నిలువుటద్దంగా చురుకుగా పనిచేసే అశ్విని కుమార్ ను అధికారులు గుర్తించి ఆళ్లగడ్డ మండల డిప్యూటీ ఎంపీడీఓ గా బాధ్యతలు అప్పగించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా అశ్విని కుమార్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ మండలంలోని ప్రతి ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో సమన్వయం చెందుతూ ప్రభుత్వం ప్రవేశపెటర్ అభివ ృద్ధి సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా బాధ్యతలు అప్పగించిన నంద్యాల జిల్లా గౌరవ కలెక్టర్ గారికి ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారికి శిరివెళ్ల మేజర్ పంచాయతీ ఈఓ అశ్విని కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## తుఫాన్ ద ృశ్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి



ఆళ్లగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 27,నంది పత్రిక బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో రానున్న రెండు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు, తుఫాన్ ఈదురు గాలుల ప్రభావం అధికంగా ఉంటుందని ప్రభుత్వం ఎల్లో అలెర్ట్ హెచ్చరికలు జారీ చేయడం జరిగిందని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆళ్లగడ్డ రూరల్ సీ.ఐ మురళీధర్ రెడ్డి తెలిపారు. సోమవారం తమ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం 29వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా 28వ తేదీ అర్ధరాత్రి లేదా 29వ తెల్లవారుజామున తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందన్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందన్నారు. ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని ఆళ్లగడ్డ, చాగలమర్రి, ఉయ్యాలవాడ, దొర్నిపాడు మండలాలలోని ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా పురాతన ఇండ్లు, మట్టి మిద్దెలు, పూరి గుడిసెల్లో నివసించే వారు సురక్షిత ప్రాంతాలలో తల దాచుకోవాలని సూచించారు. వాగులు, చెరువులు, చెట్లు, తీర ప్రాంతాలకు దూరంగా ఉండాలని, తెలుగుగంగ, వాగులు, వంకలు, చెరువులలో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుండి బయటికి వెళ్లరాదని తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తిన పక్షంలో తక్షణమే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని, ప్రజల ప్రాణ-ఆస్తి నష్టం జరగకుండా అధికారులు నిరంతరం ప్రజలతో పర్యవేక్షణలో ఉంటారని ఆయన తెలిపారు.

## రష్యా నుంచి చమురు కొనుగోలు.. ట్రంప్ ప్రభుత్వంపై జైశంకర్ ఆగ్రహం

రష్యా చమురు విషయంలో అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తీవ్రంగా ఖండించారు. ఇంధన కొనుగోళ్ల విషయంలో అమెరికా ఒక్కో దేశంతో ఒక్కో విధంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. నీతులు బోధించేవారే వాటికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. కౌలాలంపూర్‌లో జరిగిన ఆసియాన్ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై ట్రంప్ ప్రభుత్వం 25 శాతం సుంకం విధిస్తున్న విషయం విదితమే. చమురు కొనుగోళ్లను నిలిపివేయాలని భారత్‌పై ఒత్తిడి తెస్తోంది. అదే సమయంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనా, యూరప్ దేశాలపై మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ నేపథ్యంలో ఆసియాన్ సదస్సులో అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రుబియోతో జైశంకర్ సమావేశమయ్యారు. అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# “మొంథా తుపాను” సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పశ్చిమగోదావరి జిల్లా యంత్రాంగం నూరు శాతం పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగింది.

**తుఫాన్ సమయంలో కమ్యూనికేషన్ వ్యవస్థ కీలకమైనదని,**

**కమ్యూనికేషన్ వ్యవస్థ పటిష్టంగా ఉంటే నష్టాన్ని చాలా వరకు తగ్గించుకోవచ్చు.**

**రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు కోస్తా జిల్లాల తుఫాన్ ప్రత్యేక పర్యవేక్షకులు ఆర్.పి సిసోడియా.**



భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 27నంది పత్రిక “మొంథా తుపాను” నేపథ్యంలో పశ్చిమగోదావరి జిల్లాలో తుఫాను ఏర్పాట్లుపై జిల్లా యంత్రాంగంతో సమీక్షించేందుకు సోమవారం భీమవరం కలెక్టరేట్ చేరుకున్న రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు కోస్తా జిల్లాల తుఫాన్ ప్రత్యేక పర్యవేక్షకులు ఆర్.పి సిసోడియా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ప్రత్యేక అధికారి ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి లతో సంయుక్తంగా సమీక్షించారు. అనంతరం భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో పాల్గొని జిల్లాలో తుఫాన్ ప్రభావాన్ని సమర్ధవంతంగా ఎదుర్కునేందుకు చేపట్టిన చర్యలను ఆర్.పి సిసోడియా వివరించారు. ఈ సందరరేగా రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఆర్.పి సిసోడియా మాట్లాడుతూ మొంథా తుఫాన్ కాకినాడకు 500 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నదని, మంగళవారం రాత్రికి కాకినాడ మచిలీపట్నంల మధ్య తుఫాన్ తీరం దాటవచ్చు అన్నారు. తుఫాన్ సమయంలో కమ్యూనికేషన్ వ్యవస్థ చాలా కీలకమైనదని, కమ్యూనికేషన్ వ్యవస్థ పటిష్టంగా ఉంటే నష్టాన్ని చాలా వరకు తగ్గించుకోవచ్చు అన్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. మొబైల్ టవర్ల వద్ద జనరేటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పశ్చిమగోదావరి జిల్లా యంత్రాంగం తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నూరు శాతం పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 16 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడంతోపాటు, 26 పక్కా భవనాలను పునరావాస కేంద్రాల నిర్వహణకు సిద్ధం చేయడం జరిగింది, ఒక ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం నరసాపురంలో సిద్ధంగా ఉందన్నారు. 68 జేసీబీలు, 57 పవర్ సాసర్లు సిద్ధం చేయడం జరిగింద న్నారు. లోతట్టు ప్రాంతాలు, తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో నీటి తొలగింపు చర్యలను పక్కాగా నిర్వహించాలన్నారు. గరిణీ స్త్రీలను, వృద్ధులను స్థానిక పీహెచ్సీలకు తరలించడం జరిగిందన్నారు. తుఫాన్ తీవ్రతను బట్టి 90 నుండి 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, డివైడర్ల మధ్యలో హోర్డింగ్స్ ను తొలగించాలని ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రోడ్లమీద ప్రైవేట్ వెహికల్స్ తిరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ కి ఆదేశాలు జారీ చేశారు. పత్రికా విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ప్రత్యేక అధికారి ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం పాల్గొన్నారు.

# బతుకు బండ... విడవాలి పెసల బండ








**ఉపాధి లేక వలస వెళుతున్న వైనం**

**ఉపాధి పని ఉపయోగము లేని పనిగా మిగిలిందంటున్న గ్రామస్తులు**

**ఉన్నవారికి ఊడిగం ఉపాధి పథకం**

**పొట్టకూటి కోసం బతుకు ప్రయాణం**

ఆదోని ప్రతినిధి, అక్టోబర్ 27, నంది న్యూస్ : గ్రామంలో ఉపాధి లేక ప్రజలు వలస బాట పడుతున్నారు. ఈసారి అధిక వర్షాల వల్ల రైతులకు చాలా నష్టం జరిగింది. ఈ ఏడాది వర్షాలు బాగా రావడంతో ఊహించని రీతిలో పంట దిగుబడులు వస్తాయని ఎదురుచూస్తున్నప్పటికీ,ఊహించని పరిణామాల్లో ప్రకృతి విలయతాండవం వల్ల రైతుకు తీరని నష్టం వాటిల్లిందని తెలుస్తుంది. ఇందులో భాగంగా మండల పరిధిలోని పెసల బండ గ్రామంలో సోమవారం సాయంత్రం దాదాపు 30 కుటుంబాలు తెలంగాణకు వలస వెళ్లారు. బ్రతుకు బండి భారం కాకముందే పెసల బండ విడవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కొంతమంది అక్కడ ఉన్నవారు విలేకరులకు తెలిపారు. గ్రామంలో వర్షాల వల్ల ఉపాధి లేక తాము తెలంగాణకు వలస వెళుతున్నట్లు తెలిపారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం కూడా తమకు ఎలాంటి ఉపాధి కల్పించలేకపోయిందని వాపోయారు. కొంతమంది అయితే ఏకంగా ఉపాధి పని ఉపయోగము లేని పనిగా పరిగణించారు. కేవలం ఉపాధి పథకంలో ఉన్నవారికి మాత్రమే ఊడిగం చేస్తున్నారే గాని, తమలాంటి నిరుపేదలకు ఎలాంటి లబ్ధి చేకూర్చడం లేదని కావున ప్రభుత్వం వెంటనే ఇలాంటి వాటిపై దృష్టి ఉంచి ప్రజలకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని గ్రామస్తులు కోరుతున్నారు. పొట్టకూటి కోసం ఉన్న ఊరిని,బంధువులను సైతం వదిలి దూర ప్రయాణం చేసి,బతుకు తెరువు కోసం వలస పోతున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామీణ ప్రాంతాల నుండి వలసల నివారించడానికి ప్రత్యేకంగా ఎంజీఎన్ఆర్ఇజిఎ మరియు గ్రామీణ ఉపాధి కల్పన వంటి పథకాలతో మండలంలో ఉన్న గ్రామాలలోని ప్రజలకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉంది. మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో కూడా ప్రజలకు వలస వెళ్లకుండా ఉపాధి కల్పించాలని పలువురు రాజకీయ విశ్లేషకులు కూడా భావిస్తున్నారు.

# తుఫాన్ నేపథ్యంలో ప్రజలు ఆపదలో ఉన్నట్లయితే ఎమర్జెన్సీ రిస్క్ టీములు రెండు వాహనాలు ఏర్పాటు చేశాము :జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి




పాలకొల్లు చీఫ్ బ్యూరో అక్టోబర్ 27 నంది పత్రిక మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు ఆపదలో ఉన్నట్లయితే వారిని వెంటనే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు గాను ఎమర్జెన్సీ రిస్క్ టీంలు రెండు వాహనములను ఏర్పాటు చేయడం జరిగినదని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ వాహనములు పాలకొల్లు పట్టణంలోనీ అన్ని వార్డుల్లో పర్యవేక్షించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు, మధ్యాహ్నంరెండు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు, రాత్రి పది గంటల నుండి ఉదయం 6 గంటల వరకు మూడు బృందాలుగా ఏర్పడి 24/7 పెట్రోలింగ్ చేయడం జరుగుతుందన్నారు. సమయంలోనైనా ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు కలిగిన వాహనంలో పునరావాస కేంద్రములకు తరలించడం జరుగుతుందని అన్నారు. పాలకొల్లు పట్టణం 10, 11 వార్డులు సంబంధించిన సచివాలయమును సందర్శించారు. వార్డు ప్లాన్ లను పరిశీలించారు. పట్టణంలో మురుగునీరు ప్రవహించే దమయంతి మెయిన్ డ్రెయిన్ పరిశీలించారు. డ్రెయిన్ లో ఏ విధమైన ఆటంకాలు లేకుండా మురుగునీరు పారుదల సక్రమంగా ఉండటంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయమును సందర్శించి వర్షపాతం పరిమాణాన్ని తెలిపే సాధనమును పరిశీలించారు. వర్షపాతం ఎంత నమోదు అయినది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేలో తహసిల్దార్ వై.దుర్గా కిషోర్, మున్సిపల్ కమిషనర్ కె. విజయ సారథి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఆందోళన అవసరం లేదు, అప్రమత్తంగా ఉండాలి..!

**టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లాస్థాయి అధికారులను సూచించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్**

కడప, చీఫ్ బ్యూరో అక్టోబర్ 27 : నంది పత్రిక మంథా తుఫాన్ ప్రభావం ప్రారంభం అయిన నేపథ్యంలో.. ఆందోళన అవసరం లేదని, అప్రమత్తంగా ఉండాలని.. ఎలాంటి విపత్తులు ఎదురైనా ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా అధికారులకు సూచించారు. మంథా తుఫాను పరిస్థితులను ఎదుర్కొనే చర్యలు, సంసిద్ధతపై.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా స్థాయి అధికారులతో సోమవారం సాయంత్రం టెలి కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై తగు సూచనలు చేశారు. ఈ సందరరేగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. మండలాల వారీగా చెరువు కట్టలు, కాలువ గట్ల పరిరక్షణపై దృష్టి పెట్టాలని, వాగులు, వంకలు, కుంటల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అధిక వర్షాలు కురవడం వలన రిజర్వాయర్లు, నదులు, వాగులు, వంకలు, చెరువులు.. ఉప్పొంగే అవకాశాలు ఉన్నందున.. పరివాహక ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైన సహాయక చర్యలను అందించేందుకు సంబంధిత సిబ్బందితో 24 గంటలు సిద్ధంగా ఉండాలన్నారు. ఇరిగేషన్ అధికారులు, ఇంజనీర్లు చేపట్టాల్సిన భద్రతా చర్యలపై అలర్ట్ గా ఉండాలన్నారు. జిల్లా అధికారులు మొదలు నియోజకవర్గ, మండల, సచివాలయ, గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి సిబ్బంది వారి వారి కార్య స్థానాలలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అన్ని రెవెన్యూ డివిజన్ల పరిధిలో పోలీసు, అగ్నిమాపక సిబ్బందితో పాటు.. రెస్క్యూ టీమ్ ను కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల సాగు చేసే రైతులను అప్రమత్తం చేయాలని పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై రైతులను అప్రమత్తం చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా పాడి సంరక్షణకు, పశు నష్టం జరగకుండా పశు సంవర్ధక సహాయకులు బాధ్యత వహించాలలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయం అయితే.. వెంటనే దానిని పునరుద్ధరించేలా చర్యలు చేయపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రులు, పీహెచ్ సిలలో సకాలంలో డాక్టర్లు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో ఉండాలని, బాలింతలు, గరిణీలను సురక్షితమైన ప్రాంతాల్లో ఉంచి ప్రత్యేక సంరక్షణ అందివ్వాలన్నారు. అవసరమైన మందులను అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ సందరరేగా ఆయా శాఖల అధికారులు చేపడుతున్న ముందస్తు సంసిద్ధత ఏర్పాట్లపై ఇంచార్జి కలెక్టర్ సమీక్షించారు. అత్యవసర సహాయ సమాచార నిమిత్తం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కంట్రోల్ రూంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్



నెంబర్లను సద్వినియోగం చేసుకునేలా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562 - 246344 ఆర్డీవో కార్యాలయం, కడప : 08562 - 295990 ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు : 95028 36762 ఆర్డీవో కార్యాలయం, బద్వేలు : 6301432849 ఆర్డీవో కార్యాలయం, పులివెందుల : 8919134718 పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబర్లతో పాటు ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయాలకు కానీ ఫోన్ ద్వారా తెలియజేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సూచించారు.

# గండిపడ్డ టి జి పి కాలువను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజంద్రారెడ్డి



చాగలమర్రి అక్టోబర్ 27 నంది పత్రిక చాగలమర్రి మండల పరిధిలోని ఈ వనిపెంట గ్రామ సమీపం వద్ద గండిపడ్డ తెలుగు గంగ ప్రధాన ను ఆళ్లగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి సోమవారం పరిశీలించారు. గత రెండు రోజుల క్రితం టీజీపీ కాల్వ గండిపడి 80 ఎకరాల పంట పొలాలు నీట మునిగాయి. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు గంగుల పరిశీలించారు. టీజీపీ కాల్వ గండిపడి వృథాగా వచ్చిన నీటితో పంటలు నీటా మునిగాయి. నష్టపోయిన రైతులకు సంబంధిత అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి తక్షణమే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈయన వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

# శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యుల ప్రమాణస్వీకారం







శ్రీశైలం అక్టోబర్ 27( నంది పత్రిక ) ధర్మకర్తల మండలి సభ్యులుగా నియమితులైన శ్రీ సి.హెచ్. భరద్వాజశర్మ, శ్రీమతి జి. గంగమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు వీరితో ప్రమాణం చేయించారు. చంద్రవతి కల్యాణమండప ములో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక గౌరవ శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి ముఖ్యతితిథిగా విచ్చేశారు. దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ ఎ. అనిల్‌కుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో నియామకం కాబడిన ఇద్దరు సభ్యులైన శ్రీ సి.హెచ్. భరద్వాజశర్మ మరియు శ్రీమతి జి. గంగమ్మ మరియు ప్రత్యేక ఆహ్వానితులు ఎ. శ్రీనివాసులు వారిని కార్యనిర్వహణాధికారి వారు ముందుగా స్వాగతించారు. అనంతరం సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమములో గౌరవ శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ అక్టోబరు 16న గౌరవ భారత ప్రధాన మంత్రివర్యుల క్షేత్ర పర్యటన ద్విగ్విజయం అయినందుకు ముందుగా అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ సహాయ సహకారాలతో శ్రీశైలక్షేత్ర అభివృద్ధిలో నూతన ధర్మకర్తలమండలి కృషి చేయాలని, సామాన్య భక్తులకు వసతి, దర్శన సౌకర్యాలను విస్తృతస్థాయిలో అమలు చేయాలని అన్నారు. అలాగే నూతన ధర్మకర్తల మండలిలో చెంచు గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్‌కల్యాణ్, శ్రీశైలక్షేత్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తున్నారన్నారు. ప్రణాళికబద్ధంగా క్షేత్రాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తరువాత ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడుగారు మాట్లాడుతూ అధికారుల సమన్వయంతో కార్తికమాసంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. అక్టోబరు 31వ తేదీన జరిగే కృష?మ్మహారతి, నవంబరు 14న జరిగే కోటి దీపోత్సవం, నవంబరు 18వ తేదీన జరిగే తెప్పోత్సవం ఏర్పాట్లను కూడా పకడ్బందీగా చేయడం జరుగుతుందన్నారు. భక్తులకు మరిన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు అనంతరం కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావుగారు మాట్లాడుతూ నూతన ధర్మకర్తల మండలి సహాయ సహకారాలతో, ప్రభుత్వాల ఆదేశాలకు అనుగుణంగా అమలు పరుస్తూ శ్రీశైలక్షేత్ర మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న భక్తులరద్దీకి అనుగుణంగా ఆయా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. తరువాత ఈ ప్రమాణస్వీకారం చేసిన శ్రీ సి.హెచ్. భరద్వాజశర్మ, శ్రీమతి జి. గంగమ్మలు ప్రసంగించారు. ధర్మకర్తల మండలిలో అవకాశం రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తమ శాయ శక్తులా దేవస్థానం అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమములో పలువురు దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి.

**టిపిటిఎఫ్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్.**

**టెట్ పేపర్ 1 రాయడానికి డిఈడి అర్హత ఉండాలి.**

**2009 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయుల్లో బీఈడీ వారి సంఖ్య అధికం.**

**ఉద్యోగ భద్రత లేదని ఆందోళన చెందుతున్న ఉపాధ్యాయులు.**



కేసముద్రం, అక్టోబర్ 27(నంది పత్రిక):2017లో పార్లమెంటు చేసిన చట్టాన్ననుసరించి ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ సర్వీసున్న ఉపాధ్యాయులు ఖచ్చితంగా ఈ రెండేళ్లలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)లో ఉత్తీరు?లు కావాల్సిందేనని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఉపాధ్యాయులందరూ ఆందోళన చెందుతున్నారని, తక్షణమే వారికి ప్రత్యేక టెట్ నిర్వహించాలని తెలంగాణ. ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యేక టెట్ నిర్వహించాలని కోరుతూ అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో, ప్రధాన కార్యదర్శి నరసింహారాజు నేతృత్వంలో అర్పణపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో డిమాండ్ చేశారు. ఈ సందరరేగా అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ విద్యాశాఖలో టెట్ ప్రవేశపెట్టే వరకు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా నియామకమైన వారిలో బీఈడీ చేసిన వాళ్ళు చాలామంది ఉన్నారని, ఇప్పుడున్న టెట్ నిబంధనల ప్రకారం బీఈడీ వాళ్లకి టెట్ పేపర్ 1 రాసే అవకాశం లేదన్నారు. టెట్ పేపర్1 పాస్ కావాలంటే డిఈడి అర్హత ఉండాలని, ఇది లేని వారికి కనీసం టెట్ అప్లై చేయడానికి కూడా అవకాశం లేదని ఇలాంటి సందరరేలో వారు టెట్ 1 ఎలా పాస్ కావాలో తెలియక తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. అంతేకాదు టెట్ నుండి మినహాయింపును కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఉపాధ్యాయులకు విద్యా హక్కు చట్టం లోని 23(2) నిబంధన వలన చుక్కెదురైందని, దీనిని పార్లమెంట్ ఉభయసభలు సవరిస్తూ ఆమోదించి చట్టం చేస్తే ఈ సమస్య పరిష్కరించబడుతుందని సూచించారు. లేదా ప్రభుత్వమే వీరి కోసం ప్రత్యేక టెట్ నిర్వహించడం ద్వారా సమస్య పరిష్కరించబడుతుందన్నారు. ఆయా పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమంలో మండల కార్యదర్శి ఊటుకూరి ప్రణయ్ కుమార్, అప్పాల నాగరాజు, ఉపాధ్యాయులు భూక్య శ్రీనివాస్, నరసింహస్వామి, ఏ. శ్రీదేవి పాల్గొన్నారు.



# ఏఐసిటియు ఆధ్వర్యంలో హమాలీల కూలీ రేట్లు పెంచాలని తహశీల్దార్ కు వినతిపత్రం అందజేత.

కేసముద్రం, అక్టోబర్ 27(నంది పత్రిక):ఏఐసిటియు అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ హమాలీ, కూలీల రేట్లు పెంచాలని కోరుతూ సోమవారం కేసముద్రం మండలం తహశీల్దార్ వివేక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందరరేగా ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి హమాలీల రేట్లు పెరగకుండా ఉండడం మూలంగా వారి జీవనోపాధి ఇబ్బందిగా మారిందని, కోఆపరేటివ్ బ్యాంకులు, ఐకెపి సెంటర్ల నుండి రాష్ట్ర ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయిస్తుందని, ఆయా సెంటర్లలో పనిచేసే హమాలీ, కూలీ, కాంట, లోడింగ్, లారీలకు టార్పాల్ కప్పడం, తాడు కట్టడం తదితర పనుల కింద బస్తాకు రూ.18.50 పైసలు చొప్పున ఇస్తున్నారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బస్తా ఒక్కంటికి రూ.25 చొప్పన ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సకినాల నరేష్, బట్టు మురళి, కొమ్ము అనిల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన ర్యాలీని విజయవంతం చేయాలి.



కేసముద్రం, అక్టోబర్ 27(నంది పత్రిక): నవంబర్ 1 న హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చేపట్టిన నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని ఎంఎస్పీ జాతీయ నాయకులు ముమ్మడివరపు చిన్న సుబ్బారావు మాదిగ అన్నారు. సోమవారం కేసముద్రం మండల కేంద్రంలోని పూలే సెంటర్లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముమ్మడివరపు చిన్న సుబ్బారావు మాదిగ మాట్లాడుతూ నవంబర్ ఒకటవ తారీకున హైదరాబాద్ లో మందక ృష? మాదిగ నాయకత్వంలో సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడిని నిరసిస్తూ నిరసన ర్యాలీని లక్ష మందితో జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో కేసముద్రం మండలంలో ఉన్న దళితులు, గిరిజనులు, మేధావులందరు పాల్గొని నిరసన ర్యాలీని విజయవంతం చేసి, ప్రధాన న్యాయమూర్తి పైన బూటు విసిరిన లాయర్ ను తక్షణమే అరెస్టు చేసి కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా కన్వీనర్ కందిపాటి బిక్షపతి, విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్, ఎమ్మార్పీఎస్ మండల కో ఇన్చార్జ్ జల్లంపల్లి శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ టౌన్ నాయకులు ఏర్పుల మహేష్, ఈదురు సామెల్, మండల నాయకురాలు కొమ్ము రమాదేవి, ఎమ్మార్పీఎస్ నాయకులు జల్లంపల్లి శ్రీను, బెల్లంపల్లి బిక్షపతి, గుండె యాకన్న, జల్లంపల్లి సురేష్, జల్లంపల్లి సిద్దు, కొంగరి వేణు, సుంచు సాయి తేజ్, బానోత్ వెంకన్న, తరుణ్ పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే తొలి స్కై స్టేడియం నిర్మాణానికి సౌదీ అరేబియా సన్నాహాలు



ప్రపంచంలోనే మొట్టమొదటి 'స్కై స్టేడియం' నిర్మాణానికి సౌదీ అరేబియా సన్నాహాలు చేస్తోంది. సౌదీ అరేబియాలోని ఫ్యూచర్ సిటీ 'ది లైన్' నగరంలో నియోమ్ స్టేడియం పేరుతో ఈ 'స్కై స్టేడియాన్ని' నిర్మించేందుకు కసరత్తు చేస్తోంది. 2034 ఫిఫా ప్రపంచ కప్ కోసం దీనిని భూమికి 350 మీటర్ల ఎత్తులో నిర్మిస్తున్నారు. 2032 నాటికి ఈ స్టేడియం ప్రారంభమవుతుందని అంచనా వేస్తున్నారు. 'ది లైన్'ను వారు తమ భవిష్యత్తు నగరంగా అభివరి?స్తున్నారు. ఈ 'స్కై స్టేడియం' 46,000 మంది ప్రేక్షకులకు ఆతిథ్యం ఇవ్వగలదు. 2034 ఫిఫా ప్రపంచ కప్‌ను సౌదీ అరేబియా నిర్వహిస్తోన్న నేపథ్యంలో ఈ స్టేడియాన్ని పర్యావరణ హితంగా నిర్మించనున్నారు. పూర్తిగా పునరుత్పాదక శక్తితో పనిచేసేలా దీని డిజైన్ రూపొందించారు. అంతేకాకుండా, ఇందులో హైస్పీడ్ ఎలివేటర్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ స్టేడియం నిర్మాణం 2027లో ప్రారంభించి, 2032 నాటికి పూర్తి చేయాలని సౌదీ అరేబియా ప్రణాళికలు రచిస్తోంది. ప్రస్తుతం ఈ స్టేడియంకు సంబంధించిన ఊహాచిత్రాలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చక్కర్లు కొడుతున్నాయి.

## బిజెపి జిల్లా అధ్యక్షుడికి ఎమ్మెల్యే పరామర్శ.



కేసముద్రం, అక్టోబర్ 27(నంది పత్రిక):కేసముద్రం మున్సిపాలిటికి చెందిన బిజెపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షడు వల్లభు వెంకటేశ్వర్లు మాత ృమూర్తి వల్లభు లక్ష్మి ఇటీవలే మ ృతి చెందగా సోమవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ వల్లభు వెంకటేశ్వర్లు స్వగ ృహానికి వెళ్లి వల్లభు లక్ష్మి చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వల్లభు లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కేసముద్రం మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంత రావు, చింతకుంట్ల యాదగిరి, బండారి దయాకర్, దన్నసరి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, బోడ విక్కీ, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## జాటోత్ భాస్కర్ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే.



కేసముద్రం, అక్టోబర్ 27(నంది పత్రిక): కేసముద్రం మండలం లోని కాట్రపల్లి గ్రామ పంచాయతీ శివారు భవాని గడ్డ తండాలోని జిల్లెల్ల తండాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యులు జాటోత్ చంద్రు నాయక్ కుమారుడు జాటోత్ భాస్కర్ అనారోగ్యంతో మరణించగా సోమవారం మహబూబాబాద్ శాసన సభ్యులు భూక్య మురళీనాయక్ మ ృతుడి స్వగ ృహానికి వెళ్లి భాస్కర్ పార్థివ దేహానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చారు. అలాగే జాటోత్ భాస్కర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాక్షించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుగులోత్ దశ్రు నాయక్, పాల్వాయి వెంకట్ రెడ్డి, సిరికొండ మల్లయ్య, బూర బిక్షపతి, చాగంటి యాదగిరి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు జల్లే యాకాంబరం, ఉపాధ్యక్షులు పుట్ట ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు జాటోత్ లక్ష్మణ్, అడప రవీందర్, ధరావత్ రాజు, శీలం యాదగిరి, తండా వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలి

**రాష్ట్ర మంత్రులు ఉత్తమ్, తుమ్మల**

**వంద శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలి.**

**రాబోయే 2 రోజుల పాటు తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం.**

**2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి.**

**పత్తి, ధాన్యం, మొక్కజొన్న పంటల కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు**

మహబూబాబాద్, అక్టోబర్ 27(నంది పత్రిక): తుఫాన్ కారణంగా కురిసే అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి పత్తి, ధాన్యం, మొక్కజొన్న వంటి పంటల కొనుగోలుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామక ృషా?రావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కానారేన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందరరేగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే 2 రోజుల పాటు తుఫాన్ ప్రభావంతో మన రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని, జిల్లాలో ఉన్న వరి, పత్తి, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాల వద్ద వర్షాల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టారాలీన్ కవర్లు సిద్ధం చేయాలన్నారు. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం వంద శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో మౌళిక వసతుల కొరత ఎక్కడైనా ఉంటే వెంటనే తమ ద ృష్టికి తీసుకొని రావాలన్నారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని, పంట కొనుగోలు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు, వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు పౌర సరఫరాల శాఖ కమీషనర్ ద ృష్టికి తీసుకొని రావాలన్నారు. పంట కొనుగోలు విషయంలో చిన్న తప్పు, అక్రమాలకు కూడా ఆస్కారం లేదని, ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో రాబోయే 2 రోజుల పాటు తూర్పు తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంట కోతలు వాయిదా వేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కోతలు చేసిన మొక్కజొన్న, వరి వంటి పంటలు నాణ్యతా ప్రమాణాలు ఉంటే వెంటనే కాంటా వేసి కొనుగోలు చేయాలని, పంట తరలింపుకు వాహనాల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మార్కెట్ కు చేరిన పంట అకాల వర్షాలకు తడవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర టారాలీన్ కవర్లు సిద్ధం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని నిజామాబాద్, ఆదిలాబాద్ ప్రాంతాలలో సోయాబీన్ పంటను కొనుగోలుకు సైతం కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత కలెక్టర్ లకు మంత్రి తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల కల్లాల వద్ద తేమ శాతం పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు ఉంటేనే కొనుగోలు కేంద్రాలకు పంట తీసుకుని వచ్చేలా చూడాలన్నారు. రైతులకు నష్టం కలగవద్దని, పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని, బోర్డర్



జిల్లాలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి మన దగ్గర పంట అమ్ముకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. సీఎస్ కె.రామక ృషా?రావు మాట్లాడుతూ ధాన్యం, పత్తి, మొక్కజొన్న పంటలను రైతుల దగ్గర నుంచి ప్రభుత్వం మద్దతు ధర అందించి పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తుందని అన్నారు. రాబోయే 45 రోజుల నుంచి 2 నెలల కాలంలో ధాన్యం కొనుగోలు ఉధ ృతంగా జరగనున్నదని, అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలన్నారు. రాబోయే 2 నుంచి 3 రోజుల పాటు ఏపిలో వస్తున్న తుపాన్ ప్రభావం మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలపై అధికంగా పడే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద పంట నష్టం కాకుండా జాగ్రత్త పడాలని సీఎస్ సూచించారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ వానాకాలం పంట కోతలు ప్రారంభమై ధాన్యం కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో రైస్ మిల్లర్ల దగ్గర నుంచి బ్యాంకు గ్యారంటీలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంకు గ్యారంటీలు లేకుండా ధాన్యం అలాట్మెంట్ చేయవద్దన్నారు. జిల్లాలో నవంబర్ 1 నాటికి పంట కొనుగోలు కేంద్రాలను వంద శాతం ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ మధుసూధన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ క ృష?వేణి, జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల, జిల్లా మార్కెటింగ్ అధికారి, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్, మెప్మా అధికారి విజయ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా.

**నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలి.**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

**ఏ.బి వేడుకల మందిరంలో ఎ4 మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా.**



కేసముద్రం, అక్టోబర్ 27(నంది పత్రిక): మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లాలో 2025-2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా జిల్లా కేంద్రంలోని సబ్ జైల్ దగ్గర ఉన్న ఏ.బి వేడుకల మందిరంలో సోమవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో మొత్తం 61 దుకాణాలు ఉన్నాయని, సెప్టెంబర్ 26 న టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు అక్టోబర్ 23 తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1800 వచ్చాయని వెల్లడించారు. డిసెంబర్ 01 నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశిస్తూ షాపులకు సంబంధించిన లైసెన్స్ ఫీజు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ కుమార్, ఎక్సైజ్ సీఐలు చిరంజీవి, నాగేశ్వర్ రావు, బిక్షపతి, అశోక్, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీబి వ్యాధిని ముందస్తుగాగుర్తించాలి: డిఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్



కేసముద్రం, అక్టోబర్ 27(నంది పత్రిక):ముందస్తు టిబి నిర్ధారణ పరీక్షల శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.రవి రాథోడ్ మాట్లాడుతూ టిబి వ్యాధిని అరికట్టడంలో భాగంగా 2025 వరకు టిబి రహిత జిల్లాగా నిర్మాణం చేయటం కోసం అందరూ కలిసి పనిచేయాలని చూచించారు. టీబీ మందులు వాడుతున్న కుటుంబ సభ్యులకు ఇగ్రా పరీక్ష చేయడం ద్వారా ముందస్తు టీబీని గుర్తించి టీబీ ఇనెక్షన్ ఉన్నవారికి మందులు అందించాలని సూచించారు. తధ్వారా టీబీని తొందరగా అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో టిబి ప్రోగ్రామ్ అధికారి డా.విజయ్ కుమార్, ల్యాబ్ టెక్నీషన్లు, నర్సింగ్ ఆఫీసర్స్, టీబీ వ్యాధి ముఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

## లంబాడాల ఎస్టీ హొదాను రద్దు చేయాలి.

**- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసిన జాక్ చైర్మన్ పూనెం శ్రీనివాస్....**

**- ఏటూరునాగారం ఐటీడీ ఏ ముట్టడికి వేలాది మంది ఆదివాసీలు తరలి రావాలి.**

**తెలంగాణ ఆదివాసి సంఘాల జాక్ పిలుపు**




ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 27 ( నంది పత్రిక) లంబాడాలకు ఎస్టీ హొదా కల్పించడం వల్ల ఆదిమ తెగలకు చారిత్రాత్మక మైన అన్యాయం జరిగిందని, తెలంగాణ ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ ఆరోపించారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలని, కోరుతూ నవంబర్ 3 న ఏటూరునాగారం ఐటీడీ ఏ ముట్టడి కార్యక్రమం ఉందని చైర్మన్ పూనెం శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా వెంకటాపురం మండల కేంద్రం లోని కాఫెడ్ గ్రౌండ్ లో అన్ని సంఘాల ముఖ్య నాయకుల తో, సోమవారం ఎ.ఎన్.ఎస్ నేత కొర్స నర్సింహా మూర్తి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వలస కులాలాలను ఆదిమ తెగల్లో అక్రమంగా కలపడం దుర్మార్గమైన చర్య అన్నారు. యాభై ఏళ్లుగా ఆదివాసీలు విద్యా ఉద్యోగాలు కోల్పోయి ఎంతో వెనకబాటు తనానికి గురైనట్టు ప్రజలకు తెలిపారు. ఏ మాత్రం ఆదిమ లక్షణాలు లేని వలస కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం పైన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించే తవరకు పోరాటం ఆపొద్దని అన్నారు. ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి ప్రతి గూడెం తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జాక్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వట్టం ఉపేందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకె రవి, జాక్ లీగల్ అడ్వైజర్ కంతి కుమార స్వామి, జాక్ రాష్ట్ర కో- కన్వీనర్ లు పూనెం రాంచందర్, ఏ ఎన్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు, జాక్ సలహాదారు కొర్స వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత సమ్మయ్య, పర్శిక సతీష్, సోమరాజు, కబ్బాక శ్రవణ్, కుంజ మహేష్, నారాయణమ్మ, రామలక్ష్మి, ముర్రం రాజేష్,పాల్గొన్నారు.





## వాజేడు నుండి భద్రాచలం వరకు రహదారులు మరమ్మతులు నిర్వహించాలి.

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో.**



ములుగు జిల్లా బ్యూరో అక్టోబర్ 27 ( నంది పత్రిక) ములుగు జిల్లా వాజేడు నుండి భద్రాచలం వరకు ప్రధాన రహదారి గోతులు పడి ప్రయాణానికి అనుకూలంగా లేకుండా పోయిందని, దీంతో ప్రజల అష్ట కష్టాలు పడుతున్నారని, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, సోమవారం వాజేడు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మురుమూరు ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు పిలుపు మేరకు వాజేడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెనుమల్ల రామక ృషా?రెడ్డి ఆధ్వర్యంలో, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలోరామక ృషా?రెడ్డి మాట్లాడుతూ గతంలో వాజేడు నుండి భద్రాచలం వెళ్లేందుకు రెండు మూడు గంటల సమయం పట్టేదని, అలాంటిది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భద్రాచలం వెళ్లాలంటే ఆరు, ఏడు గంటలు సమయం పట్టే దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు నియోజకవర్గ అభివ ృద్ధి కోసం, కాంగ్రెస్ లో చేరుతానని చెప్పి నేటికీ తట్ట మట్టి కూడా అభివ ృద్ధికి పోయకుండా తన అభివ ృద్ధిపై ద ృష్టి పెట్టాడని ఆయన ఆరోపణలు గుప్పించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ అభివ ృద్ధి మాత్రం శూన్యంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఉన్న ఆ పార్టీ పెద్దలకు ఖాతాదారుగా పనిచేస్తున్నారు తప్ప తెలంగాణ ప్రజలకు ఆయన చేసిన మేలు ఏముందని విమర్శించారు. వాజేడు నుండి భద్రాచలం వరకు రహదారులు ను యుద్ధ ప్రాతిపదికన చేపట్టకపోతే బిఆర్ఎస్ తరఫున మరిన్ని ఉద్యమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. నియోజకవర్గ అభివ ృద్ధి కోసం, ప్రజల ఇబ్బందుల కోసం ప్రశ్నిస్తే పోలీసులను పెట్టి ఈడ్చుకు వెళతారా, సీఎం డౌన్ డౌన్, సీఎం డౌన్ డౌన్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందరరేగా పోలీసులు రాస్తా రోకో నిర్వహిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు రామక ృషా?రెడ్డిని, కార్యకర్తలను అరెస్టు చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు, జెసిబి పట్టివేత.



ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 27 ( నంది పత్రిక) ములుగు జిల్లా వెంకటాపురం మండలం చొక్కాల గోదావరి పాయ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం మేరకు, సోమవారం రెవిన్యూ అధికారులు ఆరు ఇసుక ట్రాక్టర్లు, ఇసుకను లోడింగ్ చేస్తున్న జెసిబి ని పట్టుకొని మండల తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ మేరకు ఆరు ఇసుకతో ఉన్న ట్రాక్టర్లు, జెసిబి పై కేసు నమోదు చేసి, చట్టప్రకారం జరిమాన తో చర్యలు తీసు కొంటామని, మండల తాసిల్దార్ వేణు గోపాల్ మీడియాకు తెలిపారు.

## వల్లబు లక్ష్మి దశదినకర్మకు హాజరైన గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్.




కేసముద్రం, అక్టోబర్ 27(నంది పత్రిక):కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన మహబూబాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు మాత ృమూర్తి వల్లబు లక్ష్మి దశదిన కర్మకు కాంగ్రెస్ మండల నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై, వల్లభు లక్ష్మి చిత్రపటం వద్ద నివాళులు అర్పించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణి? కోరుకుంటూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధార ఇందు భారతి, గడ్డం అశోక్, సింగారపు సతీష్, కాలేరు నేతాజీ, బానోత్ నరేష్, రాము, అలిసెరీ రవిబాబు తదితరులు ఉన్నారు.

## గోవిందరావుపేట మండల నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన చిలువేరు వరుణ్ కుమార్



ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 27( నంది పత్రిక ) గోవిందరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో మమత నుండి నూతన ఎంపీడీవో గా నియమితులైన వరుణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎంపీడీవో గా నియమితులైన గ్రూప్ వన్ అధికారి వరుణ్ కుమార్ ఈనెల 13వ తేదీన, ఎంపీడీవో గా నూతనంగా అధికారికంగా నియామక ఉత్తర్వులు పొంది రెండు వారాల శిక్షణ పొంది, ఈరోజు మండల పరిషత్ కార్యాలయంలో పూర్తిస్థాయి ఎంపీడీవో గా పదవి బాధ్యతలు స్వీకరించారు, ఈ సందరరేగా మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న, కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు,, నూతన అధికారి వరుణ్ కుమార్ కి, స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు,



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com